సోమవారం
7•10•2019
కరీంనగర్
• వెల. రూ. 6.50
• సంపుటి 9 • సంచిక 103
• పేజీలు : 14 + 16

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD
WWW. NTNEWS.COM
/NTDAILYONLINE



HONDA
The Power of Dreams

కలలను సాకారం చేస్తాం

## ఈ పండుగకి
## సంతోషాలను అపారంగా ఇంటికి తీసుకురండి

హోండా
పండుగ
ధమాకా
₹ 11,000#
వరకు ప్రయోజనాలు



ఆకర్షణీయమైన ఫైనాన్స్
₹8,900^
వరకు ఆదా

FREE
HONDA
joyclub
₹2,100##
వరకు ప్రయోజనాలు

తక్కువ
డౌన్ పేమెంట్
₹1,100*

Paytm CASHBACK
Get benefits worth up to
₹7000^^
Scan & Book!

ప్రముఖ క్రెడిట్ మరియు
డెబిట్ కార్డ్స్ పైన EMI+
EMI Powered by Pine Labs

BEST DEAL HONDA Buy.Sell.Exchange
ALWAYS WEAR A HELMET WHILE RIDING
Also available:
Annual Maintenance Contract**
Road Side Assistance**
Engine Health Assurance**
Follow us on
HDFC BANK We understand your world
IndusInd Bank
IDFC FIRST Bank
L&T Financial Services
హోండా అంటే HONDA

**Honda Motorcycle and Scooter India Pvt. Ltd., Registered Office:** Commercial Complex II, Sector - 49-50, Golf Course Extension Road, Gurugram - 122018 (Haryana), India; **Website:** www.honda2wheelersindia.com; **Customer Care:** customercare@honda2wheelersindia.com

^Conditions apply, Rs 8,900 Savings calculated against the general market finance scheme considering the certain loan amount & may vary on the actual condition. ##Honda Joy Club Program is a paid loyalty program and only members can avail mentioned benefits with respect to program terms and conditions. For further details visit www.hondajoyclub.com or call 1800-532-2555 (Monday to Friday 9.30 am to 6.30 pm). #Benefits up to Rs 11,000 is the sum total of the savings on the finance scheme in row one and the Joy Club Benefits. *Rs 1,100 Low Down Payment Scheme is subject to financier policy and is available through preferred Finance partners at their sole discretion. ^^Paytm cashback offer is subject to Paytm and respective dealers terms and conditions at their sole discretion. +Contact your local HMSI dealership for details on EMI on leading credit & debit cards Powered by Pine Labs. The same is subject to availability at select dealerships. Multiple schemes & offers cannot be clubbed together, all the attached schemes and offers are applicable for a limited time period and can be withdrawn from the market without prior notice. All the schemes and offers are applicable on selected models or their variants. All the schemes and offers are available on selected dealerships. All disputes arising due to above shall be subject to exclusive jurisdiction of Gurugram, Haryana. Product shown in the picture may vary from the actual product available in the market. Accessories shown in the picture are not a part of the standard fitment. **Conditions Apply.

**Honda Exclusive Authorized Dealerships: KARIMNAGAR:** Samrat Honda - 0878-2277299; 9441333665; Srikanth Honda - 0878-2224555, 7799946632; **KARIMNAGAR INTERCITY BRANCH, VAVILALA RAMREDDY NAGAR:** Samrat Honda - 0878 2954514; 9849252091; **JAGATIAL:** Samrat Honda - 9701200045, 9704500045; **HUZURABAD:** Samrat Honda - 8099979050; **SIRCILLA:** Srikanth Honda - 08723-233336, 7799700245; **VEMULAWADA:** Srikanth Honda - 9177662757; **METPALLY:** Saanvi Honda - 9581295818; **JAMMIKUNTA:** Srikanth Honda - 7799700263; **HUSANABAD:** Laxmi Honda - 08019138142; **RAMAGUNDAM:** Sai Ram Krishna Honda - 8100779999; **PEDDAPALLY:** Sairam Krishna Honda - 9100044414; **SULTANABAD:** Aradhana Honda - 9849885862; **DHARMARAM:** Sairam Honda - 7799146669; 08728-270950; **MANCHERIAL:** Jagadamba Honda - 08736-259303, 9849113133; **BELLAMPALLY:** Thirumala Honda - 08735225975; 9059979909; **ASIFABAD:** Jagadamba Honda - 9849113133; **KAGAZNAGAR:** Jagadamba Honda - 9849113133; **ADILABAD:** Sree Mahalakshmi Honda - 9010977757; **NIRMAL:** Sree Mahalakshmi Honda - 9010977757; **KHANAPUR:** Sri Ganesh Honda - 9010977757; **BHAINSA:** Sree Mahalakshmi Honda - 9010977757; **ICHODA:** Sree Mahalakshmi Honda - 9010977757; **UTNOOR:** Mahalakshmi Motors - 9010977757; **BOATH:** Ajay Motors - 9010977757; **ADILABAD INTERCITY NEAR BUSSTAND:** Sree Mahalakshmi Honda - 9010977757.

**For Bulk/Institutional enquiries, please write us at: institutionalsales@honda2wheelersindia.com**



కరీంనగర్ దవాఖానలో చికిత్స పొందుతున్న కొడుకుతో తల్లి మౌనిక

## చిన్నారి వైద్యానికి కేటీఆర్ సాయం

- రూ.1 లక్ష ఎల్వోసీ మంజూరు
- ఫిట్స్‌వ్యాధి నివారణకు చికిత్స ప్రారంభం
- మంత్రికి బాలుడి తల్లిదండ్రుల కృతజ్ఞతలు

**గంభీరావుపేట:** పుట్టినప్పటి నుంచి ఫిట్స్‌తో అనారోగ్యానికి గురైన చిన్నారి చికిత్సకు మంత్రి కేటీఆర్ సాయం అందించారు. సీఎం సహాయ నిధి నుంచి రూ.1 లక్ష ఎల్వోసీ మంజూరుచేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన గుడ్ల రవి-మౌనిక దంపతులది పేద కుటుంబం. వీరి కుమారుడు యశ్వంత్ పుట్టినప్పటి నుంచే ఫిట్స్ వ్యాధితో బాధపడుతున్నాడు. 11 నెలలు గడిచినా వ్యాధి నయం కాకపోవడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌లోని ఓ హస్పిటల్‌లో చేర్పించారు. చిన్నారి తండ్రి స్నేహితుడైన ముస్తఫానగర్ టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మారవేని కృష్ణమూర్తియాదవ్ బాలుడి ఆరోగ్య సమస్యను మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కేటీఆర్.. చిన్నారి వైద్యఖర్చుల అంచనాల ప్రకారం రూ.లక్ష ఎల్వోసీ మంజూరు చేశారు. దీంతో హాస్పిటల్ వైద్యులు యశ్వంత్‌కు చికిత్స ప్రారంభించారు. తమ కుమారుడి వైద్యానికి సాయం అందించిన మంత్రి కేటీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## తలసానికి కేటీఆర్ బర్త్‌డే విషెస్



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఐటీశాఖ మంత్రి కే తారకరామారావు ఆదివారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వారిద్దరు ఉన్న ఫొటోను ట్విట్టర్‌లో పోస్ట్‌చేశారు. తలసాని శ్రీనివాస్‌యాదవ్ సంపూర్ణ ఆరోగ్యంతో సంతోషంగా, సుదీర్ఘకాలం పాటు ప్రజాజీవితంలో ఉండాలని కేటీఆర్ ఆకాంక్షించారు.

## ఐబీపీఎస్ ఉద్యోగార్థులకు శిక్షణ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబీపీఎస్) ఉద్యోగాలకు పోటీపడుతున్న తెలంగాణకు చెందిన వెనుకబడిన తరగతులకు చెందిన నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నట్టు హైదరాబాద్ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎన్ బాలాచారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐబీపీఎస్ క్లరికల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు నేరుగా స్టడీ సర్కిల్ కార్యాలయంలో సంప్రదించి ఈ నెల 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏదైనా గుర్తింపుపొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పూర్తి చేసినవారు ఐబీపీఎస్ క్లరికల్ ఉద్యోగాలకు అర్హులని, పూర్తి వివరాలకు 040-27077929, 6302427521 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.



# మూసీగేటును 48 గంటల్లో అమరుస్తాం

- 9వ తేదీనాటికి డ్యాంకు పూర్తి మరమ్మతులు
- రైతాంగానికి మంత్రి జగదీశ్‌రెడ్డి భరోసా
- డ్యాం వద్ద నీటిపారుదల నిపుణులతో ప్రత్యేక సమీక్ష
- సీఎం ఆదేశాలతో హుటాహుటిన సోలిపేటకు స్మితాసబర్వాల్





ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశంతో ఆదివారం మధ్యాహ్నం సూర్యాపేట జిల్లా సోలిపేట సమీపంలోని మూసీ డ్యాం వద్దకు చేరుకొన్న మంత్రి జగదీశ్‌రెడ్డి, సీఎంవో కార్యదర్శి స్మితాసబర్వాల్, ఈఎన్సీ మురళీధర్‌రావు, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి.. గ్రూవ్స్ దెబ్బతిని పక్కకు జరిగిన గేటును పరిశీలిస్తున్న స్మితాసబర్వాల్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ/ సూర్యాపేట రూరల్ :**

వరద ఉధృతికి ఊడిపోయిన మూసీ ప్రాజెక్టు 5వ నంబర్ క్రస్ట్ గేటును 48 గంటల్లో అమరుస్తామని, ఈ నెల 9వ తేదీ నాటికి మూసీ ప్రాజెక్టుకు పూర్తిస్థాయి మరమ్మతులు చేయిస్తామని విద్యుత్‌శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి తెలిపారు. ఆయకట్టు రైతులు ఆందోళన చెందవద్దని, కుడి, ఎడమ కాల్వల కింద సమృద్ధిగా సాగునీటిని అందిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో సీఎంవో కార్యదర్శి స్మితాసబర్వాల్, నీటిపారుదల ఇంజినీరింగ్ ఇన్‌చీఫ్ మురళీధర్‌రావు ఆదివారం హుటాహుటిన సూర్యాపేట జిల్లా సోలిపేట సమీపంలోని మూసీ డ్యాం వద్దకు చేరుకున్నారు. అత్యవసరంగా తీసుకోవాల్సిన చర్యలపై అక్కడికక్కడే నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి వారిని ఆదేశించారు. వీలైనంత త్వరగా పరిస్థితులను చక్కదిద్దాలని సూచించారు. స్మితాసబర్వాల్, మురళీధర్‌రావుతోపాటు నీటిపారుదల ఇంజినీరింగ్ నిపుణులతో మంత్రి జగదీశ్‌రెడ్డి డ్యాం వద్ద ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిపుణులు డ్యాం వివరాలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. 1991 ప్రాంతంలో మూసీ కోసమే అదనంగా ఐదుగేట్లను తయారుచేయించారని.. అప్పట్లో తిరుపతి సమీపంలో నిర్మిస్తున్న కల్యాణి డ్యాంకు వాటిని తరలించారని అధికారులు తెలిపారు. అక్కడ రెండింటిని వినియోగించుకోగా మూడుగేట్లు మిగిలి ఉన్నాయని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశం మేరకు ఉన్నతాధికారులు తిరుపతి నుంచి మూడు గేట్లను తెప్పిం చే ప్రయత్నాలు ముమ్మరం చేశారని.. 48 గంటల్లో వాటిని అమర్చనున్నట్టు మంత్రి జగదీశ్‌రెడ్డి స్పష్టంచేశారు. అంతేగాకుండా ఈ నెల 9 నాటికి మూసీ డ్యాం మరమ్మతులు పూర్తి చేసి, నీటి వృథాను అరికడతామని చెప్పారు.

### రైతులు ఆందోళన చెందవద్దు

మూసీ ఆయకట్టు పరిధిలోని రైతాంగం భయాందోళనలకు గురికావద్దని మంత్రి జగదీశ్‌రెడ్డి సూచించారు. రైతాంగాన్ని ఆదుకునేందుకు అన్నిచర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్ ఆదేశాలతో అధికారయంత్రాంగం చర్యలు చేపట్టిందన్నారు. అవసరమైతే ఎస్సారెస్పీ, ఏఎమ్మార్పీ ప్రాజెక్టుల నుంచి నీటిని తరలించి మూసీ ప్రాజెక్టును నింపి కుడి,ఎడమ కాల్వల కింద ఆయకట్టుకు సమృద్ధిగా సాగునీరందిస్తామని చెప్పారు. ఎలాంటి వదంతులు నమ్మవద్దని, రైతులు, ప్రజలు సంయమనం పాటించాలని కోరారు. కార్యక్రమంలో భువనగిరి ఎంపీలు బడుగుల లింగయ్యయాదవ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి, కలెక్టర్లు డీ అమయ్‌కుమార్, గౌరవ్‌ఉప్పల్, తదితర అధికారులు ఉన్నారు.



గ్రూవ్స్ దెబ్బ తిని గేటు పక్కకు జరుగడంతో మూసీ ప్రాజెక్ట్ నుంచి భారీగా విడుదలవుతున్న నీరు

### గ్రూవ్స్ సరిగా లేకనే..

ప్రాజెక్టు రెగ్యులేటరీ గేటుకు ఇరువైపులా ఉండాల్సిన గ్రూవ్స్ (గాడులు) దెబ్బతినడం వల్లే గేటు పక్కకు జరిగినట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. గ్రూవ్ దెబ్బతినడం వల్ల వరద తాకిడి ఎక్కువై ఒత్తిడికి గేటు పక్కకు జరుగగా ఒక్కసారిగా ప్రాజెక్టులోని నీరు దిగువకు వెళ్లడంతో గేటు ఇనుపపట్టీలు ధ్వంసమైనట్టు తెలుస్తున్నది. దీంతో శనివారంతో పోల్చితే ఆదివారం దిగువకు వెళ్లే వరద ఉధృతి పెరిగింది. శనివారం సాయంత్రం నుంచి ఆదివారం సాయంత్రం వరకు 12 వేల క్యూసెక్కుల నీరు దిగువకు వృథాగావెళ్లాయి.


# ఫార్మసిస్ట్ అరెస్ట్

- ఐఎంఎస్ స్కాంలో కొనసాగుతున్న ఏసీబీ సోదాలు
- తాజాగా నాచారం ఈఎస్ఐ ఫార్మసిస్ట్ కొడాలి నాగలక్ష్మి అరెస్ట్
- బాలానగర్, చింతల్‌లోని వెంకటేశ్వర హెల్త్ సెంటర్‌లో ఏసీబీ సోదాలు
- అరవింద్‌రెడ్డి కార్యాలయాల్లో ఈఎస్ఐ మందులు స్వాధీనం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ/బాలానగర్:** సంచలనం రేకెత్తిస్తున్న ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ (ఐఎంఎస్) మందుల కుంభకోణంలో అరెస్టులు, సోదాల పర్వం కొనసాగుతున్నది. ఈ కుంభకోణంతో సంబంధమున్న ఈఎస్ఐ ఫార్మసిస్ట్ కొడాలి నాగలక్ష్మిని ఏసీబీ అధికారులు ఆదివారం అరెస్టు చేశారు. దీంతో ఇప్పటివరకు ఏసీబీ అరెస్టు చేసిన వారి సంఖ్య పదికి చేరుకొన్నది. మరోవైపు ఈఎస్ఐ మందులను కొనుగోలు చేసి విక్రయిస్తున్నాడన్న అభియోగాలపై బాలానగర్‌లో డాక్టర్ అరవింద్‌రెడ్డి ఇల్లు, డయాగ్నోస్టిక్ సెంటర్లపై ఏసీబీ అధికారులు ఆదివారం సోదాలు జరిపారు. ఐఎంఎస్ మందుల కుంభకోణంలో నాచారం ఈఎస్ఐ దవాఖానలో ఫార్మసిస్టుగా పనిచేస్తున్న కొడాలి నాగలక్ష్మి పాత్ర కూడా ఉన్నదని ఏసీబీ గుర్తించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీచేసిన మార్గదర్శకాల్లోని రేట్ల కంటే అధిక మొత్తాలకు స్థానిక మార్కెట్ నుంచి భారీగా మందులను కొనుగోలు చేశారు. ఈ క్రమంలో నాగలక్ష్మి.. స్టోర్స్ డైరెక్టర్, ఏడీ, లైఫ్ కేర్ డ్రగ్స్ ఎండీ సుధాకర్‌రెడ్డితో కుమ్మక్కై మందుల కొనుగోళ్లలో కీలకపాత్ర పోషించినట్టుగా ఏసీబీ తేల్చింది. చర్లపల్లి డిస్పెన్సరీకి సంబంధించి తప్పుడు రికార్డులతో నాగలక్ష్మి రూ.17 లక్షల మేర ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టినట్లుగా ఏసీబీ తేల్చింది. పక్కా ఆధారాలు లభించడంతో కూకట్‌పల్లి ప్రగతినగర్‌లోని వాసవి ఎన్‌క్లేవ్ ప్లాట్ నంబరు 48లో ఉంటున్న నాగలక్ష్మిని ఆదివారం ఉదయం ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. అనంతరం కస్టడీ కోసం అధికారులు ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు.

### బయటి వ్యక్తులకు ఈఎస్ఐ మందుల అమ్మకం

మరోవైపు డాక్టర్ అరవింద్‌రెడ్డి ఇల్లు, కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు ఆదివారం సోదాలు జరిపారు. జేడీ పద్మ వద్ద మందులు కొనుగోలు చేసి బయట విక్రయిస్తున్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో సుచిత్ర మీనాక్షి కాలనీలోని అరవింద్‌రెడ్డి ఇల్లు, చింతల్, బాలానగర్‌లోని హెల్త్ సెంటర్‌లో తనిఖీలు చేపట్టి ఈఎస్ఐకు చెందిన పలు మందులను స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేపట్టినట్టు ఏసీబీ అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి తెలిపారు.





డాక్టర్ అరవింద్‌రెడ్డి కార్యాలయంలో ఏసీబీ సోదాలు .. అరెస్టయిన ఫార్మసిస్ట్ కొడాలి నాగలక్ష్మి

బతుకమ్మ పండుగను విశ్వవ్యాప్తం చేయడంలో విశేష కృషి సల్పిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవితకు కౌన్సిల్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా సంస్థ కన్వీనర్ రోహిత్ వక్రాల సహకారంతో గండికోట మట్టి, పెయింట్ కలిపి కాన్వాస్‌పై తీర్చిదిద్దిన ఆమె పెయింటింగ్‌ను బహూకరిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రొద్దుటూరుకు చెందిన చిత్రకారుడు తుపాకుల మహేశ్



# ఆకట్టుకున్న 'టెక్' బతుకమ్మ



తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (టీఐటీఏ) ఆధ్వర్యంలో ఆదివారం హైటెక్‌సిటీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం కెనడా ఆధ్వర్యంలో టోరంటోలో జరిగిన బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న తెలంగాణ మహిళలు

- వినూత్న టెక్నాలజీతో అలరించిన పూలపండుగ
- భారీగా హాజరైన ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు
- ప్రతిభావంతులకు ఉమెన్స్ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (టీఐటీఏ) ఆధ్వర్యంలో ఆదివారం హైటెక్‌సిటీలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. హైదరాబాద్ ఐటీకారిడార్‌లోని ఫీనిక్స్ అవాన్స్‌లో తొమ్మిది ఎమర్జింగ్ టెక్నాలజీస్ కలయికతో ఈ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. రాబోయే కాలంలో పెద్దఎత్తున ఉపాధి కల్పించే కృత్రిమ మేథస్సు, ఇంటర్నెట్ ఓవర్ థింగ్స్, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీస్, సైబర్ సెక్యూరిటీ, సర్వర్‌లెస్ కంప్యూటింగ్, వర్చువల్ రియాలిటీస్, 3డీ ప్రింటింగ్, రోబోటిక్స్, డ్రోన్‌టెక్నాలజీతో పండుగను జరిపారు. 'స్టార్ట్ టీటా బతుకమ్మ' అని మొబైల్ ఫోన్ నుంచి టీటా ఫౌండర్ సందీప్ కుమార్ మక్తాల సందేశం పంపగానే బతుకమ్మ వేడుకమ్మ ప్రారంభమయింది. 3డీ ప్రింటింగ్ డిజైన్‌చే రూపొందించిన బతుకమ్మ ఆకృతి, కృత్రిమ మేధస్సు, ఐఓటీ ఆధారంగా మొబైల్‌యాప్ ఆధారంగా బతుకమ్మ ఓపెన్ అవడం, రోబోటిక్స్ రోవర్ సాయంతో బతుకమ్మ తన చుట్టూ తాను తిరగడం.. డ్రోన్ సాయంతో ఆ పరిధిలో బతుకమ్మ చక్కర్లు కొట్టడం ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా టీటా ఫౌండర్, గ్లోబల్ ప్రెసిడెంట్ సందీప్ మక్తాల మాట్లాడుతూ ఐటీ రంగంలో కెరీర్ ఎంచుకునేవారికి దిశానిర్దేశం కోసం ఉద్దేశించిన వినూత్న బతుకమ్మ వంటి కార్యక్రమాలు రాబోయే కాలంలో మరిన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. తొమ్మిది టెక్నాలజీలకు సంబంధించిన పోస్టర్లను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ కార్యాలయం నుంచి ఆన్‌లైన్ ద్వారా ఆవిష్కరించారు. ఈ ప్రాజెక్ట్‌కు యువ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు వినయ్ దాసరి, శంకర్ అశ్వధాటి, సాయి పల్లెర్ల నాయకత్వం వహించారు. బతుకమ్మ సంబురాలను పురస్కరించుకుని ఉమెన్ ఎక్స్‌లెన్సీ అవార్డులు ప్రదానం చేశారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి 9 కేటగిరీల్లో అవార్డులు, ఒక ప్రత్యేక బహుమతి అందజేశారు. కార్యక్రమంలో టీటా వైస్ ప్రెసిడెంట్ రాణాప్రతాప్, ప్రధాన కార్యదర్శులు అశ్విన్‌చంద్ర, నవీన్, టీటా సభ్యులు నరేశ్, స్వామి దేవా, బతుకమ్మ కమిటీ సభ్యులు శ్రీలత చింతల, దీపిక జోషి, స్వాతి చిలుకూరి, శ్రావణి, సౌమ్య కునిశెట్టి, పూజ బండారి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



లండన్‌లో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న తెలంగాణ మహిళలు



బహ్రెయిన్‌లో బతుకమ్మ ఆడుతున్న తెలంగాణ మహిళలు

# నెలకోరోజు ఊరికోసం

- గ్రామస్థులు, స్టాండింగ్ కమిటీలతో శ్రమదానం
- మొక్కల సంరక్షణకు మరో రోజు
- పంచాయతీల వార్షిక ప్రణాళికల రూపకల్పన
- ప్రగతి ప్రణాళిక స్ఫూర్తిగా తీర్మానాలు




**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

30 రోజుల ప్రగతి ప్రణాళిక స్ఫూర్తిగా రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రత, పచ్చదనం పరిరక్షణ కోసం పాటుపడాలని పంచాయతీలు నిర్ణయించాయి. ఊరి కోసం నెలకోరోజు గ్రామస్థులంతా కలిసి శ్రమదానాలుచేయాలని తీర్మానం చేసుకుంటున్నాయి. ఏడాదిలో ప్రతినెలా చేసే పనులపై దిశానిర్దేశం చేసుకుంటూ.. వార్షిక ప్రణాళికలు రూపొందించుకొని ప్రభుత్వానికి సమర్పించాయి. గతంలో లేనంతగా పంచాయతీల్లో దాదాపు 60 నుంచి 100 మంది వరకు సభ్యులుగా ఉండటంతో అభివృద్ధిని నిర్ణయించుకుంటున్నాయి. వార్షిక పల్లె ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతినెలలో ఒక రోజు గ్రామస్థులంతా కలిసి శ్రమదానం చేయాలని నిర్ణయించాయి. ఊరిని శుభ్రం చేయడం, ముళ్ల కంపలు, రోడ్ల వెంట పొదలు, వ్యర్థాలు, పెకిలించిన ముళ్ల పొదలు మళ్లీ చిగురించకుండా తొలగించడం, పాఠశాలలు, పంచాయతీ, అంగన్‌వాడీలు, ప్రభుత్వ కార్యాలయాలతోపాటు దేవాలయాలను శుభ్రం చేయడం వంటి పనులను ముందుగానే గుర్తించి శ్రమదానం చేయనున్నారు. స్టాండింగ్ కమిటీలు, పంచాయతీ పాలకవర్గాలు శ్రమదానం కోసం మరోరోజు కేటాయించనున్నాయి. ప్రతివారం మురుగు కాల్వలను పరిశీలించడం, మురుగు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవడం వంటి పనులు స్టాండింగ్ కమిటీలు చేసేలా వార్షిక ప్రణాళికలో నిర్ణయించుకున్నాయి. దోమల నివారణ, బ్లీచింగ్ చల్లడం, నల్లా పైపులు పగిలినా, వృథాపోయే నీటిని అరికట్టడం వంటి పనులను ప్రతివారం స్టాండింగ్ కమిటీలు పరిశీలించనున్నాయి. ముందుగా సఫాయి కర్మాచారులకు రోజు విడిచి రోజు.. ఆయా వీధుల్లో శుభ్రం చేయాల్సిన పనులను రిజిస్టర్ ద్వారా పర్యవేక్షించనున్నారు.

### అభివృద్ధి కోసం దాతల సాయం

గ్రామాల్లో స్థానిక పండుగలు, జాతరలు, దేవాలయాల అభివృద్ధికి గ్రామస్థులతోపాటు ఇతర దాతల నుంచి విరాళాలు సేకరించుకోవాలని, దీన్ని పంచాయతీ పాలకవర్గాలతోపాటు స్టాండింగ్ కమిటీలు బాధ్యతగా తీసుకుంటాయని వార్షిక ప్రణాళికలో పేర్కొన్నారు. గ్రంథాలయాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనుల కోసం గ్రామాల నుంచి ఉన్నతస్థాయికి ఎదిగినవారు, ఇతర ప్రాంతాల వారి నుంచి విరాళాలు సేకరించనున్నారు.

### హరితహారం మొక్కలపై పక్కా లెక్క

గ్రామాల్లో ఇక నుంచి హరితహారం మొక్కల సంరక్షణ, నర్సరీల పెంపకంపై పంచాయతీలు పక్కా ప్రణాళికతో వ్యవహరించనున్నాయి. స్టాండింగ్ కమిటీల్లో భాగంగా నియమించిన హరితహారం కమిటీకి ఇదే ప్రధాన బాధ్యతగా ఉంటుంది. మొక్కల ఎదుగుదల, సంరక్షణ, ట్రీ గార్డుల ఏర్పాటు, గ్రామంలో పంపిణీచేసిన మొక్కలు ఉన్నాయా? లేదా? అనే వివరాలను ప్రతినెలా ఒకరోజు ఈ కమిటీలు స్వయంగా పరిశీలించనున్నాయి. కొత్తగా నర్సరీల్లో పెరుగుతున్న మొక్కలు, వాటిని పంపిణీ చేయడం, గ్రామానికి కావాల్సిన ఇతర మొక్కలు, రైతులతో పొలం గట్లపై నాటించాల్సిన టేకు మొక్కలు.. ఇలా ప్రతి మొక్క వివరాలను సేకరించి అధికారులకు సమర్పించాలని వార్షిక ప్రణాళిక రూపొందించుకున్నారు. ఇప్పటికే ఇంటింటికీ పంపిణీచేసిన మొక్కల సంరక్షణను చేపట్టకుంటే జరిమానాలు వేయడం, కొత్త మొక్కలు పంపిణీ చేయడం వంటి పనులను హరితహారం స్టాండింగ్ కమిటీలు చేయనున్నాయి.

# ఉత్తమ్ కుటుంబాన్ని ఓడించాలి

- టీఆర్ఎస్‌తోనే ప్రజలకు లాభం
- హుజూర్‌నగర్ ప్రచారంలో మంత్రి సత్యవతి
- కోర్టు కేసులతో ప్రాజెక్టులను అడ్డుకొన్న ఘనత ఉత్తమ్‌దే: శాసనమండలి విప్ కర్నె ప్రభాకర్
- టీఆర్ఎస్ ప్రచారానికి అనూహ్య స్పందన



బెట్టెతండాలో ప్రచార సభలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతిరాథోడ్. చిత్రంలో ఎంపీ మాలోతు కవిత, అభ్యర్థి సైదిరెడ్డి కూడా ఉన్నారు.



గరిడేపల్లి మండలం కల్మల్‌చెర్వులో ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్న మండలి చీఫ్‌విప్ వెంకటేశ్వర్లు, ఎన్నికల ఇంచార్జి రూప్‌సింగ్

**హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ/పాలకవీడు:** ఉత్తమ్ రెండు పర్యాయాలు ఉన్నత పదవి వస్తుందని మాయ మాటలు చెప్పి హుజూర్‌నగర్ ప్రజలతో ఓట్లువేయించుకుని గెలిచారని, కానీ అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని, టీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే ప్రజలకు లాభం చేకూరుతుందని స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. హుజూర్‌నగర్ ఉప ఎన్నికలో భాగంగా ఆదివారం పాలకీడు మండలంలో టీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది. పాలకీడు మండలంలోని బెట్టెగూడెం, నాగిరెడ్డిగూడెం, పాండ్యాతండా, సజ్జాపురం, కోమటికుంట, చెర్వుతండా, జాన్‌పహాడ్, మహంకాళిగూడెం, రావిపాడు, శూన్యపాడు, మీగడంపాడుతండాల్లో మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోతు కవిత, మండలి విప్ కర్నె ప్రభాకర్, ఎమ్మెల్యేలు భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, టీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ సయ్యద్ అక్బర్ హుస్సేన్, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి ప్రచారం నిర్వహించారు. మేళ్లచెర్వు పట్టణంలో శానంపూడి రజిత, గరిడేపల్లి మండలం కల్మలచెర్వులో ముఖ్యకార్యకర్తల సమావేశం, ఇంటింటి ప్రచారంలో శాసనమండలి చీఫ్ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రూప్‌సింగ్ పాల్గొన్నారు. అప్పన్నపేట, కీతవారిగూడెం, గరిడేపల్లిలో కార్యకర్తలతో ములుగు జెడ్పీ చైర్మన్ జగదీశ్ సమావేశం నిర్వహించారు. టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇంతియాజ్ ఇస్సాక్ పొనుగోడు, కుతుబ్‌షాపురంలో మైనార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. పొనుగోడు, గడ్డిపల్లిలో ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ప్రచారం చేశారు. నేరేడుచర్ల మండల కేంద్రంలో శానంపూడికి మద్దతుగా ఆర్యవైశ్యులతో రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్, మఠంపల్లి మండలంలో కాల్వపల్లితండాలో టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డి, బాడవతండాలో ఉమ్మడి జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాంచందర్‌నాయక్ ప్రచారం నిర్వహించారు. హుజూర్‌నగర్‌లో టీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు కార్మికులతో కలిసి ప్రచారం చేశారు.

**కోర్టు కేసులతో ప్రాజెక్టులను అడ్డుకొన్న ఘనత ఉత్తమ్‌దే: శాసనమండలి విప్ కర్నె ప్రభాకర్**

కోర్టు కేసులతో ప్రాజెక్టులను అడ్డుకొన్న చరిత్ర ఉత్తమ్‌దేనని శాసనమండలి విప్ కర్నె ప్రభాకర్ అన్నారు. స్వార్థపూరిత రాజకీయాలతో ఉత్తమ్ పీసీసీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంత అభివృద్ధి చేసినా వాటిని అడ్డుకునేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. సైదిరెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని, అధికారంలో లేని నాయకులకు ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోతుందని అన్నారు.

**టీఆర్ఎస్‌తోనే అభివృద్ధి: అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి**

టీఆర్ఎస్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఉపఎన్నికలో హుజూర్‌నగర్‌లో టీఆర్ఎస్‌ను గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు.

సోమవారం 7•10•2019
కరీంనగర్
మన రాష్ట్రం • మన పత్రిక
# నమస్తే తెలంగాణ



హన్మకొండ పద్మాక్షిగుట్ట గుండంలో బతుకమ్మల నిమజ్జనం







PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD
WWW. NTNEWS.COM /NTDAILYONLINE


# ఆర్టీసీకి కొత్త రూపు


ఆదివారం ప్రగతిభవన్‌లో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో మంత్రులు పువ్వాడ అజయ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, సీఎస్ ఎస్కే జోషి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మ, ఉన్నతాధికారులు ఉన్నారు.

**ఆర్టీసీలో** సమ్మె చట్టవ్యతిరేకం, ఆలోచనా తప్పిదం, బాధ్యతారాహిత్యం. మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, మణిపూర్‌లో ఆర్టీసీ లేనేలేదు. బీహార్, ఒడిశా, జమ్ముకశ్మీర్, పశ్చిమబెంగాల్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో నామమాత్రంగా ఉన్నాయి. కర్ణాటక తర్వాత తెలంగాణలో అత్యధికంగా బస్సులు నడుస్తున్నాయి. ఇంత మంచిగా ఆర్టీసీని చూసుకుంటుంటే వారు సమ్మెకు దిగడం అవసరమా?

**సమీక్షా సమావేశంలో సీఎం కేసీఆర్**

## సంస్థలో ఇక నూతన అధ్యాయం.. లాభాల్లోకి తెచ్చేందుకు చర్యలు తప్పనిసరి

సగం ప్రైవేటుబస్సులు, సగం ఆర్టీసీవి ఉండాలని నిర్ణయం

విధులకు రాని సిబ్బందిని తిరిగి తీసుకునేదిలేదు.. వెంటనే వివిధ క్యాటగిరీల్లో కొత్త సిబ్బంది భర్తీ

యూనియన్‌లో చేరబోమని వారు సంతకం చేయాలి

పదిహేను రోజుల్లో ఆర్టీసీ పూర్వస్థితికి రావాలి

బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు ప్రభుత్వం తలవంచదు

పండుగ సమయంలో సమ్మెకు దిగినవారితో రాజీలేదు

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రసక్తే లేదు

ప్రతిపక్షాలకు ఈ అంశంపై మాట్లాడే హక్కు లేదు

తక్షణ చర్యగా 2500 అద్దెబస్సులను నడుపుతాం

సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వెల్లడి ▪ ఆర్టీసీపై సునీల్‌శర్మ అధ్యక్షతన కమిటీ.. నేడు నివేదిక

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

ఆర్టీసీ చరిత్రలో నూతనాధ్యాయాన్ని ప్రారంభించబోతున్నట్టు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. ఇందులో భాగంగా ఆర్టీసీని లాభాల్లోకి తీసుకురావాలన్నారు. సంస్థ మనుగడకు కొన్నిచర్యలు తప్పవని చెప్పారు. ఈ క్రమంలో ఆర్టీసీలో సగం యాజమాన్య బస్సులు, మరోసగం ప్రైవేటుబస్సులు ఉంటాయని తెలిపారు. ఉద్యోగులు విధుల్లోకి రాని క్యాటగిరీల్లో కొత్తగా నియామకాలు జరుపుతామని చెప్పారు. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం మధ్యాహ్నం ప్రగతిభవన్‌లో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ఆర్టీసీ ఏటా రూ.1200 కోట్ల నష్టం, రూ.5000 కోట్ల రుణభారం, క్రమంగా పెరుగుతున్న డీజిల్ ధరలతో తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నదని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో చట్టవిరుద్ధమైన సమ్మెకు, అదీ పండుగల సీజన్‌లో దిగినవారితో ఎలాంటి రాజీలేదని, వారు తీవ్ర తప్పిదంచేశారని సీఎం అన్నారు. వారితో ఎలాంటి చర్చలు జరిపేది స్పష్టంచేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంచేసే ప్రసక్తేలేదని చెప్పారు. భవిష్యత్‌లో ఆర్టీసీలో క్రమశిక్షణారాహిత్యం, బ్లాక్‌మెయిల్ విధానం, తలనొప్పి కలిగించే చర్యలు శాశ్వతంగా ఉండకూడదని ప్రభుత్వం భావిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం విధించిన గడువు లోపు విధులకు హాజరుకాని సిబ్బందిని తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకునేదిలేదని స్పష్టంచేశారు. గడువులోపు విధులకు రానివారు తమంతట తాము ఉద్యోగాలు వదులుకున్నట్టే భావించాల్సి ఉంటుందన్నారు. ఇక ఆర్టీసీలో మిగిలింది 1200 లోపు సిబ్బందేనని, సమ్మెకు పోయిన క్యాటగిరీల్లో కొత్త సిబ్బంది నియామకం ఉంటుందని చెప్పారు. తక్షణచర్యగా 2500 బస్సులను అద్దె పద్ధతిలో తీసుకుని నడపాలని అధికారులను ఆదేశించారు. 'ఇంకా 4114 ప్రైవేట్ బస్సులున్నాయి. వాటిని స్టేజ్‌క్యారేజ్‌గా చేస్తే వాళ్లుకూడా ఆర్టీసీలోకి వస్తారు. ఈ విషయంలో వాళ్లతో ఆర్టీసీ, రవాణా అధికారులు చర్చిస్తున్నారు. అతి కొద్దిరోజుల్లోనే కొత్త సిబ్బంది నియామకం చేపట్టాలి. కొత్తగా చేర్చుకునే సిబ్బంది యూనియన్లలో చేరబోమని ఒప్పందపత్రం మీద సంతకం చేయాలి. కొత్త సిబ్బందిది షరతులతో కూడిన నియామకం అవుతుంది. ప్రొబేషన్ పీరియడ్ ఉంటుంది' అని చెప్పారు.

**సగం బస్సులు ప్రైవేట్, సగం యజమాన్యానివి..**

'ఆర్టీసీ నడుపబోయే బస్సుల్లో సగం ప్రైవేట్ బస్సులుంటాయి. మిగతా సగం ఆర్టీసీ యాజమాన్యానివి ఉండాలని నిర్ణయం జరిగింది. ఈ పద్ధతిలో చర్యలు చేపడితే బస్సులు బాగా నడుస్తాయి. రెండుమూడేండ్లలోనే సంస్థ నష్టాలను పూడ్చుకొని లాభాల్లోకి వస్తుంది. మొత్తం పదిహేనురోజుల్లో

మిగతా 4వ పేజీలో


ఆదివారం హన్మకొండలోని పద్మాక్షిగుట్ట వద్ద సద్దుల బతుకమ్మ వేడుకల్లో వేలాది మహిళలు. (ఇన్‌సెట్) హైదరాబాద్‌లో బతుకమ్మతో సీఎం సతీమణి శోభ. చిత్రంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కూడా ఉన్నారు.

# సద్దుల బతుకమ్మ సంబురం

**తెలంగాణ ఇంటింటా పూలజాతర**

ఆటపాటలతో హోరెత్తిన ట్యాంక్‌బండ్

పల్లె పల్లెన ఆడిపాడిన ఆడబిడ్డలు

వైభవంగా ముగిసిన పండుగ 4

**తెలంగాణలో** ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు పూల జాతరతో జరుపుకున్న బతుకమ్మ పండుగ ఆదివారం సద్దుల బతుకమ్మతో ఘనంగా ముగిసింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా పల్లె, పట్నం, ఊరూ, వాడా, తంగేడు, గునుగు పువ్వుల వనాలయ్యాయి. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది.

# పిడుగుల వాన

ఏడు జిల్లాల్లో పిడుగులు పడి ఆరుగురు మృతి

పదుల సంఖ్యలో పశువులు బలి

పొంగిపొర్లిన వాగులు.. జలమయమైన రోడ్లు

అత్యధికంగా హైదరాబాద్‌లోని జగద్గిరిగుట్టలో 9.5 సెం.మీ. నమోదు 7

**చికెన్ ధరలు** (వెన్‌కాబ్) (రూ.)


| | | | |
|---|---|---|---|
| ఫారం ధర | 76.00 | రిటైల్ లైవ్ | 98.00 |
| డ్రెస్‌డ్ | 142.00 | స్కిన్‌లెస్ | 162.00 |

**గుడ్ల ధరలు** (వందకు) (రూ.)

| | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 407.00 | రంగారెడ్డి | 407.00 |
| మెదక్ | 407.00 | కరీంనగర్ | 410.00 |
| వరంగల్ | 410.00 | చిల్లర ధర | 4.65 |




■ వెళ్లిరా బతుకమ్మ.. వెళ్లిరావమ్మా..



ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ ఆడుతున్న ఆడబిడ్డలు



కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేటలో బతుకమ్మ ఎత్తుకున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి



సిద్దిపేట పట్టణంలో జరిగిన సద్దుల బతుకమ్మ సంబురాల్లో సతీసమేతంగా పాల్గొన్న మంత్రి హరీశ్‌రావు



కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో బహుమతులు అందజేస్తున్న మంత్రి ఈటల రాజేందర్



వరంగల్‌లోని ఉర్సు చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే నరేందర్



సూర్యాపేట సద్దుల చెరువు వద్ద మంత్రి జగదీశ్‌రెడ్డిని ఆప్యాయంగా హత్తుకున్న ఓ వృద్ధురాలు



సూర్యాపేట జిల్లా గరిడేపల్లిలో బతుకమ్మ వేడుకలో పాల్గొన్న మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పల్లా, ఎమ్మెల్యే కంచర్ల



సద్దుల బతుకమ్మ సంబురాలతో జనసంద్రంగా మారిన సూర్యాపేటలోని సద్దుల చెరువు ప్రాంతం

# సద్దుల బతుకమ్మ సంబురం

- తెలంగాణ ఇంటింటా పూలజాతర
- ఆటపాటలతో హోరెత్తిన ట్యాంక్‌బండ్
- పల్లె పల్లెన ఆడిపాడిన ఆడబిడ్డలు
- వైభవంగా ముగిసిన పండుగ

**నమస్తే తెలంగాణ నెట్‌వర్క్:** సద్దుల బతుకమ్మ పండుగ ఆదివారం సంబురంగా ముగిసింది. తెలంగాణ ఇంట ఆడబిడ్డలు తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో ఆనందంగా జరుపుకొన్నారు. పల్లె, పట్నం, ఊరూ, వాడా తంగేడు, గునుగు పువ్వుల వనాలయ్యాయి. చిన్నా, పెద్దా తేడాలేకుండా ఆడబిడ్డలు 'రామ రామ రామ ఉయ్యాలో.. తొమ్మిది రోజులు ఉయ్యాలో..' అంటూ ఆడిపాడారు. తొమ్మిది రోజుల పూలజాతరలో చివరిరోజు మళ్లొచ్చె పండుగకు మళ్లొస్తానంటూ.. ముప్పై మూడు జిల్లాల తెలంగాణ బిడ్డలకు దీవెనలు ఇస్తూ బతుకమ్మ.. గంగమ్మ ఒడికి చేరింది.

### ఎల్బీ స్టేడియం నుంచి బతుకమ్మ ఊరేగింపు

సద్దుల బతుకమ్మ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. ప్రభుత్వం ఏర్పాటుచేసిన బతుకమ్మ శకటాలను ఎల్బీనగర్ స్టేడియం వద్ద సీఎం కేసీఆర్ సతీమణి శోభ ప్రారంభించారు. సాంస్కృతిక కళారూపాలతో, పెద్దఎత్తున డప్పు చప్పుళ్లు, కళాకారుల నృత్యాలతో ఎల్బీ స్టేడియం నుంచి ట్యాంక్‌బండ్‌వరకు ఊరేగింపు కళాత్మకంగా సాగింది. రాత్రి పొద్దుపోయేవరకు ట్యాంక్‌బండ్‌పై ఆడబిడ్డలు బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతికశాఖల మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్, రాజ్యసభ సభ్యుడు కే కేశవరావు, హోంమంత్రి మహమూద్‌అలీ తదితరులు పాల్గొన్నారు. వరంగల్ నగరంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. వేల మంది మహిళలు హన్మకొండలోని పద్మాక్షి గుండం, వరంగల్‌లోని రంగసముద్రం వంటి ప్రాంతాల్లో ఆడిపాడారు. కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నల్లగొండ, ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో సద్దుల పండుగ ఉత్సాహంగా సాగింది. పలు ప్రాంతాల్లో ఉత్తమ పాట, ఆటలకు బహుమతులు ప్రకటించడంతో ఆడిపాడేందుకు యువతులు పోటీపడ్డారు.



మెదక్ జిల్లా రేగోడ్ మండలం చౌదర్‌పల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కరీంనగర్‌లోని 41వ డివిజన్‌లో బతుకమ్మతో మంత్రి గంగుల కమలాకర్

## సమ్మె వల్ల ఇబ్బందులు లేవు

- హౌస్‌మోషన్ పిటిషన్‌పై హైకోర్టుకు విన్నవించిన అడ్వొకేట్ జనరల్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఆర్టీసీ సమ్మె వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగటంలేదని, అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ హైకోర్టుకు విన్నవించారు. ఆర్టీసీ నడిపించే బస్సుల కంటే అదనంగా వెయ్యి బస్సులు నడుతున్నట్టు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి సమ్మెకు దిగినందున సమ్మెను చట్టవిరుద్ధంగా ప్రకటించాలని కోరారు. ఆర్టీసీ సమ్మె అంశంపై ఆదివారం హైకోర్టులో హౌస్‌మోషన్ పిటిషన్ దాఖలైంది. దీనిపై ప్రభుత్వం తరపున ఏజీ ప్రసాద్ వాదనలు వినిపించారు. ఆర్టీసీ యూనియన్ల సమ్మె చట్టబద్ధంకాదని, కార్మికుల డిమాండ్లు న్యాయబద్ధంగా లేవని వివరించారు. దీనిపై విచారణను కోర్టు ఈ నెల పదోతేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలుచేయాలని ప్రభుత్వాన్ని, ఆర్టీసీ యూనియన్లను ఆదేశించింది.

### ముహూర్తం

సూర్యోదయం: 6.08 గంటలకు

సూర్యాస్తమయం: 5.56 గంటలకు

వికారినామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం, నవమి మధ్యాహ్నం 12.37 వరకు, తదుపరి దశమి, నక్షత్రం: ఉత్తరాషాఢ సాయంత్రం 5.24 వరకు, తదుపరి శ్రవణం, అమృతఘడియలు: ఉదయం 10.22 నుంచి మధ్యాహ్నం 12.08 వరకు, రాహుకాలం: ఉదయం 7.36 నుంచి 9.05 వరకు, దుర్ముహూర్తం: మధ్యాహ్నం 12.26 నుంచి 1.13 వరకు, తిరిగి మధ్యాహ్నం 2.47 నుంచి 3.34 వరకు, వర్జ్యం: రాత్రి 9.52 నుంచి 11.39 వరకు.

### లోకం పోకడ




# ఆర్టీసీకి కొత్త రూపు

> మూడోపేజీ తరువాయి...

ఆర్టీసీ పూర్వస్థితికి రావాలి' అని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు.

### 40 ఏండ్లుగా ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం

గత నలభై ఏండ్లుగా ఆర్టీసీ చుట్టూ అల్లుకున్న వ్యవహారం ఒక నిరంతర సమస్యాత్మకమని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. దీనికి ఒక శాశ్వత పరిష్కారం కనుగొనాలని చెప్పారు. 'తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక అనేకరంగాల్లో ముందుకు దూసుకుపోతున్నది. ఈ నేపథ్యంలో ఆర్టీసీలాంటి సమస్యలు ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేసేలా మారాయి. ఇప్పుడు ఆర్టీసీలో సమ్మె చట్టవ్యతిరేకం, ఆలోచనా తప్పిదం, బాధ్యతారాహిత్యం. ఇప్పుడు రాష్ట్రానికి ఈ విషయంలో శాశ్వత లాభం చేకూరాలి. మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, మణిపూర్ రాష్ట్రాల్లో ఆర్టీసీ లేనేలేదు. బీహార్, ఒడిశా, జమ్ముకశ్మీర్, పశ్చిమబెంగాల్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో నామమాత్రంగా ఉన్నాయి. ఆ విధంగా చూస్తే కర్ణాటక తర్వాత తెలంగాణలో అత్యధికంగా బస్సులు నడుస్తున్నాయి' అని సీఎం కేసీఆర్ వివరించారు. ఇంత మంచిగా ఆర్టీసీని చూసుకుంటుంటే వారు సమ్మెకు దిగడం అవసరమా? అని ప్రశ్నించారు.

### గడప దాటితే బయటికే..

భవిష్యత్తులో ఆర్టీసీని ఏం చేయాలన్నా మొదట దృష్టిలో ఉంచుకోవాల్సింది ప్రజలనని సీఎం కేసీఆర్ చెప్పారు. 'ఆర్టీసీలో నైపుణ్యమైన, వృత్తిపరమైన యాజమాన్యం ఉన్నది. అన్నివిధాలా స్థిరత్వం సాధించే వీలున్నది. మనం ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు సమతుల్యం పాటించాలి. ఒకపక్క ప్రైవేట్ భాగస్వామ్యం, మరోపక్క ఆర్టీసీ యాజమాన్యం ఉంటేనే మంచిది. సమ్మెకు దిగిన ఆర్టీసీ సిబ్బందిపై ప్రజలు చాలా కోపంగా ఉన్నారు. సోషల్‌మీడియాలోనూ వ్యతిరేకత వస్తున్నది. సమ్మెతో ప్రజలకు ఎంతో అసౌకర్యం కలిగింది. అందుకే.. విధులకు హాజరవనివారిని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరిగి తీసుకోం. గడపదాటితే బయటికే. మళ్లీ గడపలోకి వచ్చే సమస్యేలేదు' అని సీఎం స్పష్టంచేశారు.

### ఆర్టీసీ విలీనంపై వారికి మాట్లాడే హక్కులేదు

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే విషయం గురించి అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కొందరు డిమాండ్ చేస్తున్నారన్న సీఎం.. వారికి ఈ విషయంలో మాట్లాడే హక్కులేదని స్పష్టంచేశారు. 'సీపీఎం అధికారంలో ఉన్నప్పుడు పశ్చిమబెంగాల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారా? కేరళలో చేశారా? బీజేపీ ఎన్నోరాష్ట్రాల్లో అధికారంలో ఉన్నది. ఎక్కడైనా విలీనం చేశారా? కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏ రాష్ట్రంలోనైనా చేశాయా?' అని సీఎం ప్రశ్నించారు. అందుకే వాళ్లకు ఈ విషయంలో మాట్లాడే హక్కు లేదని చెప్పారు. అఖిలపక్ష సమావేశం డిమాండ్ అసంబద్ధమన్నారు.

### ఆర్టీసీ తప్పకుండా లాభాల్లోకి రావాలి

తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అందరి కండ్లు తెరిపించాలని సీఎం కేసీఆర్ అన్నారు. 'ఆర్టీసీ తప్పకుండా లాభాల్లోకి రావాలి. లాభాల్లో నడిచే సంస్థగా రూపుదిద్దాలి. ఏదేమైనా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు. ఆర్టీసీ చేస్తున్న ఏర్పాట్లతోపాటు, రాష్ట్రంలో వివిధరకాల ప్రైవేట్ వాహనాలు 1,22,58,433 ఉన్నాయి. ఇవన్నీ ప్రజల రవాణాకు ఉపయోగపడేవే. వారి రవాణా ఇబ్బందులు కొంతవరకు తొలగించేవే. ఆర్టీసీలో ఉన్న యాజమాన్య నైపుణ్యాన్ని చక్కగా వాడుకోవాలి. ఆర్టీసీ కార్గో సర్వీస్ ద్వారా కూడా లాభాలు రాబట్టాలి. ఈ పోటీ ప్రపంచంలో వినూత్నంగా ఆలోచించి సంస్థను లాభాల్లోకి తీసుకురావాలి. అనేకరంగాల్లో ముందున్న తెలంగాణ రాష్ట్రం.. ఆర్టీసీ విషయంలో కూడా ముందుండాలి. దానికి అవసరమైనదంతా చేయాలి' అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టంచేశారు.

### నెలకు రూ.50 వేలు వస్తున్నా ఇంకా జీతం పెంచాలా?

తనకు అన్నింటికన్నా అత్యంత ప్రాధాన్య అంశం తెలంగాణ గొప్ప రాష్ట్రంగా తయారు కావడమేనని సీఎం కేసీఆర్ చెప్పారు. 'యావన్మంది ప్రజల క్షేమమే నా ధ్యేయం. ఒక అద్భుతమైన, గొప్ప, సమర్థమైన, లాభాలబాటలో నడిచే సంస్థగా ఆర్టీసీ రూపుదిద్దుకోవాలి. హైదరాబాద్ నగరానికి చెందినంతవరకు నష్టాలను ప్రభుత్వం భరిస్తుంది. ప్రస్తుతం 10,400 బస్సుల్లో సుమారు కోటిమంది ప్రయాణం చేస్తున్నారు. భవిష్యత్‌లో కూడా ఆ సౌకర్యం కొనసాగుతుంది. ఆర్టీసీ సిబ్బందికి సగటున నెలకు రు.50వేల జీతం వస్తున్నా, ఇంకా పెంచాలని అడగటంలో అర్థంలేదు. ఈ యూనియన్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు ప్రభుత్వం తలవంచదు' అని సీఎం కేసీఆర్ తేల్చిచెప్పారు.

## ఆర్టీసీపై నివేదిక ఇచ్చేందుకు కమిటీ

విషయాలన్నింటినీ కూలంకషంగా చర్చించి, నివేదిక సమర్పించటానికి ప్రభుత్వం రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి సునిల్‌శర్మ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటుచేసింది. ఇందులో రవాణాశాఖ కమిషనర్ సందీప్‌సుల్తానియా, టీఎస్‌ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పాండురంగనాయకులు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ తన ప్రతిపాదనలను సోమవారం సమర్పిస్తుంది. సీఎంతో జరిగిన సమావేశంలో మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, వేముల ప్రశాంత్‌రెడ్డి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మ, ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, డీజీపీ మహేందర్‌రెడ్డి, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి సునిల్‌శర్మ, సీఎంవో ముఖ్య కార్యదర్శి ఎస్ నర్సింగ్‌రావు, సీఎంవో ప్రత్యేక కార్యదర్శి భూపాల్ రెడ్డి, రవాణాశాఖ కమిషనర్ సందీప్ సుల్తానియా, అడిషనల్ డీజీపీ జితేంద్ర, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పక్కాగా ప్రత్యామ్నాయం

- ఫలించిన ప్రభుత్వ ముందస్తు ఏర్పాట్లు ■ రెండోరోజూ ఆర్టీసీ సమ్మె పాక్షికం
- రోడ్డెక్కిన 11 వేలకు పైగా వాహనాలు ■ డ్రైవర్లు, కండక్టర్ల తాత్కాలిక నియామకం పూర్తి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలు సత్ఫలితాలనిచ్చాయి. రెండోరోజైన ఆదివారం మొదటిరోజుకంటే ఎక్కువసంఖ్యలో ఆర్టీసీ బస్సులు రోడ్లమీదకు వచ్చాయి. దసరా నేపథ్యంలో ప్రజలను గమ్యస్థానాలకు చేర్చడంలో రవాణాశాఖ ప్రత్యేక శ్రద్ధ వహించడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ సమ్మె ప్రభావం పెద్దగా కనిపించలేదు. సాధారణరోజుల్లో ఆర్టీసీ దాదాపు పదివేల బస్సులు నడుపుతుండగా, ఆదివారం ఏకంగా 11,000 పైగా వాహనాలను నడిపినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. ఇందులో ఆర్టీసీ బస్సులే 5359 ఉన్నాయని, అంటే దాదాపు 51% వరకు ఆర్టీసీ బస్సులు నడిచాయని చెప్పారు. తాత్కాలిక ప్రాతిపదికన డ్రైవర్లు, కండక్టర్ల నియామకం చేపట్టడంతో డిపోల నుంచి ఆర్టీసీ బస్సులు బయటికి వచ్చాయి. ఇక ప్రైవేటు ట్రావెల్స్, స్కూల్, కాలేజీ బస్సులు, ఇతర వాహనాలు ప్రజారవాణాలో కీలకపాత్ర పోషించాయి. రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షించారు. జిల్లాల్లో కలెక్టర్లు, ఎస్పీలు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకున్నారు. ఇక హైదరాబాద్‌నగరంలో మెట్రో, ఎంఎంటీఎస్ సర్వీసులు అదనంగా నడిపి రవాణా ఇక్కట్లను నివారించగలిగారు. దసరా నేపథ్యంలో పెద్దసంఖ్యలో ప్రజలు ప్రధాన నగరాల నుంచి ఊళ్లకు చేరుకున్నారు. ఆదివారం సద్దుల బతుకమ్మ కావటంతో ముందుగానే ఊళ్లకు ప్రయాణమయ్యారు. ఇక మంగళవారం దసరా ఉండటంతో సోమవారం ఊళ్లకు వెళ్లేందుకు మరికొంతమంది సిద్ధమవుతారని, ఆ మేరకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేశామని అధికారులు వివరించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రైవేటు వాహనాలు అదనపు చార్జీలు వసూలు చేయకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

### మరో 2,850 స్కూలు బస్సులు సిద్ధం

సమ్మె నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రైవేట్ విద్యాసంస్థలతోపాటు వివిధసంస్థలకు చెందిన 2850 బస్సులు సిద్ధంగా పెట్టుకున్నట్టు రవాణాశాఖ అధికారులు వెల్లడించారు. ఏపీకి వెళ్లే ప్రయాణికులకోసం తాత్కాలిక పర్మిట్లతో ఏసీ బస్సులను సైతం సిద్ధంచేశారు. వాటికి తాత్కాలికంగా రిజర్వేషన్ సౌకర్యం కూడా కల్పిస్తున్నారు. ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆయాప్రాంతాలకు బస్సులను ఏర్పాటుచేస్తున్నారు. హైదరాబాద్ నుంచి వరంగల్, ఖమ్మం ప్రాంతాలకు ఎక్కువ రద్దీ ఉండటంతో ఉప్పల్ ఆర్టీవో ఆధ్వర్యంలో అదనంగా 50 బస్సులను ఏర్పాటుచేశారు. ఆదివారం 1100 మంది తాత్కాలిక డ్రైవర్లతోపాటు కండక్టర్లను నియమించుకున్నారు.

### సమ్మె ఆపేది లేదు: అశ్వత్థామరెడ్డి

సమ్మె విషయంలో కార్మికులు భయపడవద్దని ఆర్టీసీ జేఏసీ కన్వీనర్ అశ్వత్థామరెడ్డి అన్నారు. న్యాయపరంగా ముందుకు వెళ్తామని చెప్పారు. తమ పోరాటం ఆగదని, సోమవారం భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. కార్మికులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సమ్మెను మరింత ఉధృతం చేస్తామని చెప్పారు. ఆదివారం రెండు దఫాలుగా మీడియాతో మాట్లాడిన అశ్వత్థామరెడ్డి.. సమ్మె రెండోరోజు విజయవంతమైందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు తమకు మద్దతు ప్రకటించాయని చెప్పారు. సోమవారం నుంచి ఇందిరాపార్క్ వద్ద నిరాహారదీక్షలు చేపడతామని తెలిపారు. ప్రైవేటు ట్రావెల్స్ యజమానులు ఇష్టానుసారంగా చార్జీలు పెంచి ప్రయాణికులను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.



హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న టీఎస్‌ఆర్టీసీ జేఏసీ కన్వీనర్ అశ్వత్థామరెడ్డి

## ఆర్టీసీ జేఏసీ దీక్షకు అనుమతిలేదు

- సెంట్రల్‌జోన్ డీసీపీ విశ్వప్రసాద్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఆర్టీసీ జేఏసీ సోమవారం ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన నిరాహారదీక్షకు అనుమతి నిరాకరించినట్టు సెంట్రల్ జోన్ డీసీపీ విశ్వప్రసాద్ తెలిపారు. ఇందిరాపార్క్ వద్ద ఆంక్షలు అమల్లో ఉన్నాయని, ఆర్టీసీ నేతలు ఎవరు వచ్చినా అరెస్టులు తప్పవని పేర్కొన్నారు.



దసరా పండుగ నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్తున్న వారితో ఆదివారం కిటకిటలాడుతున్న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్

## పత్తి చేనులో కూలిన శిక్షణ విమానం

- ఇద్దరు ట్రెయినీ పైలట్ల దుర్మరణం
- వికారాబాద్ జిల్లాలో ఘటన

**బంట్వారం:** శిక్షణ విమానం పత్తి చేనులో కూలిపోవడంతో ఇద్దరు పైలట్లు మృతిచెందారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా బంట్వారం మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఏవియేషన్ అకాడమీకి చెందిన శిక్షణ విమానం ఆదివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో సుల్తాన్‌పూర్‌లోని పత్తి చేనులో కూలిపోయి తునాతునకలైంది. అందులోని ఇద్దరు పైలట్ల మృతదేహాలు ఛిద్రమవగా.. విమాన శకలాలు 100 మీటర్ల దూరం వరకు ఎగిరిపడ్డాయి. గమనించిన రైతులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్పీ ఎం నారాయణ, జిల్లా కలెక్టర్ మస్రత్ ఖానమ్ ఆయేషా, ఎస్సై వెంకటేశ్వర్లు, తాసిల్దార్ లలిత ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతులను రాజీవ్‌గాంధీ ఏవియేషన్ అకాడమీకి చెందిన ట్రైనీ పైలట్ ప్రకాశ్‌విశాల్ (ఢిల్లీ), కో-పైలట్ అమన్‌ప్రీత్‌కౌర్ (పంజాబ్)గా గుర్తించారు. శిక్షణలో భాగంగా వీరు ఆదివారం హైదరాబాద్‌లోని బేగంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరారు. గంట తర్వాత ఆ విమానం రాడార్‌తో సంబంధాలను కోల్పోయిందని, అనంతరం విమానం కూలిపోయినట్టు పోలీసుల నుంచి తమకు సమాచారం వచ్చిందని బేగంపేట్ ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటన జరిగినప్పుడు ఆ ప్రాంతంలో భారీవర్షం కురుస్తున్నట్టు సుల్తాన్‌పూర్ గ్రామస్థుడొకరు తెలిపారు.

### అనుభవ రాహిత్యమా? ప్రతికూల వాతావరణమా?

ఈ ప్రమాదానికి గల కారణాలపై భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. మృతిచెందిన ట్రైనీ పైలట్ ప్రకాశ్‌విశాల్‌కు సరైన అనుభవం లేకపోవడం, శిక్షణ పూర్తిచేసుకున్న మూడునెలలకే ఆయన ఫ్లైట్ శిక్షకుడిగా వ్యవహరిస్తుండటం ఈ ప్రమాదానికి కారణమని కొందరు అభిప్రాయపడుతుండగా.. వాతావరణం అనుకూలించకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని మరికొందరు చెప్తున్నారు. ఈ రెండు కోణాల్లో అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. పైలట్ ట్రైనీల నియామకంలో పాటిస్తున్న ప్రమాణాలపై కూడా ఆరా తీస్తున్నారు.



ప్రకాశ్ విశాల్, అమన్ ప్రీత్‌కౌర్ (ఫైల్)





హాంకాంగ్‌లో ఆందోళనల పర్వం కొనసాగుతున్నది. ముఖానికి ముసుగులు ధరించి నిరసనలు చేపట్టడంపై ప్రభుత్వం విధించిన నిషేధాజ్ఞలను ఉల్లంఘించి వేలాది మంది నిరసనకారులు ఆదివారం ఆందోళనలు చేపట్టారు. పోలీసులపైకి రాళ్లు, పెట్రోల్ బాంబులు విసిరారు. దీంతో పోలీసులు భాష్పవాయువు ప్రయోగించారు.

## ఏంటా డ్రెస్సు.. ఇదేనా భారతీయత!



బెంగళూరులో యువతిని దుర్భాషలాడిన అపరిచితుడు

**బెంగళూరు:** టీషర్ట్, షార్ట్ ధరించి బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి బయటికి వెళ్లిన ఓ యువతిని అపరిచిత వ్యక్తి దుర్భాషలాడాడు. 'మీ ఇంట్లో దుస్తులు లేవా? ఇదేనా భారతీయత' అంటూ తిట్టిపోశాడు. ఆ జంట అతడి మాటలను వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్ట్ చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన గురువారం రాత్రి బెంగళూరులో జరిగింది. ముంబైకి చెందిన బాధిత యువతి తెలిపిన వివరాల ప్రకారం.. ఆమె తన స్నేహితుడితో కలిసి బైక్‌పై వెళ్తుండగా వెనుకే మరోబైక్‌పై వచ్చిన వ్యక్తి 'మీ ఇంట్లో దుస్తులు లేవా?' అంటూ వెటకారంగా మాట్లాడారు. దీంతో వారు బైక్‌ను రోడ్డు పక్కన ఆపగా.. అవతలి వ్యక్తి వారి దగ్గరకు వచ్చాడు. 'నేను టీషర్ట్, షార్ట్ వేసుకున్నాను. ఇందులో తప్పేముంది? నీకేంటి సమస్య' అని యువతి ప్రశ్నించగా.. 'ఏంటా దుస్తులు. భారతీయ యువతులెవరూ ఇలాంటి దుస్తులు ధరించరు' అంటూ అపరిచిత వ్యక్తి అరిచాడు. దీంతో 'రాజ్యాంగం ప్రకారం నాకు ఇష్టమైన దుస్తులు ధరించే స్వేచ్ఛ ఉన్నది' అంటూ యువతి సమాధానమిచ్చింది. తన మాటలను వీడియో రికార్డింగ్ చేస్తున్నట్టు గమనించిన అపరిచిత వ్యక్తి స్వరాన్ని తగ్గించాడు. బహిరంగ ప్రాంతాల్లో ఇలాంటి దుస్తులు ధరించొద్దంటూ సలహా ఇచ్చే ప్రయత్నం చేశాడు. తాము పోలీసులకు ఫిర్యాదు చేస్తామని యువతి చెప్పడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

## పోకర్ ఆడి.. ప్రాణాలు కోల్పోయాడు


- 78 లక్షలు అప్పు తీర్చలేక బావిలో దూకి వ్యక్తి ఆత్మహత్య
- గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో ఘటన

**రాజ్‌కోట్:** ఓ వ్యక్తి ఆన్‌లైన్ పోకర్ గేమ్‌కు బానిసయ్యాడు. అప్పులు చేసి మరి ఆడి రూ.78 లక్షలు కోల్పోయాడు. వాటిని తీర్చలేక బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన క్రునాల్ మెహతా (39) ఐటీ సంస్థలో పనిచేస్తున్నాడు. అతడు తరచుగా తన మొబైల్‌లో 'పోకర్‌బాజీ' ఆడేవాడు. డబ్బుల కోసం స్నేహితులు, తెలిసిన వారి నుంచి అప్పులు చేస్తుండేవాడు. అలా ఈ ఆటలో రూ.78 లక్షలను మెహతా కోల్పోయాడు. అప్పులు తీర్చే పరిస్థితిలేక బుధవారం రాత్రి మోటా మావ్ ప్రాంతంలోని ఓ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం అతడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మెహతా ఇంట్లో లభించిన సూసైడ్ లేఖ ద్వారా ఈ విషయాన్ని పోలీసులు గుర్తించారు. సైబర్‌సెల్ పోలీసులు కూడా ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.



# అమెరికాలో మళ్లీ కాల్పులు

- కాన్సస్ బార్‌లో దుండగుల కాల్పులు
- నలుగురి మృతి.. ఐదుగురికి తీవ్రగాయాలు




కాన్సస్‌లో కాల్పులు జరిగిన టెక్విలా కేసీ బార్ ముందు దర్యాప్తు చేపడుతున్న పోలీసులు

**కాన్సస్:** అమెరికాలో మళ్లీ కాల్పుల మోత మోగింది. కాన్సస్ నగరంలోని టెక్విలా కేసీ అనే బార్‌లో దుండగులు జరిపిన కాల్పుల్లో నలుగురు మృత్యువాతపడ్డారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కనీసం ఇద్దరు దుండగులు ఈ కాల్పులకు పాల్పడి ఉండవచ్చని కాన్సస్ నగర పోలీస్ విభాగ అధికార ప్రతినిధి థామస్ తెలిపారు. నిందితుల కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. తొలుత బార్‌లోని వారితో దుండగులకు వాగ్వాదం జరిగిందని, తర్వాత వారు బయటకు వెళ్లి తుపాకులతో తిరిగివచ్చారని వివరించారు. కాల్పులు జరిగిన సమయంలో బార్‌లో సుమారు 40 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. మృతులందరూ స్పానిష్ మాట్లాడేవారని వెల్లడించారు. వారి లక్ష్యంగానే ఈ దాడి జరిగిందని భావిస్తున్నామని, అయితే ఇది జాత్యహంకార దాడి కాకపోవచ్చని పోలీసులు చెప్పారు. టెక్విలా కేసీ అనేది ప్రైవేట్ బార్ అని, సభ్యులకు మాత్రమే అందులోకి ప్రవేశం ఉంటుందని తెలిపారు. లోపలికి ఎవరెవరు వస్తున్నారనే దానిపై ప్రైవేట్ క్లబ్బులు ఒక రిజిస్టర్ నిర్వహించాల్సి ఉంటుందని, అయితే టెక్విలా కేసీ దాన్ని నిర్వహిస్తున్నదో లేదో అన్నదానిపై ఇంకా స్పష్టత లేదన్నారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీని దర్యాప్తు అధికారులు పరిశీలిస్తున్నారని వివరించారు. బార్‌కు సుమారు తొమ్మిది మైళ్ల దూరంలోని నివాసంలో వ్యాన్‌డొట్టే కౌంటీ షెరీఫ్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగి కాల్చివేతకు గురైన కొన్ని గంటలకే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. అయితే ఈ రెండు కాల్పుల ఘటనలకు గల సంబంధంపై ఎలాంటి వివరాలు వెల్లడికాలేదు. ఈ ఏడాది ఆగస్టు చివరి నాటికి అమెరికాలో 38 కాల్పుల ఘటనలు చోటుచేసుకున్నాయి.

## సరి 'హద్దు' దాటే యత్నం

ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకిస్తూ ఎల్వోసీవైపు దూసుకొచ్చిన పీవోకేవాసులు

- పాక్ ప్రధాని మాట లెక్కచేయని ఆందోళనకారులు
- సరిహద్దుకు ఆరు కి.మీ.దూరంలో అడ్డుకున్న పాక్ పోలీసులు
- అప్రమత్తమైన భారత సైన్యం.. నిఘా పెంపు



నియంత్రణ రేఖ వైపు వెళ్లకుండా పాక్ పోలీసులు అడ్డుకోవడంతో పీవోకేలోని జస్కూల్ వద్ద బైఠాయించిన జమ్ముకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ మద్దతుదారులు

**ఇస్లామాబాద్, ఆగస్ట్ 6:** భారత్-పాక్ మధ్య నున్న నియంత్రణ రేఖ (ఎల్వోసీ) వద్ద తీవ్ర ఉత్కంఠ వాతావరణం నెలకొన్నది. జమ్ముకశ్మీర్‌కు స్వయంప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని భారత ప్రభుత్వం రద్దు చేయడాన్ని నిరసిస్తూ పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు (పీవోకే) చెందిన వేలాది మంది జమ్ముకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ (జేకేఎల్ఎఫ్) నేతృత్వంలో ఎల్వోసీ వైపు బయల్దేరారు. సరిహద్దు దాటితే భారత్ వాదనలకు బలం చేకూరుతుందని, ఎవరూ వెళ్లవద్దని పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ విజ్ఞప్తి చేసినా వారు పట్టించుకోలేదు. చివరికి పాక్ పోలీసులు ఎల్వోసీకి 6-8 కి.మీ.ల దూరంలో వారిని నిలిపివేశారు. ఈ నాటకీయ పరిణామాల నేపథ్యంలో భారత సైన్యం అప్రమత్తమైంది. నిఘాను పెంచింది. ఆర్టికల్ 370 రద్దు అనంతరం భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తిన సంగతి తెలిసిందే. ఈ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించి భారత్‌ను ఇబ్బందుల్లోకి నెట్టడానికి పాక్ ఎంతగా ప్రయత్నించినా ఫలితం ఉండటం లేదు. ఆర్టికల్ 370 రద్దు మా అంతర్గత విషయమన్న భారత్ వాదనకు మద్దతు పెరుగుతున్నది. దీంతో పాకిస్థానీయుల్లో అసహనం పెరిగిపోతున్నది. ఇందులో భాగంగానే జేకేఎల్ఎఫ్ నేతృత్వంలో పీవోకే రాజధాని ముజఫరాబాద్ నుంచి వేలాది మంది ఆందోళనకారులు శనివారం ఎల్వోసీ వైపు బయలుదేరారు.

**పాక్ ప్రధాని సూచించినా..**

ఆందోళనకారులు ఎవరూ ఎల్వోసీని దాటొద్దని పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ విజ్ఞప్తి చేశారు. మానవతా దృక్పథంతో కశ్మీరీలకు సహాయం చేసేందుకు ఎవరైనా సరిహద్దు దాటితే పరిస్థితి అదుపుతప్పుతుందని, భారత్ కథనాలకు బలం చేకూరుతుందని పేర్కొన్నారు. అయినా వారు వెనక్కి తగ్గలేదు. ఎట్టిపరిస్థితుల్లోనూ సరిహద్దు దాటుతామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి ఎల్వోసీకి 6-8 కి.మీ.ల దూరంలో ఉన్న జిస్కూల్ గ్రామం వద్ద పాక్ పోలీసులు భారీగా మోహరించారు. ముజఫరాబాద్-శ్రీనగర్ హైవేపై అడ్డుగా భారీ కంటెయినర్లు, ముండ్ల కంచెలను వేసి ఆందోళనకారులను అడ్డుకున్నారు. ఈ పరిణామాలపై జేకేఎల్ఎఫ్‌కు చెందిన స్థానిక నేత రఫీక్ దార్ మాట్లాడుతూ తాము శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు. సరిహద్దుకు మూడు కి.మీ.ల దూరంలో ఉన్న చకోటి గ్రామం వరకు అనుమతించాలని కోరారు. పాకిస్థాన్, భారత్‌కు చెందిన ఐరాస మిలిటరీ పరిశీలకుల బృందాలు తమను సంప్రదించాయని చెప్పారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమపై ఎలాంటి చర్యలకు దిగవద్దని వారు భారత్, పాక్ ప్రభుత్వాలకు సూచించారని వెల్లడించారు. తాజా నాటకీయ పరిణామాల నేపథ్యంలో భారత ప్రభుత్వం, సైన్యం అప్రమత్తమైంది. నిరసనకారుల చర్యలను నిశితంగా గమనిస్తున్నది. సరిహద్దులో నిఘాను పెంచింది. మరోవైపు అమెరికా సెనేటర్ క్రిస్ వాన్ హోలన్, ఐరాస విదేశీ వ్యవహారాల రాయబారి పాల్ జాన్స్ కలిసి ఎల్వోసీకి ఇరువైపులా ఉన్న ప్రాంతాల్లో పర్యటించి వాస్తవ పరిస్థితులను గమనించాలని పాకిస్థాన్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి షా మహ్మద్ ఖురేషీ కోరారు. వారిద్దరూ శనివారం పాక్‌లో పర్యటించగా, ఖురేషీ పై ప్రతిపాదన తీసుకొచ్చారు.



నిరసనకారులు ఎల్వోసీ వైపు వెళ్లకుండా రోడ్డును మూసేసిన పాక్ పోలీసులు

## జేడీయూ అధ్యక్షుడిగా నితీశ్ ఏకగ్రీవం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** బీహార్ సీఎం నితీశ్‌కుమార్ మరోసారి యునైటెడ్ జనతాదళ్ (జేడీయూ) అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ జాతీయ ఎన్నికల అధికారి అనీల్ హెగ్డే మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి నితీశ్‌కుమార్ ఒక్కరే నామినేషన్ వేశారని చెప్పారు. నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు ఆదివారంతో గడువు ముగిసింది. పార్టీలోని వివిధ గ్రూప్‌లు పార్టీ అధ్యక్షుడిగా నితీశ్ కుమార్ అభ్యర్థిత్వానికి మద్దతుగా నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేశాయని తెలిపారు.

## అమెరికా మారితే.. మళ్లీ చర్చలకు సిద్ధం

**సియోల్, అక్టోబర్ 6:** ఘర్షణాత్మక విధానాలకు అమెరికా స్వస్తి పలికే వరకు ఆ దేశంతో చర్చలు కొనసాగించాలన్న ఉద్దేశం తమకు లేదని ఉత్తరకొరియా ఆదివారం పేర్కొంది. ఇరు దేశాల మధ్య స్వీడన్‌లో చర్చలు అర్ధంతరంగా ముగిసిన నేపథ్యంలో ఉత్తరకొరియా చేసిన ఈ ప్రకటనకు ప్రాధాన్యం ఏర్పడింది. మరో రెండు వారాల్లో సమావేశానికి తాము సిద్ధమేనని అమెరికా ఒత్తిడి తెచ్చినా.. ఘర్షణాత్మక విధానాలను విడనాడితేనే చర్చలు జరుగుతాయని ఉత్తరకొరియా స్పష్టంచేసింది.



## ట్రంప్‌కు మరో షాక్!

**వాషింగ్టన్:** వచ్చే ఏడాది జరుగనున్న అధ్యక్ష ఎన్నికల్లో ప్రత్యర్థులను ఇరకాటంలో పెట్టడానికి అధికార దుర్వినియోగానికి పాల్పడినట్టు అభియోగాలు ఎదుర్కొంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరో షాక్ తగిలింది. ఉక్రెయిన్ ఫోన్ కాల్ వివాదంపై కీలక సమాచారాన్ని వెల్లడించేందుకు మరో అధికారి సిద్ధంగా ఉన్నట్టు అమెరికా ఇంటెలిజెన్స్‌లో పనిచేస్తున్న ఓ ప్రభుత్వేతర సంస్థకు చెందిన న్యాయవాది మార్క్ జేయిడ్ తెలిపారు. వచ్చే ఎన్నికల్లో డెమొక్రాటిక్ పార్టీ తరపున అభ్యర్థిత్వం కోసం ప్రయత్నిస్తున్న జో బిడెన్, ఉక్రెయిన్‌లో గ్యాస్ సంస్థ నిర్వహిస్తున్న ఆయన కుమారుడి అవినీతి విషయంలో దర్యాప్తు వేగవంతం చేయాలని జూలై 25న ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోడిమర్ జెలెన్స్కీకి ట్రంప్ ఫోన్ చేసి ఒత్తిడి తెచ్చినట్టు అమెరికా ఇంటెలిజెన్స్‌లో పనిచేస్తున్న ఓ అధికారి ఆరోపించారు. దీంతో ట్రంప్‌కు వ్యతిరేకంగా అభిశంసన ప్రక్రియ ప్రారంభిస్తున్నామని స్పీకర్ నాన్సీ పెలోసి ప్రకటించారు.

# రాఫెల్‌తో తిరుగుండదు!

- భారత్ సామర్థ్యం మరింత బలోపేతం
- మెటియర్, స్కాల్ప్ క్షిపణులు వాయుసేనకు గేమ్‌చేంజర్
- యూరోపియన్ క్షిపణి తయారీ సంస్థ ఎంబీడీఎల్ వెల్లడి
- 8న పారిస్‌లో తొలి రాఫెల్‌ను స్వీకరించనున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్



**పారిస్, అక్టోబర్ 6:** ఫ్రాన్స్ నుంచి భారత్ తొలి రాఫెల్ యుద్ధ విమానాన్ని అందుకోనున్న నేపథ్యంలో యూరోపియన్ క్షిపణి తయారీ సంస్థ ఎంబీడీఎల్ స్పందించింది. అత్యాధునిక మెటియర్, స్కాల్ప్ క్షిపణులతో కూడిన రాఫెల్ యుద్ధ విమానం చేరికతో భారత వైమానిక సామర్థ్యానికి తిరుగుండదని తెలిపింది. రూ.59,000 కోట్ల వ్యయంతో 36 రాఫెల్ విమానాల కొనుగోలుకు ఫ్రాన్స్‌కు చెందిన దసాల్ట్ ఏవియేషన్‌తో భారత్ ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆయుధ ప్యాకేజీ కింద ఎంబీడీఎల్‌కు చెందిన మెటియర్ (గగనతలం నుంచి గగనతలంపైకి ప్రయోగించగల క్షిపణి), స్కాల్ప్ క్రూయిజ్ క్షిపణులు కూడా రానున్నాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మంగళవారం పారిస్‌లోని ఎయిర్‌బేస్ నుంచి తొలి రాఫెల్ యుద్ధ విమానాన్ని స్వీకరించనున్నారు. 'రాఫెల్ చేరికతో భారత్‌కు ఇంతకుముందు లేని సామర్థ్యాలు దక్కుతాయి. స్కాల్ప్, మెటియర్ క్షిపణులు భారత వాయుసేనకు గేమ్ చేంజర్‌గా నిలువనున్నాయి' అని ఎంబీడీఎల్ భారత అధిపతి లోయిక్ పీడెవచే తెలిపారు. 'అధునాతన ఆయుధ ప్యాకేజీతో కూడిన రాఫెల్.. అద్భుతమైన విమానం. ఈ ప్రాజెక్ట్‌లో భాగమైనందుకు మాకు సంతోషంగా ఉంది' అని ఆయన పేర్కొన్నారు. 'ప్రపంచంలో దృశ్య పరిధిని మించిన క్షిపణుల్లో అత్యుత్తమమైనదిగా మెటియర్‌కు పేరుంది. ఇక స్కాల్ప్ క్షిపణి డీప్ స్ట్రైక్ వెపన్. ఈ రెండు క్షిపణులతో కూడిన రాఫెల్‌తో భారత్‌కు ఈ ప్రాంతంలో తిరుగులేని గగనతల ఆధిపత్యం దక్కుతుంది' అని ఆయన తెలిపారు.

**భారత అవసరాల మేరకు మార్పులు..**

గగనతలం నుంచి గగనతలంపైకి ప్రయోగించగల అధునాతన క్షిపణి అయిన మెటియర్ అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ పనిచేయగలదు. ఫాస్ట్ జెట్స్ నుంచి మానవ రహిత వైమానిక వాహనాలు, క్రూయిజ్ క్షిపణుల వరకు భిన్న లక్ష్యాలను ఇది ఛేదించగలదు. ఇక స్కాల్ప్ అనేది డీప్‌స్ట్రైక్ మిస్సైల్. స్థిరమైన లక్ష్యాలపైకి ముందస్తు పథకం ప్రకారం చేసే దాడుల కోసం దీన్ని రూపొందించారు. బ్రిటన్ రాయల్ ఎయిర్‌ఫోర్స్, ఫ్రెంచ్ ఎయిర్‌ఫోర్స్ వీటిని వినియోగిస్తున్నాయి. గల్ఫ్ యుద్ధంలో ఈ క్షిపణిని వినియోగించారు. రాఫెల్ యుద్ధ విమానాలతో వాయుసేన పోరాట సామర్థ్యం పెరుగుతుందని ఐఏఎఫ్ నూతన అధిపతి రాకేశ్ కుమార్ సింగ్ బదౌరియా ఇదివరకే పేర్కొన్నారు. క్షిపణి వ్యవస్థలతో పాటు భారత్ అవసరాల మేరకు పలు ప్రత్యేక మార్పులతో రాఫెల్ రూపుదిద్దుకుంది. రాడార్ వార్నింగ్ రిసీవర్లు, లో బాండ్ జామర్లు, ఫ్లైట్ డేటా రికార్డింగ్, ఇన్‌ఫ్రారెడ్ సెర్చ్, ట్రాకింగ్ సిస్టమ్ వంటి అదనపు హంగులతో రాఫెల్‌ను డిజైన్ చేశారు. త్రివిధ దళాలతో భవిష్యత్ ప్రాజెక్టుల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని, భారత్‌కు అత్యున్నత సాంకేతికతలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని లోయిక్ పేర్కొన్నారు. 'భారత్ మాకు వ్యూహాత్మక భాగస్వామి. భారత అవసరాలకు తగిన సాంకేతిక పరిజ్ఞానం మాకుంది. భారత నౌకాదళానికి చెందిన జలాంతర్గాములు, యుద్ధనౌకల ప్రాజెక్టుల కోసం ఎంతో ఆసక్తిగా ఉన్నాం' అని చెప్పారు. ఐదు దశాబ్దాలుగా భారత్‌కు ఎంబీడీఎల్ వివిధ రకాల క్షిపణులను అందజేస్తున్నది.

### రేపు పారిస్‌లో రాజ్‌నాథ్ ఆయుధ పూజ!



రాఫెల్ తొలి యుద్ధ విమానాన్ని స్వీకరించేందుకు మూడు రోజుల పర్యటన నిమిత్తం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పారిస్‌కు వెళ్లనున్నారు. రాఫెల్‌ను స్వీకరించే ముందు దసరా పర్వదినం సందర్భంగా మంగళవారం ఆయన ఆయుధ పూజ నిర్వహించనున్నారు. మునుపటి ప్రభుత్వంలో కేంద్ర హోంమంత్రిగా ఉన్న సమయంలోనూ ఆయన ఆయుధ పూజ నిర్వహించేవారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. రాఫెల్‌ను స్వీకరించిన అనంతరం రాజ్‌నాథ్ ఆ యుద్ధ విమానంలో విహరించనున్నారు. అయితే తొలి విడుతలో అందజేసే నాలుగు విమానాలు వచ్చే ఏడాది మేలోనే భారత్‌కు చేరుతాయని అధికారులు తెలిపారు. ఇరు దేశాల మధ్య రక్షణ సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు ఫ్రాన్స్ ఉన్నతాధికారులతో రాజ్‌నాథ్ భేటీ కానున్నారు.



శ్రీనగర్‌లోని తన నివాసంలో ఎన్సీ నేతలను కలిసిన అనంతరం అభివాదం చేస్తున్న ఫరూఖ్

## ఫరూక్‌ను కలిసిన ఎన్సీ బృందం

జమ్ముకశ్మీర్‌లో తాజా పరిస్థితులపై చర్చ

**శ్రీనగర్, అక్టోబర్ 6:** గత రెండు నెలలుగా గృహ నిర్బంధంలో ఉన్న నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) అధినేత ఫరూక్ అబ్దుల్లాను ఆయన పార్టీ నేతలు ఆదివారం కలుసుకున్నారు. ఎన్సీ జమ్ము అధ్యక్షుడు దేవేందర్ సింగ్ రాణా నేతృత్వంలో 15మంది సీనియర్ నాయకులు ఫరూక్ నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యి.. జమ్ముకశ్మీర్‌లో తాజా పరిస్థితులు, త్వరలో జరుగనున్న స్థానిక ఎన్నికలపై చర్చించారు. 'ఎలాంటి రాజకీయ కార్యాచరణ మొదలు కావాలన్నా.. ముందుగా మా పార్టీ నాయకులు విడుదల కావాలి' అని రాణా మీడియాకు తెలిపారు. అంతకుముందు ఎన్సీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లాతోనూ పార్టీ ప్రతినిధి బృందం సమావేశమైంది. ఆర్టికల్ 370 రద్దు నేపథ్యంలో ఆగస్ట్ 4వ తేదీ నుంచి నేషనల్ కాన్ఫరెన్స్ నేతలు ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లాతోపాటు పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీలను ప్రభుత్వం గృహ నిర్బంధంలో ఉంచిన సంగతి తెలిసిందే. గవర్నర్ సత్యపాల్ మాలిక్ వద్ద ప్రత్యేక అనుమతి తీసుకుని ఎన్సీ నేతలు ఫరూక్, ఒమర్ అబ్దుల్లాలను కలిశారు. మరోవైపు, పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీని కలుసుకోవడానికి ఆ పార్టీకి చెందిన బృందానికి అనుమతి లభించింది. వీరు ఎప్పుడు కలుసుకునేది ఖరారు కాలేదు.

## 14 ఏండ్లలో ఆరు హత్యలు

- ఆస్తి కోసం కుటుంబ సభ్యులను కడతేర్చిన మహిళ
- వరుస మరణాల మిస్టరీని ఛేదించిన కేరళ పోలీసులు



**కోజికోడ్:** ఆస్తి కోసం ఓ మహిళ దారుణానికి పాల్పడింది. ఎవరికీ అనుమానం రాకుండా 14 ఏండ్లలో ఆరుగురు కుటుంబ సభ్యులను కడతేర్చింది. కేరళలోని కోజికోడ్‌లోని ఓ సంపన్న కాథలిక్ కుటుంబానికి చెందిన పెద్దావిడ అన్నమ్మ థామస్ (57) 2002లో ఒక్క సారిగా కుప్పకూలి చనిపోయింది. ఆరేండ్ల తర్వాత ఆమె భర్త టామ్ థామస్ (66) గుండెపోటుతో మరణించారు. 2011లో ఆ వృద్ధ దంపతుల కుమారుడు రాయ్ థామస్ (40) తండ్రి మాదిరిగానే చనిపోయారు. 2014లో అన్నమ్మ సోదరుడు మాథ్యూస్ మంజడియేల్ (67).. 2016లో ఆ కుటుంబ బంధువైన సిలీ అనే మహిళ రెండేండ్ల పాప ఆల్ఫిన్.. కొన్ని నెలల్లోనే సిలీ (27) కూడా మృతి చెందారు. ఆ కుటుంబంలో మిగిలిన రాయ్ థామస్ భార్య జాలీ, చివరగా చనిపోయిన సిలీ భర్త షాజు రెండో వివాహం చేసుకున్నారు. ఆ ఆస్తి అంతా తమదేనని ప్రకటించుకున్నారు. దీంతో అమెరికాలో ఉన్న టామ్ చిన్న కుమారుడు మోజో ఆస్తి బదలాయింపుపై అభ్యంతరం వ్యక్తం చేయడంతోపాటు కుటుంబ సభ్యుల వరుస మరణాలపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన క్రైంబ్రాంచ్ పోలీసులు బాధితులంతా సైనైడ్ కారణంగా చనిపోయినట్లు తేల్చారు. దీంతో పోలీసులు జాలీతోపాటు షాజును విచారించారు. ఇద్దరూ పొంతనలేని సమాధానాలు చెప్పడం.. ఫోన్‌లో వారిద్దరు సంభాషించిన కాల్‌డేటాను పరిశీలించడంతో అసలు గుట్టురట్టయ్యింది. ఆస్తి కోసమే జాలీ ఇంతపని చేసినట్లు పోలీసు దర్యాప్తులో బయటపడింది.


## తల్లి ఆగ్రహం.. బిడ్డకు శాపం

తిండి తినట్లేదని కూతురిని కొట్టి చంపిన తల్లి! ■ కేరళలో విషాద ఘటన

**కొల్లం(కేరళ):** తినడం లేదన్న కోపంతో నాలుగేండ్ల కూతురుని ఓ తల్లి చావబాదింది. దీంతో ఆ చిన్నారి మరణించింది. ఈ ఘటన కేరళలోని కొల్లంలో ఆదివారం చోటుచేసుకున్నది. నిందితురాలు ఓ స్థానిక దవాఖానలో నర్సుగా పని చేస్తున్నది. చనిపోయిన చిన్నారి ఒంటిపై గాయాలున్నట్టు పోలీసులు పేర్కొన్నారు. పాప తల్లే ఈ దెబ్బలకు కారణమా అన్న కోణంలో విచారణ జరుపుతున్నామని, మృతురాలి తండ్రిని కూడా ప్రశ్నిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ఉగ్రవాదుల ఏరివేత ముమ్మరం

- కశ్మీర్‌లోని గందేర్‌బల్ అడవిని జల్లెడ పడుతున్న బలగాలు
- హెలికాప్టర్ల ద్వారా అడవిలోకి వెళ్తున్న కమాండోలు



**జమ్ము, అక్టోబర్ 6:** మధ్య కశ్మీర్‌లోని గందేర్‌బల్ జిల్లా గంగాబల్ అటవీ ప్రాంతంలో నక్కిన ఉగ్రవాదులను ఏరివేసేందుకు సైన్యం పది రోజులుగా పెద్ద ఎత్తున కూంబింగ్ ఆపరేషన్ చేపడుతున్నది. ఆ పర్వత ప్రాంతానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో విమానాల ద్వారా కమాండోలను జారవిడుస్తున్నది. బందిపొరా జిల్లాలోని గురెజ్ ప్రాంతంలో నియంత్రణ రేఖ దాటి భారత్‌లోకి చొరబడిన ఉగ్రవాదులు ఈ అటవీ మార్గం గుండా దక్షిణ కశ్మీర్‌లోని త్రాల్ పట్టణంలోకి చొరబడే ప్రమాదం ఉన్న నేపథ్యంలో జవాన్లు అడవిని మొత్తం జల్లెడ పడుతున్నారు. సెప్టెంబర్ 27న రాత్రి 9 గంటల సమయంలో ఉగ్రవాదులను గుర్తించిన సైన్యం వెంటనే అప్రమత్తమై ప్రత్యేక ఆపరేషన్‌ను చేపట్టింది. ఇప్పటివరకు ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు గందేర్‌బల్ ఎస్ఎస్పీ ఖలీల్ పోశ్వాల్ తెలిపారు. 2014 తర్వాత జిల్లాలో ఎన్‌కౌంటర్ చోటుచేసుకోవడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు అనంతరం కశ్మీర్ లోయలో చేపట్టిన అతిపెద్ద యాంటీ మిలిటరీ ఆపరేషన్లలో ఇదొకటని అధికారులు చెప్తున్నారు.

**చాలా ఏండ్ల తర్వాత ఈ మార్గం ద్వారా..**

గంగాబల్ అనేది గురెజ్, గందేర్‌బల్ జిల్లాల మధ్య ఉన్న పర్వత ప్రాంతం. చాలా ఏండ్ల తర్వాత ఉగ్రవాదులు మళ్లీ ఈ సంప్రదాయ మార్గాన్ని వినియోగిస్తున్నారని పోలీసులు అనుమానిస్తున్నారు. గురెజ్ నుంచి గంగాబల్‌కు చేరుకునేందుకు మూడు నుంచి నాలుగు రోజులు పడుతుందని ఎస్ఎస్పీ పోశ్వాల్ తెలిపారు. కశ్మీర్ శివారు ప్రాంతాలకు ఈ అటవీ మార్గం గుండా వెళ్లొచ్చని, సుమారు ఏడు గంటల్లో త్రాల్ పట్టణాన్ని చేరొచ్చని వివరించారు. త్రాల్ పట్టణం చాలా ఏండ్లుగా ఉగ్రవాదులకు ప్రధాన స్థావరంగా ఉంది. ఎన్‌కౌంటర్‌లో హతమైన హిజ్బుల్ ముజాహిదీన్ కమాండర్ బుర్హాన్ వనీ స్వస్థలం కూడా ఇదే. సెప్టెంబర్ 30న నారానాగ్ గ్రామానికి చెందిన 15 మంది యువకులను సైన్యం, పోలీసులు ఎన్‌కౌంటర్ స్థలానికి తీసుకెళ్లారని, వారి ద్వారా ఇద్దరు ఉగ్రవాదుల మృతదేహాలను సమీపంలోని శ్మశానానికి తరలించి పూడ్చిపెట్టారని ఆ గ్రామస్తులు వివరించారు. అయితే చనిపోయిన ఉగ్రవాదుల్లో ఒకరు తమ కుమారుడని ఉత్తర కశ్మీర్‌లోని సోపోర్ ప్రాంతానికి చెందిన ఒక కుటుంబం పేర్కొనడం పోలీసులను విస్మయపరిచింది. కశ్మీర్‌లో ఫోన్, ఇంటర్నెట్ సేవలు నిలిపివేసినప్పటికీ ఉగ్రవాదుల మృతి వార్త వారికి ఎలా తెలిసిందని వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఫేస్‌బుక్ పోస్ట్ ద్వారా విషయాన్ని తెలుసుకున్న వారి బంధువు ఈ సమాచారాన్ని ఆ కుటుంబానికి తెలియజేశారని పోలీసులు చెప్పారు. మరోవైపు, ఉత్తర కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో జైషే మహ్మద్ ఉగ్రవాదిని అరెస్ట్ చేసినట్లు ఓ పోలీస్ అధికారి తెలిపారు.

### పూంచ్‌లో పాక్ కాల్పులు

కాల్పుల విరమణ ఒప్పందానికి పాక్ మళ్లీ తూట్లు పొడిచింది. ఆదివారం జమ్ముకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో నియంత్రణ రేఖ వెంబడి కాల్పులకు తెగబడింది. అయితే భారత సైన్యం దీనికి దీటుగా బదులిచ్చింది. కాల్పుల ఉల్లంఘనల ద్వారా భారత్‌లోకి చొరబాట్లను పెంచేందుకు పాక్ ప్రయత్నిస్తున్నదని జమ్ముకశ్మీర్ డీజీపీ దిల్‌బాగ్ సింగ్ తెలిపారు.పాక్ కుట్రలను సైన్యం ధీటుగా తిప్పికొడుతున్నదని చెప్పారు.

ఇస్రో శాస్త్రవేత్తగా నమ్మించి..

## యువతితో రెండో పెండ్లి

భర్త మోసాన్ని కనిపెట్టి పోలీసులకు ఫిర్యాదు చేసిన భార్య

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** ఇస్రో శాస్త్రవేత్తగా నమ్మించి ఓ యువతిని రెండో పెండ్లి చేసుకున్నాడో వ్యక్తి. అయితే అతడి మోసాన్ని కనిపెట్టిన భార్య దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఢిల్లీకి సమీపంలోని రేవారి ప్రాంతానికి చెందిన జితేందర్ తాను ఇస్రో శాస్త్రవేత్తనంటూ ఢిల్లీకి చెందిన పీహెచ్‌డీ విద్యార్థిని, ఆమె తల్లిదండ్రులను నమ్మించాడు. ఐఐటీ ఖరగ్‌పూర్ నుంచి ఎంటెక్ చేశానని, ఇస్రోకు ముందు డీఆర్డీవోలో పనిచేసినట్లు తప్పుడు ధ్రువపత్రాలను వారికి చూపించాడు. రేవారిలోని తన తల్లిదండ్రులను కూడా వారికి పరిచయం చేశాడు. దీంతో జితేందర్‌తో ఆ యువతి పెండ్లి జరిగింది. మేలో నాసాలో ఆస్ట్రోనాట్‌గా శిక్షణ పొందేందుకు అమెరికా వెళ్తున్నట్లు అతడు చెప్పడంతో యువతి తండ్రి కారులో ఎయిర్‌పోర్టులో దించారు. కొన్ని నెలల తర్వాత అమెరికా నుంచి తిరిగి వచ్చానని, విధుల కోసం బెంగళూరుకు వెళ్తున్నట్లు తన భార్యతో చెప్పాడు. అయితే జితేందర్ వినియోగిస్తున్న నెట్‌ఫ్లిక్స్ ద్వారా అతడు గుర్గావ్‌లో ఉంటున్నట్లు ఆమె గుర్తించింది. అక్కడికి వెళ్లి అతడ్ని నిలదీయడంతో తాను నిరుద్యోగినని, వివాహితుడినని చెప్పాడు. తాను అమెరికా కానీ బెంగళూరు వెళ్లలేదని, గుర్గావ్‌లోనే ఉన్నట్లు ఒప్పుకున్నాడు. దీంతో మోసపోయినట్లు గ్రహించిన ఆమె తన భర్తపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. కాగా అతడిపై రేవారిలో వరకట్న కేసు ఉన్నదని, మొదటి భార్య నుంచి విడాకుల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఫిర్యాదు నాటి నుంచి జితేందర్, అతడి తల్లిదండ్రులు కనిపించడంలేదన్నారు.

## రువాండాలో 19 మంది ఉగ్రవాదుల హతం!

**కిగాలీ, అక్టోబర్ 6:** రువాండాలో 19 మంది ఉగ్రవాదులను భద్రతాబలగాలు మట్టుబెట్టాయని పోలీసులు తెలిపారు. శుక్రవారం రాత్రి దేశంలో ప్రసిద్ధి చెందిన గొరిల్లా అభయారణ్య పరిధిలోని వోల్కానోస్ నేషనల్ పార్క్ సమీపాన ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన కాల్పుల్లో 19 మంది మరణించగా, ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం నాటి ఉగ్రదాడిలో ఎనిమిది మంది మరణించగా, 18 మందికి గాయాలయ్యాయి.

## యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఆరుగురు మృతి

**ఝాన్సీ(యూపీ), అక్టోబర్ 6:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని తోడి ఫతేపూర్ పట్టణంలో ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. ట్రక్కు, టెంపో ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్టు పోలీసులు తెలిపారు. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారని, క్షతగాత్రులను సమీప దవాఖానకు తరలించి చికిత్స అందించినట్టు పేర్కొన్నారు. దుర్ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

## మరపు

**తెలిసిన దారిని మరిసి**
తెలియక నడిసితె హాయి
వలసిన మురిపాల నొదిలి
నడిసి పోవ కలల కదిలి

నింగి నీటి మబ్బు వోలె
పొంగె ఏటి కొప్పు వోలె

బరువుల నొదిలించుకొనె
మరుగు నెరిగి సాగవోయి

తీరంలొ పడవ బరువు
పయనంలొ నడక సులువు
చలనంలోనున్న ఏరు
శిలలనైన కరుగజేయు

పంచుకున్న పరువాలు
పయనానికి సంకెళ్లు
నిమిరె నీలి పవనాలు

నీ నడకకు వయనాలు

దివ్వె ఆరలేదనుకుని
తోవ రేయి నడవాలె
బాట మట్టి రేణువులె
పాటకు దరువెయ్యాలె

నిలకడలేని గెలుపులు
ఊసుల చివురుకు చీడలు
కాసెసెట్టు వంగినట్టు
ఉంటె పదం తలుపుదట్టు

సిరులు వనగూడె వేళ
లేమియె నీ జపమాల
మెప్పుల తిరనాల కన్న
ఒంటరి గమనమె మిన్న

మెరుపులాంటి పదములకు
మరుపనేది ఒక వరం
కలల పలవరింత వోలె
కవిత గొంతునొలకాలె

**– గోరటి వెంకన్న**



కవిత్వంలో సౌందర్య వర్ణణలు ఆక్షేపణకు గురవుతున్న సందర్భం ఇది. సామాజిక ఘర్షణ కలిగి ఉన్నదే ఉత్తమ కవిత్వమని తీర్మానించే పరిస్థితులున్నాయి. ఈ నేపథ్యంలో కవి సిద్ధార్థ రాసిన ఈ వాక్యాలు జీవితంలోని అన్ని పార్శ్వాలను కవిత్వం స్పృశించినపుడు అది సంపూర్ణమౌతుందన్న సత్యాన్ని ఆవిష్కరిస్తాయి.

# ‘ఒక’లో అనేకత్వమే కవిత్వం

**సిద్ధార్థ** కవిత్వం జీవితంలోని మల్టిప్లిసిటీని ప్రతిబింబిస్తుంది. అందుకే ఇతని కవిత్వంలో కాషాయమయమైన రాజకీయాలు, సానిటరీ ప్యాడ్ల మీద పన్నులు వేసే రాజ్యం పట్ల ధిక్కారం; గాయాల గేయాలతో రాజ్యానికి ఉరితాళ్లు పేనటం; విప్లవాన్ని స్వప్నించే తూనీగలు; నేలను లాక్కెళ్ళి నేలమీద పడేసే పసిపాప పాదాలు దృశ్యమానమవుతాయి. ‘పూలను మొక్కలకే ఉంచవా, నేను అమ్మ వద్దే ఉన్నట్టు’ అని అభ్యర్థించే పసిహృదయాలు; చీర మడతల్లో వెయ్యో అరవెయ్యో దాచిపెట్టే అమ్మలు; నోటుపై గాంధీబొమ్మ బదులు నాన్న బొమ్మ ఉండాలనేంతగా ప్రేమించబడే నాన్నలు; error 404 page not found లాంటి అత్యాధునిక పరిభాషలో పలికే వీడ్కోలు గీతాలు; మాట్లాడే సీతాకోకలు; ప్రేమలో ప్రతీదీ ప్రాణం పోసుకుంటుందన్న ఎరుకా లాంటి భిన్న జీవన పార్శ్వాలు అద్భుతంగా పలికాయి.

వస్తు విస్తృతి సిద్ధార్థ కవిత్వానికి గొప్పబలం. చంద్రికల నుంచి ఉరికొయ్యల దాకా ఇతని కవిత్వం విస్తరించి ఉన్నది. యువకవుల్లో ఇది అరుదుగా కనిపించే లక్షణం. మంచి కవి నుంచి గొప్ప కవిని వేరు చేసేది ఈ లక్షణమే.

ఇతని వ్యక్తీకరణ పరిధి చాలా విశాలమైనది. **రాత్రికి పెరుగన్నంలోకి చందమామను నంజిపెట్టేది** అని అమ్మగురించి ఎంత సౌకుమార్యంగా వర్ణిస్తాడో.., **పురుషాంగాలకు కత్తులు/మొలిచినపుడే మీ జాతి అంతరించింది** అంటూ పసిపిల్లలపై అత్యాచారాలు చేయటం పట్ల తీవ్రంగా ఆక్షేపణ చేయగలడు. నేడు మనుషులను మనుషులుగా కాక సమూహాలుగా మాత్రమే గుర్తించుకొంటున్న కాలం. సిద్ధార్థ కవిత్వం మనుషులను ప్రేమించటంలోని సౌందర్యాన్ని పట్టిచూపుతుంది. ఇది మానవ సంబంధాలను వ్యక్తీకరించే అంశం. మానవ సంబంధాల కవిత్వం కాలం ఉన్నంత వరకూ నిలిచి ఉంటుంది.

**‘ఎవరైనా జ్ఞాపకం వస్తే**
**ఒక దీపాన్ని వెలిగించి**
**చుట్టూతా చేతులను ఉంచండి**
**స్పర్శతడి సజీవంగా ఉన్న**
**మీ చర్మాలకు అతుక్కుపోతారు//**
**మీరో పూలవనాన్ని నిర్మించుకోండి**
**ఆప్తుల మాటలన్నీ**
**అత్తరులో మునిగిన తూనీగలై**
**తచ్చాడుతాయి..’** (జ్ఞాపకమొస్తే) లాంటి ఆర్ద్రత నిండిన వాక్యాలతో మనుషులు ప్రేమైక జీవులను, ఇచ్చిపుచ్చుకోవటంలోనే జీవత పు అత్తరు పరిమళాలు ఉంటాయని చెపుతాడు సిద్ధార్థ.

కవిత్వంలో సౌందర్య వర్ణణలు ఆక్షేపణకు గురవుతున్న సందర్భమిది. సామాజిక ఘర్షణ కలిగి ఉన్నదే ఉత్తమ కవిత్వమని తీర్మానించే పరిస్థితులున్నాయి. ఈ నేపథ్యంలో రాసిన ఈ వాక్యాలు జీవితంలోని అన్ని పార్శ్వాలను కవిత్వం స్పృశించినపుడు అది సంపూర్ణమౌతుందన్న సత్యాన్ని ఆవిష్కరిస్తాయి.

**‘ఒక రోజు ఎలా వస్తుందో తెలుసా**
**నీ అరచేతుల మీద సీతాకోక చిలుకలు వాలినట్లు**
**నల్లటి చెరువులో చంద్రుడు బంతిపువ్వై ఈదుతున్నట్టూ**
**ఒకపూట తన హంసపాదాలతో వెతుకుతుంది నిన్ను**
**పాల మీద మీగడ కట్టుకున్నట్టు భలే నవ్వుతావప్పుడు మెత్తగా**
**నీ నోరు 32 నక్షత్రాల ఆకాశం మరి..’** (ఎలా వస్తుందో తెల్సా) వాక్యాలలో.. చంద్రుడిని నల్లటి చెరువులో బంతిపువ్వుగా పోల్చటం గొప్ప ఊహ. నోరారా నవ్వటాన్ని 32 నక్షత్రాల ఆకాశం అనటం బహుశా ఏ పూర్వకవీ చేయని ప్రయోగం. మనల్ని, మనజీవితాల్ని ఒక్కోసారి ఉక్కిరిబిక్కిరి చేసి, నిలువనీయని జీవన సౌందర్యపు అనుభూతులు ఇవన్నీ.

‘మనిషి ఒక అద్భుతం’ అనే కవితలో ఒక అద్భుతాన్ని చూపిస్తాడు సిద్ధార్థ. మానవ జన్మ ఉత్తమమైనదని ప్రవచన కారులు చెప్పొచ్చు. వాటి అర్థాలు వేరు, వాటి ఉద్దేశాలు వేరు. మనిషి ఎందుకు అద్భుతమయ్యాడో ఒక కవిగా ఇలా అంటాడు సిద్ధార్థ.

**‘నువ్వు ఊహించు**
**బతకటం ఎంత అద్భుతం//**
**ఎండకి గొంతెండిన పావురం**
**దాహాన్ని గ్రహించగలవు**
**కిటికీ చివర**
**రెండు దోసిళ్ల నీటిని పూయగలవు**

**అవన్నీ కాదు గానీ**
**ఓ పొడిగుండెని నువ్వు కనిపెట్టలేవా?**
**దానిని తడిచేసే మాయ నీలో ఇంక లేదా?**
**మనిషివి కదా**
**తడి చేయటం నీ లక్షణం**
**ఇప్పుడు చెప్పు మనిషెంత అద్భుతం..’** (మనిషి ఒక అద్భుతం) ఏ వాక్యమూ వాచ్యం కాదు. ప్రతీ వాక్యమూ ధ్వన్యాత్మకమే.

పిల్లలంటే సిద్ధార్థకు ప్రేమ. పసిపాపల ప్రస్తావన అనేక కవితల్లో వస్తుంది. వచ్చినచోటల్లా అల్చిప్పలో కృత్రిమ ముత్యాన్ని పెట్టినట్లు కాక సహజంగా అమరిపోవటం కవి ప్రతిభ.

**‘దాచుకున్న బొమ్మకు స్నానం చేయించినట్టు**
**నేల బుగ్గపై పసిపిల్ల ముగ్గురాసింది**
**ఆకాశం ఆశపడి నీళ్ల ముద్దు పెట్టింది**
**ఒక నాన్న చెంపలు తడిచిపోయాయి..’** (ఐదు రెక్కలు) కూతురు వేసిన ముగ్గు వానకు కొట్టుకుపోతే నాన్న ఏడ్చాడట. ఎంత ఉదాత్త ఊహ. ఇక్కడ వానకు కూడా పాపంటే ఇష్టమేనని ఎంత గడుసుగా అంటున్నాడీ కవి.

**‘పూలమొక్కను**
**నన్నుగా పరిగణించి**
**కొద్దిగా నీళ్ళను ఇవ్వండి**
**మీ పిల్లల అలంకరణకు**
**కొన్ని పూలను ఇస్తాను..’** (error 404) ఇదొక వీడ్కోలు గీతం.

నా కోసం వెతక్కండి అంటున్నాడు కవి. ఇక్కడ ‘నేను’లో ఉన్నది జీవన పరాజితుడో, రాజ్యం మాయం చేసిన అమరుడో ఎవరైనా కావొచ్చు. ఈ సందర్భానికి పిల్లల అలంకరణ ప్రస్తావనలో కవి ప్రేమే కనిపిస్తుంది.

**‘పక్కింటి పసిపిల్ల జ్వరం వాసన**
**పక్కింటి పూలతోటను రాతిరెవరో ఖాళీ చేశారట మరి..’** (పసిపిల్లకు జ్వరమొచ్చింది) వాక్యంలో కవి ఆడుకొనే పసి పిల్లలను పూలతోటగా వర్ణించటం ఒక రమణీయ ప్రతిపాదన.

Our kid కవిత ఒక బీభత్స రసప్రధాన మోదాంత మహాకావ్యం. విద్యారంగంలో కార్పొరేట్ సంస్కృతి తెచ్చిన విషాదాన్ని అక్షరీకరిస్తుంది. ఈ కవితలో వివిధ ఇంగ్లీషు వాక్యాలు వాడటం కూడా చెబుతున్న వస్తువుకు బలం చేకూర్చటానికే.

‘Every school is a corporate prostitute
Do you know how much I do for you
Really no one loves me except this bus driver..
**సంజయ్ రిమెంబెర్ ఇట్/ ఇఫ్ యు గెట్ ఎ బెటర్ ర్యాంక్,**
**డాడ్ విల్ బై ఎ ప్లే స్టేషన్ ఫర్ యు..’** లాంటి వాక్యాలు నేటి విద్యావ్యవస్థలో పిల్లలు గురవుతున్న హింస తాలూకు బీభత్సాన్ని కళ్లకు కడుతాయి.

ఒంటికి వెన్న పూసుకున్న పాపాయి ఒక మెత్తని రహస్యమట, దూదిచేతులు చాచి ఇక ఎత్తుకోమని అడుగుతాయట, ఒక పాప భూజాల గూటిలోకి దప్పిక పిచ్చుకలా చేరుతుందట. ఆ కవిత చివర్లో ఇలా ముగిసి మనల్ని రకరకాల ఆలోచనల్లోకి నెట్టేస్తుంది.

**‘బావి చుట్టూ చేరి**
**లోపలి చంద్రుణ్ణి చూపిస్తూ**
**వాళ్ళకోసమే రాలాడని**
**అబద్ధం చెప్పండి..’** అంటూ పిల్లల ప్రపంచాన్ని ఆవిష్కరిస్తాడు.

సిద్ధార్థ కవిత్వంలో సౌందర్యం ఎంత తేటగా పలుకుతుందో సమకాలీన రాజకీయాల పట్ల ఆవేదన, కోపం కూడా అంతే నిజాయితీగా పలుకుతాయి.

**‘రాజ్యమిపుడు**
**ఆవులా ఉంది, కాషాయంలా ఉంది**
**పోలీసు బూటు కాలంత బలంగా ఉంది**
**రంగురంగుల గూండాల చేతిలాఠీలాను ఉంది**
**మొన్నటివరకూ నాకో అనుమానం ఉండేది**
**ఇప్పుడు నివృత్తి అయింది**
**తూటాలదిప్పుడు కాషాయపు రంగే..’** (ప్రశ్న అనుకొని) గౌరీలంకేష్ హత్యపై రాసిన ఈ కవిత నేటి మత రాజకీయాలను స్పష్టపరుస్తుంది.

**‘చివరగా అన్నీ దాటుకుని**
**ఓ చిన్నారి తూనీగ**
**సూర్యుని నెత్తిమీద వాలుతుంది**
**అప్పుడు నీకూ అనిపిస్తుంది**
**విప్లవం ప్రకృతి ధర్మమని..’** (విప్లవ ప్రకృతి ధర్మం). ఎన్‌కౌంటర్ల పేరిట ఎంతమందిని చంపినా అంతిమంగా విప్లవమే జయిస్తుందని, ఎందుకంటే విప్లవం అనేది ప్రకృతి ధర్మమని అంటాడు.

ఆధునిక జీవన సారాంశాన్ని కవిత్వం చేయటం సిద్ధార్థ కవిత్వ లక్షణం. గొప్ప పద చిత్రాలను అలవోకగా సృష్టించగలిగే ప్రతిభ కలిగినవాడు సిద్ధార్థ. జీవితంలోని బహుళత్వాన్ని అర్థం చేసుకున్నవాడు. జీవితం పట్ల తనకున్న నిర్దిష్టమైన ఆలోచనలను సౌందర్యాత్మకంగాను, శక్తివంతంగానూ కవిత్వంలోకి ఒంపగలిగిన నేర్పు కలిగినవాడు కవి సిద్ధార్థ.

**– బొల్లోజు బాబా**

**(కవి సిద్ధార్థ కవిత్వ సంపుటి ‘ఒక..’కు ‘రొట్టమాకురేవు’ అవార్డు వచ్చిన సందర్భంగా..)**

### రొట్టమాకు రేవు కవిత్వ అవార్డు-2019 ప్రదానోత్సవ సభ

‘రొట్టమాకు రేవు’ కవిత్వ అవార్డు 2019 ప్రదానోత్సవ సభ 2019 అక్టోబర్ 12న సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రం, దొడ్డి కొమరయ్య హాలులో జరుగుతుంది. ప్రసేన్ అధ్యక్షతన సభలో కె.శ్రీనివాస్, కె.శివారెడ్డి, దేవిప్రియ, జూలూరు గౌరీశంకర్ పాల్గొంటారు. అవార్డు పుస్తకాలపై జి.లక్ష్మీ నరసయ్య ప్రసంగిస్తారు. రొట్టమాకు రేవు అవార్డు గ్రహీతలు కృష్ణుడు, సిద్ధార్థ కట్టా, ఊర్మిళ హాజరవుతారు. ఈ సందర్భంగా యాకూబ్ ఐదవ కవితా సంపుటి ‘తీగల చింత’ ఆవిష్కరణ ఉంటుంది. 2017 సంవత్సరానికి జాతీయ అవార్డు పొందిన కార్టూనిస్టు నర్సింకు సత్కారం ఉంటుంది.

**– శిలాలోహిత, కవి యాకూబ్**

## నది

నది...
జల ప్రవాహ హోరు వినిపిస్తున్నది
పరుగులాటలతో నది
నా వైపు చూస్తున్నది!

బతుకు తొలినాళ్ల నుంచీ
నదే నా జీవనధార
అదే నాకు స్నేహధార..

స్నేహహస్తం సాచినట్లనిపించే
ఆ నది ఘోష పిలుపే
నన్ను నిత్య సంఘర్షణశీలిని చేసింది
ఆ నదీ ప్రవాహదారులే
వెలుగుదారులు చూపాయి
ఇసుక తిన్నెలు ఆటలు నేర్పాయి

అక్కడ ఆడుకున్న ఇసుక పిట్టగూళ్లు
నేను కట్టుకున్న ఆశల సౌధాలకు ఆదర్శాలు
ఆ ఇసుక తిన్నెల్లో దోబూచులాడుకున్న
మా స్నేహాలే
నదీ ప్రవాహంలో సమకూర్చుకున్న
గులకరాళ్ల సోయగాలు
నేటి కలల సరాగాలు
నేనిప్పుడు ఆ నదిని
నాలో విలీనం చేసుకున్నా
పొంగే కవిత్వంలా..
అలుపెరుగని పోరాటంలా..

**– డాక్టర్ భూపతి రమేష్**
**94404 44949**

## ప్రకటన

### బాల సాహిత్య చరిత్ర

**తెలంగాణ** బాలసాహిత్య చరిత్ర సర్వస్వం రూపొందించాలని మానేరు రచయితల సంఘం నిర్ణయించింది. దీనికోసం తొలినాళ్లనుంచీ నేటి దాకా బాలసాహిత్యంలో కృషిచేసిన వారందరి సమాచారం, వారి రచనలతో ‘బాలసాహిత్య సర్వస్వం’ తేవటానికి అందరి సహకారాన్ని కోరుతున్నాం. బాలసాహితీకారులు తమ రచనలతో పాటు, వారి ఫోటో, పూర్తి సమాచారాన్ని పంపించగలరని మనవి. అలాగే దివంగతులైన బాల సాహితీకారుల సమాచారాన్ని కూడా తెలిసినవారు పంపించి సహకరించాలని విజ్ఞప్తి. చిరునామా: గరిపల్లి అశోక్, 404, ఏఎల్ఆర్ రెసిడెన్సీ, సిద్ధార్థ స్కూల్ పక్కన, శ్రీనివాసనగర్, సిద్దిపేట-505 301. ఫోన్: 9848770345.

**- గరిపల్లి అశోక్, ఎలగొండ రవి**

### నవలా స్రవంతి

నెలనెలా నవలా స్రవంతిలో భాగంగా 2019 అక్టోబర్ 11న సాయంత్రం 6 గంటలకు రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాలులో ఆచార్య బిరుదురాజు రామరాజు ‘తెలుగు వీరుడు’పై డాక్టర్ సాగి కమలాకర శర్మ ప్రసంగిస్తారు. సభకు నందిని సిధారెడ్డి అధ్యక్షత వహిస్తారు. అందరికీ ఆహ్వానం.

**- డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి**
**తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి**

### రచనలకు ఆహ్వానం

సృజన సాహితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్న శివేగారి దేవమ్మ స్మారక జాతీయ పురస్కారం-2019కి గాను నవల, కథ, కవితా, వ్యాస సంపుటాలను ఆహ్వానిస్తున్నాం. పుస్తకాలను 2019 డిసెంబర్ 31లోపు పంపించాలి. చిరునామా : శివేగారి చిన్ని కృష్ణ, కాలువపల్లి, ఇంటినెం: 1-76, ఎంపీ కోటూరు, పలమనేరు మండలం, చిత్తూరు జిల్లా-517408, ఏపీ. సెల్: 63003 18230.

**- శివేగారి చిన్నికృష్ణ, పలమనేరు**

### ఆవిష్కరణ సభ

‘**తథాగతుని అడుగుజాడలు**’ ఆవిష్కరణ సభ 2019 అక్టోబర్ 13న సాయంత్రం 6 గంటలకు, హైదరాబాద్ రవీంద్రభారతి కన్ఫరెన్స్ హాలులో జరుగుతుంది. డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి అధ్యక్షతన జరుగు సభలో గౌరవ అతిథిగా తాషి చోడుప్ బాంతేజి, వక్తగా వకుళాభరణం రామకృష్ణ హాజరవుతారు. రచయితలు రాణీశర్మ ఈమని, ఉణుదుర్తి సుధాకర్ హాజరవుతారు.

**- హైదరాబాద్ బుక్ ట్రస్ట్**
**భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం**

### కవి సమ్మేళనం

ప్రపంచ శాంతిపై కవి సమ్మేళనం 2019 అక్టోబర్ 12న విజయవాడలోని బందరురోడ్డులో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జరుగుతుంది. ఈ సందర్భంగానే పర్యావరణ పరిరక్షణ అంశంపై కవి సమ్మేళనం ఉంటుంది. కవిత 30-35 లైన్లకు మించకుండా ఉండాలి. ఉత్తమ కవితలకు బహుమతులుంటాయి. ఆసక్తి గలవారు తమ పేర్లను 9246415150, 8332903156 నెంబర్లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవచ్చు.

**- కలిమి శ్రీ, అధ్యక్షులు, మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ**

### బాలసాహిత్య పురస్కారాలు

2017, 18లలో వెలువడిన బాలసాహిత్య సంపుటాలను ఆహ్వానిస్తున్నాం. వివిధ ప్రక్రియల్లో కృషిచేసిన వారు తమ రచనలను ఐదు సంపుటాలను పంపించాల్సిందిగా మనవి. రచనలు 2019 అక్టోబర్ 25లోపు అందేలా పంపించాలి. చిరునామా: డాక్టర్ చింతోజు బ్రహ్మయ్య మెమోరియల్ పీపుల్స్ హాస్పిటల్, మెయిన్ రోడ్, ముస్తాబాద్-505404, రాజన్న సిరిసిల్ల జిల్లా. సెల్: 9440220774.

# జెండాకాడి ‘బతుకు పాఠం’

**బడిలో** పిల్లలకు సర్కారు పాఠాలు బోధించడానికి ఉపాధ్యాయుడు చాలు. బతుకు గురించి, దాన్ని ఉన్నతీకరించే పరిపుష్ట చైతన్యాన్ని, పరిపక్వ హృదయ వైశాల్యాన్ని, పరిపూర్ణ మేధోబలాన్ని విద్యార్థులకే కాదు సమాజం నేలలో ఇంకించడానికి కవైన ఉపాధ్యాయుడో, ఉపాధ్యాయుడైన కవో చాలు. **‘నా అక్షరాల లక్ష్యం /వివక్ష రహిత ప్రజాపక్షం/నా అక్షరాల గురి అపరిమిత పరిధి..’** అన్న కవి సిద్దెంకి యాదగిరి అయితే మరీ మేలు. పాఠాలతో పాటు గుణపాఠాలను, బతుకు ఇరుకులలో కాంతి మొలకలతో పాటు ఆదర్శ జీవితం అయ్యేటందుకు చాక్‌పీస్‌ను, శిరసొంచని కలాన్ని పట్టి బైలెల్లిండు కాబట్టి.

‘కవిత్వానికి మట్టి పరిమళం తోడయినట్లే, భాషా పరిమళం అదికూడా విస్మరించబడిన అట్టడుగు కులాల నోటిభాష మిళితమైతే, ఇంకనూ అణగారిన వెతల, మూల్గుల స్వరాలలోంచి భాస్వరంలా కణకణలాడే ధిక్కారం పుటం పెట్టబడిన కవిత్వ నమూనా’ ఈ కవి అనడానికి సందేహపడాల్సిన అంశాలేవీ లేవు. తన రెండవ పుస్తకం ‘బతుకు పాఠం’ ఇందుకు ఉదాహరణగా నిలుస్తది.

55 కవితల పాఠాల సారాంశం, బోధనాసారం అవలోకిస్తే తెలంగాణోద్యమం, వృత్తి కేంద్రకం, దళిత జీవితం, స్వీయ కౌటుంబం, పాప్‌స్టార్ మైకేల్-హక్కుల యోధ బాలగోపాల్ ఇట్లా సుస్పష్టంగా, స్ఫూర్తిమంతంగా దర్శనమౌతుంది.

కొందరు కవులు కొన్ని కొలమానాల్లో ఇమిడిపోవడం ప్రత్యేకతగా, నిబద్ధతా లక్షణంగా చూస్తే, ఈ కవికి కూడా అందులో స్థానమీయొచ్చు. అదనంగా ఈ కవి సాధన తన ఇంటిభాష, తన కుల పునాదుల విచికిత్స. ఆత్మతో సంభాషణ జరుపుతున్నట్లు ఒక మౌఖిక (జానపద) సంప్రదాయ బాణిలో సంలీనపరుచడం గమనించవచ్చు.

కవిత్వం అల్లాటప్పా కాదు, ఆషామాషీ కానే కాదు, ఎప్పుడూ నిప్పుల సుడిగుండం మీద నడకే. తిరిగే మత్స్యాన్ని పళ్లెంల చూస్తూ, భేదించే అర్జునుడిలా ప్రతిక్షణం అప్రమత్తతే. నిరంతరం కవి స్పృహ రాపాడవలసిందే.

జెండా కాడికి రాంద్రి అంటున్నప్పుడు.. **‘పల్లెతనాన్ని పోగొట్టుకున్న జాగల/దేవులాడి నిలవెట్టేటందుకు..’** అన్న ఆరాటం నిలువనీయదీ కవిని. చిన్నప్పటి పల్లెల ఏమేమి సహజాతంగా ఉండేవో చెప్తూ.. **‘ఛాతీ మీద పగుల గొట్టిన బండల, గొంతు వంచిన సలాక’**ల సాహసాలను ఆర్ద్రంగా చెబుతడు.

**‘మానవత, భావుకత**
**మా వస్తు శిల్పాలు**
**జీవితపు విలువలే**
**మా అలంకారాలు..’**

మ.ర.సం.సంస్థాగత గీతంలో రాసుకొన్నట్లుగా, పాడుకొన్నట్లుగా ఈ కవి ఆ కట్టుబాట్లకే కట్టుబడి ఉన్నడు. తాత, అయ్య తన చిన్నతనం అనుభవాన్నే జాంబవ గ్యానంగ గానం చేస్తున్నడు.**‘లందగోలెంల మురిగిన తోలు, తీరుతీరు చెప్పుల దేశవాళి పరిశ్రమ’** అంటూ.. **‘పనితనం యిగురం అద్దితే/సెప్పు సప్పుడు కిర్రు మంటది.’** పని విలువకు అలంకారం జతపరుస్తున్నడు. **‘మాయదారి ప్రపంచ మార్కెట్ల/ జాంబవగ్యానం/సోయిదప్పి సొట్టపోతూ అంబాడుతుంది..’** మూలం విధ్వంసమైనందుకు వగస్తున్నడు.**‘లోకం తొడిగే చెప్పులకు/ఆముదం అద్దితే శోకం లేకుం డా.. మరో రకమైతది..’** కవి న్యాయాగ్రహాన్ని మర్మగర్భంగా సూచిస్తున్నడు. కవిత నిడివికి సంబంధం లేకుండా అర్థోక్తి లోనో, అస్పష్టంగానో, సత్యదూరంగానో ముగింపు చెప్పడీ కవి. సమాజాన్ని వేలుపట్టుకొని చీకట్లోంచి వెలుగులోకి నడిపించే గురుతర బాధ్యత మోస్తున్నడు.

నిచ్చెన మెట్ల కుల సంస్కృతి అభిజాడ్యాన్ని అభిశంసన చేయకుండా ఈ కవి ఉండలేడు. ఊరి మునలవ్వ సాపెన తీర్గ కులగర్వం కవిత నడుస్తుంటది. **‘నిందలు మోపినోడు బొంద మొయ్య’, ‘అంటరానితనం అంటగట్టినోని తీగె/గుంటుకు లేకుంట గాను’, ‘గుండంల మునగనియ్యని గండం’**ల ఎదుర్కొనే అతారెగా సాపెన శిల్పం ఎంచుకున్నడు.

ఇదే వరుసలో ‘చదువుతున్నం’ కవితలో **‘జంబూ ద్వీప పరిపాలక వారసులం/ జాంబవులం/ అనాగరిక మనాది మనువా/నీ జాతకం చదువుతున్నం..’** అని హెచ్చరిక చేస్తున్నడు. యుద్ధంలో వెన్నుచూపని లక్షణం యోధునికుండటం, పెన్నువిరుగని, వాక్యం చెరగని లక్షణం కవికుండటం అవశ్యం.

తెలంగాణోద్యమానికి తనవంతు అక్షరధార ధారవోసిన ఈ కవి కవితలు సింహభాగంగా ఈ పుస్తకంలో కన్పిస్తయి.**‘తూట్లు పడ్డ పొక్కల ఉస్మానియా పొద్దు పొడుస్తది, మాది మాకు మీది మీకు, వాల్లకు పక్కా అయితే ఏకాభిప్రాయం/బే పక్కా అయితే దోఖాభిప్రాయం, సీమాంధ్ర మబ్బుచాటు వెన్నెలా/మసకబారి దాగిపో...’, శోధించు హైద్రాబాద్ అంతా బోధిస్తది..’** అంటూ రెప్పవాల్చని ఉద్యమానికి పదం, పాదం కలిపిండు. ఆనక ‘గెలిచిన కల’ను బహు చక్కగ నిర్మించుకోవాలే అని తాపత్రయపడుతున్నడు.

కవిత్వంలో నూతనాభివ్యక్తి, శిల్ప రమణీయకం ఇలా కొన్నింటిని ప్రదర్శించినంత మాత్రాన పాఠకుడు సంతృప్తి చెందడు. వస్తువైవిధ్యాన్ని కూడా ఆశిస్తడు. యాదగిరికి ఈ రహస్యం తెలుసు కనక మీదు మిక్కిలి ప్రజలతో నిత్యం అనుసంధానమయ్యే వస్తువులనే కవిత్వంగా మలిచిండు.

బడి పిల్లాడిని **‘సుద్దముక్కతో మెదడు బల్లపై రాసి/ బుద్ధికి తేవాలనుకుంటాను’, వాడు శిథిల సందిగ్ధత నుంచి శిరసెత్తి/కర్తవ్యాన్ని కౌగలించుకున్నట్లు’** చూస్తే మురిసిపోతడీ కవి. స్మరించదగిన, ప్రేరణాత్మక అసాంజే, మైకేల్ జాక్సన్, బాలగోపాల్, అబూజ్ మడ్‌లపై దీటైన కవితలూ ఉన్నయి.

అంబేద్కర్ అధ్యయనశీలతను, బుద్ధుని ఆచరణా దక్షతను వామపక్ష భావజాలంతో సమ్మిళిత పరుచుకొని తనకంటూ ఉన్న రచనా సంవిధానాన్ని సమాజ అవసరాల మేరకు కొనసాగిస్తూ వస్తున్నడు. దాదాపు దశాబ్దంన్నర కాలం నుంచి సాహిత్య వ్యాసంగంలో కార్యకర్తృత్వంతో పాటు వ్యాసం, కథ ప్రక్రియలను కూడా చేపట్టి దళిత బహుజన కవి స్థానాన్ని స్థిరపరుచుకుంటున్నడు.

ఈ పుస్తకంలో.. **‘మానవ వనంలో అలజడి దర్శించడం తెలుసు. ఒత్తిడిని తట్టుకొని, అవమానాల్ని గెలవగల స్థిర సంకల్పం తెలుసు’** అన్న ప్రశంసా మాటలు ప్రముఖ కవి నందిని సిధారెడ్డి గారివి. **‘నవతరం తెలంగాణ కవుల్లో నావికుడు కావాలని’** ఆకాంక్షను ప్రకటిస్తూ, కవితో జోడెడ్ల స్నేహంగా అభివర్ణించుకున్న ఆత్మ గౌరవ మాటలు ఓయూ కళాకారుడు దరువు ఎల్లన్నవి కవి నడకను ఉద్వేగపరిచేవే. అవ్వకొంగుతో బతుకు దిద్దుకొంటున్నడు, అసహజపు సమాజం బతుకును సరిదిద్దడానికి అవ్వ కొంగు నీడలోనే అక్షరాలను దూస్తున్నడు గురి ఉన్న సిద్దెంకి యాదగిరి.

**– దాసరాజు రామారావు**



**అంబేద్కర్ అధ్యయనశీలతను, బుద్ధుని ఆచరణాదక్షతను వామపక్ష భావజాలంతో సమ్మిళిత పరుచుకొని తనకంటూ ఉన్న రచనా సంవిధానాన్ని సమాజ అవసరాల మేరకు కొనసాగిస్తూ వస్తున్నడు. దాదాపు దశాబ్దంన్నర కాలం నుంచి సాహిత్య వ్యాసంగంలో కార్యకర్తృత్వంతో పాటు వ్యాసం, కథ ప్రక్రియలను కూడా చేపట్టి దళిత బహుజన కవి స్థానాన్ని స్థిరపరుచుకుంటున్నడు సిద్దెంకి యాదగిరి**

## ఉద్వేగాల ఊయల

**జీవితంలోని ఎత్తు పల్లాలను వేలాడేసినట్టు**
మెట్రో ఉద్వేగాల ఊయలై
కొన్ని నవ్వులను కొన్ని కోరచూపుల్ని
కొన్ని ఆశలను కొన్ని ఒంటరి వేదనలను
మోస్తూనే ఉంటుంది
గమ్యాలను చేర్చుతూనే ఉంటుంది...

నీటిమీద నడకలా
అందరూ రహస్యదారులను
ప్రాక్టీస్ చేస్తుంటారు
నిశ్శబ్ద తరంగంలా నగరం
చుట్టుముడుతుంటుంది
చొచ్చుకొచ్చే వేణునాదంలా
చైతన్యాన్ని చుట్టచుడుతుందో యువకెరటం...

ఆరాటాలన్నీ ఇంకిపోగా
పోరాటాల ఆయుధాలను పైన దాచిన
ఓ పెద్దాయన జ్ఞాపకాలను
బుడగలుగా వదులుతున్నాడు
బువ్వ కోసం పాకే పిల్లాడైపోయాడు...

భావనలు చేతనలు యాతనలను
వనాల గుహల్లో దాచేయగా
యంత్రాల్లాంటి మనుషుల్లో
మనసింకా మనిషిలానే ఉంది
పొద్దున్నే పలికే పిట్టను
కళ్ళలో దాచుకుంది
గాలిపాటను తన కుహరాల్లో నింపుకుంది...

పహారాకాసే ప్రపంచం కునికిపాట్లు పడుతోంది
కొల్లగొట్టే మనుషుల కోరలు పీకేదెవరంటూ
కూనిరాగాల సాయంత్రం కులుకుతోంది
మాంద్యం... గ్లోబల్ మేండొలీన్ తీగలు
సవరిస్తుంటే
చిగిగిన ఆశలను కుదుతున్న యువత
రాలేపూల పరిమళాన్ని పీల్చటం మానలేదు
యంత్రాలను నియంత్రించాలన్న
ఉబలాటమూ ఆగలేదు
ఊపిరితీసే దారిద్ర్యాన్ని ఉరేయాలనే
ఉత్సాహమూ ఆగలేదు
అవును ఉద్వేగాల ఊయలై
చకచకా సాగుతోంది మెట్రో

**– సి.యస్.రాంబాబు, 94904 01005**

## కొత్త పుస్తకాలు

### బీసీల ఆశాజ్యోతి బి.పి.మండల్

**సామాజికంగా** వివక్ష, అణిచివేతలు, వివక్షలకు గురవుతున్న బీసీలకు విద్య, ఉద్యోగ రంగాల్లోనే కాదు, చట్టసభల్లోనూ రిజర్వేషన్లు ఉండాలని ప్రతిపాదించిన సామాజిక ఉద్యమకారుడు బీపీ మండల్. ఆయన రూపొందించిన మండల్ కమిషన్ నివేదిక దేశీయంగా ఎన్నో సామాజిక ఉద్యమాలకు పురుడుపోసింది. సామాజిక చైతన్యానికి బాటలు వేసింది..


**రచన:బి.ఎస్.రాములు, వెల: రూ. 40, ప్రతులకు: విశాల సాహిత్య అకాడమీ, 201 సులేఖ గోల్డెన్ టవర్స్, 2-2-186/53/5, ఆర్.కె.నగర్, బాగ్అంబర్‌పేట, హైదరాబాద్-13.**



### ఉత్తమ ప్రజా సంబంధాలు-మీడియా వ్యూహం

**ప్రజా సంబంధాల** భీష్మాచార్యుడిగా ప్రసిద్ధిచెందిన వారు సి.వి.నరసింహారెడ్డి. దశాబ్దాలుగా ఈ రంగంలో సాగిస్తున్న కృషి, అధ్యయనాలు మేళవించి సమగ్రంగా తీర్చిదిద్దిన పుస్తకం. ఈ పుస్తకం ప్రజాసంబంధాల వృత్తి నిపుణులకు కరదీపికగా నిలుస్తుంది.

**రచన:డాక్టర్ సి.వి.నరసింహారెడ్డి, వెల: రూ. 250, ప్రతులకు:డైరెక్టర్, ప్రచురణల విభాగం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, లలితకళా క్షేత్రం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్-4.**




Printed and Published by Damodar Rao Divakonda, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: Katta Shekar Reddy. Ph: +91 878 2283899, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.



epaper.ntnews.com

# కరుణించు గౌరమ్మ


**న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రవ్యాప్తంగా దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో అమ్మవార్లను రోజుకో రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఎనిమిదో రోజైన ఆదివారం వరంగల్‌లోని శ్రీభద్రకాళి అమ్మవారిని దుర్గామాతగా అలంకరించారు. అలంపూర్ జోగుళాంబదేవి, నిర్మల్ జిల్లా బాసర సరస్వతీ, వేములవాడ అమ్మవారు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం దేవస్థానంలో పార్వతి, మహాసరస్వతి అమ్మవార్లు మహాగౌరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భద్రాచలం ఆలయంలోని లక్ష్మీతాయారు అమ్మవారు వీరలక్ష్మి అలంకరణలో పూజలు అందుకున్నారు.



దుర్గామాత అలంకరణలో వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారు



వీరలక్ష్మి అలంకారంలో భద్రాచలం లక్ష్మీతాయారు






మహాగౌరి అలంకారంలో కాళేశ్వరం పార్వతిదేవి, అలంపూర్ జోగుళాంబ, బాసర సరస్వతీదేవి, వేములవాడ రాజన్న ఆలయంలోని అమ్మవారు



# కనిపించని సమ్మె ప్రభావం

## రెండోరోజు యథావిధిగా తిరిగిన బస్సులు

- ఫలించిన ప్రభుత్వ ప్రత్యామ్నాయ చర్యలు
- బస్సు డిపోల వద్ద పోలీసుల బందోబస్తు
- ఆర్టీసీ, అద్దె, ఇతర ప్రైవేటు బస్సుల ద్వారా ప్రయాణికుల తరలింపు

**న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె ప్రభావం అంతగా కనిపించలేదు. రెండోరోజైన ఆదివారం కూడా బస్సులు యథావిధిగా నడిచాయి. ఆర్టీసీ, పోలీస్, రవాణాశాఖ అధికారులు సమన్వయంతో చేపట్టిన ప్రత్యామ్నాయ చర్యలు ఫలించాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపోల వద్ద పెద్దసంఖ్యలో పోలీసులు మోహరించారు. తాత్కాలిక పద్ధతిలో తీసుకున్న డ్రైవర్లు, కండక్టర్ల ద్వారా బస్సులను అన్ని రూట్లలో నడిపించారు. బతుకమ్మ, దసరా పండుగ నేపథ్యంలో ప్రయాణికుల తాకిడికి అనుగుణంగా ఆర్టీసీ, అద్దె, ఇతర ప్రైవేటు వాహనాలు ఏర్పాటుచేసి వారిని గమ్యస్థానాలకు చేరవేశారు. పోలీస్, రవాణా, ఆర్టీసీ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు ఆయా జిల్లాల కలెక్టర్లు, కమిషనర్, ఎస్పీలకు అవసరమైన సూచనలిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**వరంగల్ రీజియన్‌లో..**

వరంగల్ రీజియన్‌లో 546 బస్సులు నడిచాయి. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని తొమ్మిది డిపోల్లో 318 మంది డ్రైవర్లను, 546 మంది కండక్టర్లను తీసుకున్నారు. మహబూబాబాద్‌జిల్లాలో 162 బస్సులు ఉండగా.. ఆదివారం 109 బస్సులు నడిచాయి. మహబూబాబాద్ డిపో లో 74 బస్సులు ఉండగా 49 బస్సులు, తొర్రూరు డిపోలో 88 బస్సులు ఉండగా 60 బస్సులు వివిధ రూట్లలో నడిచాయి. మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా 110 మంది డ్రైవర్లను 110 మంది కండక్టర్లను తాత్కాలికంగా తీసుకున్నారు.

**కరీంనగర్ రీజియన్‌లో..**

కరీంనగర్ రీజియన్‌లోని కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాల్లో 203 అద్దె బస్సులు నడిచాయి. 301 ఆర్టీసీ బస్సులు సేవలందించాయి. 47 స్కూల్ బస్సులు, 26 కాంట్రాక్టు క్యారియర్ సర్వీసులు నడిచినట్లు ఆర్‌ఎం పి జీవన్‌ప్రసాద్ తెలిపారు. ఆర్టీసీ బస్సులను నడిపేందుకు 301 మంది డ్రైవర్లు, మరో 301 మంది కండక్టర్లను తాత్కాలికంగా తీసుకున్నట్టు పేర్కొన్నారు.

**ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో..**

నల్లగొండ జిల్లాలోని నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, నార్కట్‌పల్లి డిపోల నుంచి 258 బస్సులను అధికారులు నడిపించారు. ఆదివారం 70 నుంచి 80 వేల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేశారు. సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట డిపోలో 111 బస్సులకుగాను 110, కోదాడ డిపోలో 91 బస్సులకుగాను 66 బస్సులు నడిచాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 73 బస్సులను నడిపారు. యాదగిరిగుట్ట డిపో పరిధిలో 45 ఆర్టీసీ బస్సులు, 15 అద్దె బస్సులు, 8 ప్రైవేట్ స్కూల్ బస్సులు తిరిగాయి. మెదక్ జిల్లాలో 61 బస్సులు నడిచాయి. మెదక్ డిపో నుంచి 25 ఆర్టీసీ బస్సులతోపాటు 36 అద్దె బస్సులు వివిధ రూట్లలలో నడిచాయి.

✦ వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్, తాండూరు, పరిగి డిపోల నుంచి 142 బస్సుల ద్వారా ప్రయాణికులకు చేరవేశారు. బస్సుల వెంబడి ఇద్దరు పోలీస్ బందోబస్తును పంపించారు. మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా 54 ఆర్టీసీ బస్సులు, 32 హైర్ బస్సులను అధికారులు నడిపించారు. 60 మంది తాత్కాలిక డ్రైవర్లు, 75 మంది కండక్టర్లు 15,000 మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేశారు. వనపర్తి జిల్లాలో 83 బస్సులను నడిపారు. 24 అద్దె బస్సులు, 51 ప్రభుత్వ బస్సులు, 8 పాఠశాలల బస్సులు తిరిగాయి.

✦ నిజామాబాద్ జిల్లాలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డిపోల పరిధిలో 423 బస్సులు నడిచాయి. శనివారం అధికారులు 328 బస్సులు తిప్పగా.. ఆదివారం మరో 100 బస్సులను అదనంగా నడిపించారు. ఇందులో 151 ఆర్టీసీ బస్సులు, 126 హైర్, 20 విద్యాసంస్థలు, 35 ప్రైవేటు ట్రావెల్స్, 90 మ్యాక్సీక్యాబ్‌లు ఉన్నాయి. 241 మంది డ్రైవర్లు, 241 మంది కండక్టర్లను అధికారులు నియమించారు.

✦ మంచిర్యాల జిల్లావ్యాప్తంగా 182 బస్సులు నడిచాయి. 200 మంది డ్రైవర్లు, 90 మంది కండక్టర్లను తాత్కాలికంగా నియమించారు. మహారాష్ట్రలోని సిరోంచ నుంచి చెన్నూర్ (30 కిలోమీటర్లు) వరకు మహారాష్ట్ర ఆర్టీసీ అధికారులు ఆదివారం ఒక బస్సు సర్వీసు నడిపారు. ఆసిఫాబాద్ డిపోలో 58 ఆర్టీసీ బస్సుల్లో 19 బస్సులు రోడ్డెక్కాయి. మరో 18 అద్దె బస్సులు యథావిధిగా ఆయా రూట్లలో నడిచాయి. 3000 మందికిపైగా ప్రయాణికులను తరలించారు. జోగుళాంబ గద్వాల జిల్లావ్యాప్తంగా 76 బస్సులు నడిచాయి. 56 ఆర్టీసీ, 16 హైర్, నాలుగు ప్రైవేటు బస్సులు సుమారు 5,500 మంది ప్రయాణికులు గమ్యాలకు చేరవేశాయి. నారాయణపేట జిల్లావ్యాప్తంగా 111 బస్సులు ఉండగా, 62 బస్సులు రోడ్డెక్కాయి.



ఆదివారం నల్లగొండ బస్టాండ్‌లో ప్లాట్‌ఫారాలపై ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసేందుకు సిద్ధంగా ఉన్న బస్సులు




హన్మకొండ బస్టాండ్‌లో ప్లాట్‌ఫారాలపై సిద్ధంగా ఉన్న బస్సులు



వనపర్తి బస్టాండ్‌లో బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు



మెదక్ బస్టాండ్‌లో బస్సెక్కిన ప్రయాణికులు



ఆదివారం వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని హారతి తీసుకుంటున్న మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ కూడా ఉన్నారు.

## అద్భుత ప్రగతిలో తెలంగాణ

ఆర్థికమంత్రి తన్నీరు హరీశ్‌రావు

**వరంగల్ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అద్భుతమైన ప్రగతి సాధిస్తున్నదని ఆర్థికమంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా పంటలు పండి రైతాంగం సుఖసంతోషాలతో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారిని హరీశ్‌రావు దర్శించుకున్నారు. రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు ఇంట్లో విశాఖ శారద ఉత్తర పీఠాధిపతి స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం దేశంలో అత్యద్భుతమైన ప్రగతిని సాధిస్తూ మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, ఎమ్మెల్యేలు వడితెల సతీశ్‌కుమార్, అరూరి రమేశ్, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, రాష్ట్ర వికలాంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కే వాసుదేవరెడ్డి, రాష్ట్ర రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, నాయకులు మార్నేని రవీందర్‌రావు, గుడిమళ్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



గజ్వేల్ అటవీ రేంజ్ పరిధిలో విస్తరణ చర్యలు బాగున్నాయని జార్ఖండ్‌కు చెందిన డెహ్రాడూన్ ఐఎఫ్‌ఎస్ ప్రొబేషనరీ అటవీ అధికారుల బృందం కితాబిచ్చింది. ఆదివారం 70 మంది సభ్యుల బృందం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పరిధిలోని సింగాయపల్లి, మైలారం, కోమటిబండ, సంగాపూర్ అటవీ ప్రాంతాలను సందర్శించి, వివిధ రకాల నాటిన మొక్కలను పరిశీలించింది. - గజ్వేల్, నమస్తే తెలంగాణ

## యువకుడి నిర్లక్ష్యపు కారు డ్రైవింగ్‌కు..
# దంపతులు బలి

- చిన్నారికి తీవ్ర గాయాలు
- హిమాయత్‌సాగర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**బండ్లగూడ:** అతివేగంతో నిర్లక్ష్యంగా కారు నడిపిన ఓ యువకుడు దంపతుల ప్రాణాలను బలిగొన్నాడు. మరో చిన్నారిని తీవ్ర గాయాలపాలు చేశాడు. రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హిమాయత్‌సాగర్ సర్వీస్‌రోడ్డుపై ఈ ఘోర ప్రమాదం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలానికి చెందిన చెన్నయ్య (38), పద్మమ్మ (32) దంపతులు వలస వచ్చి మొయినాబాద్‌లో నివాసముంటున్నారు. ఆదివారం తమ స్వగ్రామానికి బైక్‌పై చెన్నయ్య తన బావమరిది కూతురు మౌనికతో కలిసి బయలుదేరారు. మొయినాబాద్‌లోని డ్రీమ్‌వ్యాలీ రిసార్ట్స్‌కు వెళ్లేందుకు యాకత్‌పురాకు చెందిన అజీజ్ అనే యువకుడు బ్రీజా కారులో అతివేగంగా నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తూ.. తెలంగాణ పోలీస్ అకాడమీ వద్ద ఔటర్ రింగ్‌రోడ్డు సర్వీస్ రోడ్డుపై చెన్నయ్య ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో చెన్నయ్య, పద్మమ్మ అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. చిన్నారి మౌనిక తీవ్రంగా గాయపడింది. బైక్‌ను ఢీకొట్టిన కారు రోడ్డు పక్కనున్న కాల్వలోకి దూసుకెళ్లింది. అజీజ్ కూడా గాయపడ్డాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని బాలికను ఉస్మానియా దవాఖానకు తరలించారు. చెన్నయ్య దంపతుల మృతదేహాలను పోస్టుమార్టం కోసం తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


## కృష్ణలో స్వల్ప ఇన్‌ఫ్లోలు

సాగర్‌కు పూర్తిగా నిలిచిన వరద

**జోగుళాంబ గద్వాల జిల్లా ప్రతినిధి/నందికొండ/మహదేవపూర్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** కృష్ణాబేసిన్‌లోని ప్రాజెక్టులకు స్వల్ప ఇన్‌ఫ్లోలు కొనసాగుతున్నాయి. ఆదివారం సాయంత్రానికి జూరాలకు 34 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. ఎగువనున్న ఆల్మట్టి, నారాయణపుర ప్రాజెక్ట్‌లకు స్వల్పంగా వరద తగ్గింది. కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర డ్యాంకు వరద స్వల్పంగా కొనసాగుతున్నది. ఎగువన శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌కు ఇన్‌ఫ్లో పూర్తిగా నిలిచిపోయింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులుకాగా ఆదివారం సాయంత్రం 589.50 అడుగుల వద్ద 310.5510 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ప్రాజెక్టు ఎడమకాల్వకు నీటి విడుదలను నిలిపివేశారు. పులిచింతలకు 13 వేల క్యూసెక్కుల వరద వస్తుండగా అదేస్థాయిలో కిందికి వదులుతున్నారు. మరోవైపు గోదావరిలో వరద ప్రవాహం నిలకడగా కొనసాగుతున్నది. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు ప్రాణహిత నది ప్రవహిస్తూ గోదావరిలోకి చేరుతున్నది. దీంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని లక్ష్మీ (మేడిగడ్డ)బరాజ్‌లో 25 గేట్లను ఎత్తివేసి నీటిని కిందికి వదులుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 22 అడుగుల వద్ద నిలకడగా ఉన్నది. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు ఒక గేటు ద్వారా నీటికి దిగువకు వదులుతున్నారు.

## కానిస్టేబుల్ ఆత్మహత్య

సూర్యాపేట జిల్లా కల్లూరులో ఘటన



శ్రీధర్ (ఫైల్)

**నేరేడుచర్ల:** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరులో పోలీస్ కానిస్టేబుల్ వీరపునేని శ్రీధర్ (36) ఆదివారం ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు, మృతుడి కుటుంబసభ్యుల వివరాల ప్రకారం.. కల్లూరుకు చెందిన శ్రీధర్.. మహబూబ్‌నగర్‌లో ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా శ్రీధర్ ఇటీవల సెలవుపై ఇంటికొచ్చారు. శనివారం (ఈ నెల 5న) తన పెద్దకుమారుడికి అక్షరాభ్యాసం చేయించిన శ్రీధర్.. ఆదివారం చిన్న కుమారుడి అన్నప్రాసన కార్యక్రమం కోసం దగ్గరుండి ఏర్పాట్లుచేశారు. ఇంతలోనే శ్రీధర్‌ను కుటుంబసభ్యులు అప్పుల విషయమై మందలించడంతో మనస్తాపానికి గురై ఆదివారం తెల్లవారుజామున పొలం వద్దకు వెళ్లి పశువుల కొట్టంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడికి భార్య సాహితితోపాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. తండ్రి మురళి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు.

## చెరువులో పడి ఒకరు మృతి

- బతుకమ్మను నిమజ్జనం చేస్తుండగాఘటన

**చిగురుమామిడి :** బతుకమ్మను నిమజ్జనం చేస్తుండగా చెరువులో పడి ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన గోవింద బీరయ్య (40) గ్రామస్తులతో కలిసి బతుకమ్మను నిమజ్జనం చేసేందుకు గ్రామశివారులోని ఊర చెరువు వద్దకు వెళ్లాడు. నిమజ్జనం చేస్తుండగా నీటిలో మునిగి మృతిచెందాడు. గమనించిన స్థానికులు బీరయ్య మృతదేహాన్ని వెలికితీశారు. మృతుడికి భార్య కూతురు ఉంది.

## నేటినుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

**కరీంనగర్ స్పోర్ట్స్:** కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో సోమవారం నుంచి ఈ నెల 17 వరకు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరుగనున్నది. ఇందులో 46,734 మంది యువకులు పాల్గొననున్నారు. సోల్జర్ టెక్నికల్, సోల్జర్ క్లర్క్, స్టోర్ కీపర్ టెక్నికల్, సోల్జర్ నర్సింగ్ అసిస్టెంట్, సోల్జర్ ఫార్మా, సోల్జర్ జనరల్ డ్యూటీ, సోల్జర్ ట్రేడ్‌మన్ విభాగాల్లో ఉద్యోగాల నియామకాల కోసం ర్యాలీని నిర్వహిస్తున్నారు.

## హన్మకొండచౌరస్తాలో పూలషాపులు దహనం

**రెడ్డికాలనీ (వరంగల్):** హన్మకొండ చౌరస్తాలోని పూల దుకాణాలకు శనివారం అర్ధరాత్రి దాటాక గుర్తుతెలియని దుండగులు నిప్పంటించారు. ముఖానికి ముసుగు ధరించి పెట్రోల్‌తో సైకిల్ టైర్లు కాల్చి పూల దుకాణాలకు అంటించినట్టు సమాచారం. ఉదయం వేళ స్థానిక చిరువ్యాపారులు గమనించి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపకశాఖ సిబ్బంది మంటలు ఆర్పారు. అప్పటికే ఏడు పూల దుకాణాలు పూర్తిగా కాలిపోయాయి. బతుకమ్మ పండుగ సందర్భంగా విజయవాడ, రాజమండ్రి నుంచి తీసుకొచ్చిన పూలు కాలిపోవడంతో వ్యాపారులకు తీవ్ర నష్టం వాటిల్లింది. పక్కనే ఉన్న రెండు ఏటీఎంలు, షాపుల బోర్డులు సైతం కాలిపోయాయి. కాలిన పూల దుకాణాలను ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పరిశీలించారు. బాధితులను పరామర్శించి న్యాయం చేస్తానని హామీఇచ్చారు.

# పిడుగుల వాన

- ఏడు జిల్లాల్లో పడిన పిడుగులు
- ఆరుగురు మృతి.. పదుల సంఖ్యలో పశువులు బలి
- పొంగిపొర్లిన వాగులు.. జలమయమైన రోడ్లు
- అత్యధికంగా జగద్గిరిగుట్టలో 9.5 సెం.మీ. నమోదు



నిజామాబాద్ జిల్లా కోటార్మూర్‌లో జాతీయ రహదారిపై నిలిచిన వర్షపునీరు

**నమస్తే తెలంగాణ నెట్‌వర్క్:** ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. ఏడు జిల్లాల్లో పిడుగులు పడటంతో ఆరుగురు మరణించగా పదుల సంఖ్యలో పశువులు మృత్యువాత పడ్డాయి. అత్యధికంగా గ్రేటర్ హైదరాబాద్‌లోని జగద్గిరిగుట్టలో 9.5 సెం.మీ. వర్షపాతం నమోదైంది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరిలో ఆదివారం భారీ వర్షం కురిసింది. దాదాపు రెండు గంటలపాటు వర్షం పడింది. తుర్కపల్లిలో 7.4 సెం.మీ., భువనగిరి పట్టణంలో 6.9 సెం.మీ., వర్షపాతం రికార్డయింది. పాలమూరు జిల్లాలోని పలుచోట్ల ఆదివారం వర్షం కురిసింది. జిల్లా కేంద్రంలో 2 సెం.మీ. వర్షపాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం మల్కాపూర్, కోనాయిపల్లిలో ఈదురుగాలులకు చెట్లు నేలకొరిగాయి. పలు ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. అత్యధికంగా పెద్దశంకరంపేట మండలంలో 1.4 సెం.మీ.. జిల్లా సగటు 0.8 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఖమ్మం నగరంతోపాటు పలు మండలాల్లో ఆదివారం ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. నాలాలు పొంగిపొర్లాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంతోపాటు పాల్వంచలో భారీ వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా సుమారు 0.30 మి.మీ. వర్షపాతం నమోదైంది.

**పొంగుతున్న వాగులు..**

వికారాబాద్ జిల్లాలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. కోట్‌పల్లి, వికారాబాద్, ధారూర్, పరిగి, తాండూరు, మర్పల్లి మండలాల్లో వాగులు పొంగిపొర్లాయి. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో కుండపోత వర్షం కురిసింది. జగిత్యాల జిల్లా కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. పెద్దపల్లి జిల్లాలో భారీ వర్షం కురిసింది. మంచిర్యాల జిల్లాలో ఓ మోస్తరు వర్షం కురిసింది.


**గ్రేటర్ హైదరాబాద్‌ను ముంచెత్తిన వాన**

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** గ్రేటర్ హైదరాబాద్‌ను ఆదివారం వర్షం ముంచెత్తింది. భారీ వర్షానికి పలుచోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. సరూర్‌నగర్ ప్రాంతంలోని లింగోజిగూడ డివిజన్ డాక్టర్స్ కాలనీ రోడ్ నంబర్ 7బీలో ఓపెన్ నాలాలో పడిన మహిళను ఓ యువకుడు రక్షించాడు. కాగా సాయంత్రం కురిసిన భారీ వర్షానికి జిల్లెల్‌గూడ మిథిలానగర్‌లో ఓ మహిళ నీటి ప్రవాహంలో కొట్టుకుపోతుండగా స్థానికులు ఆమెను కాపాడారు.

**మరో రెండు రోజులు ఓ మోస్తరు వానలు**

**హైదరాబాద్, నమస్తేతెలంగాణ:** ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ మీదుగా ఉపరితల ద్రోణి ప్రభావం కారణంగా చాలా చోట్ల క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడి గత 24గంటలుగా విస్తారంగా వానలు కురుస్తున్నాయి. భూమికి 18 నుంచి 20 కి.మీ. ఎత్తులో దట్టంగా ఏర్పడిన క్యుములోనింబస్ మేఘాలు గర్జిస్తున్నాయి. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ, ఇంటీరియర్ కర్ణాటక మీదుగా కోస్తా కర్ణాటక వరకు సముద్రమట్టానికి 1.5 కి.మీ. ఎత్తు వద్ద ఉపరితల ద్రోణి కొనసాగుతున్నది. మరో ఇంటీరియర్ ఒడిశా ప్రాంతాల్లో సముద్రమట్టానికి 1.5 కి.మీ. ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నది. రాగల రెండు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు కురిసే అవకాశమున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి రాజారావు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురియవచ్చని పేర్కొన్నారు. మంగళవారం పలు చోట్ల భారీ వానలు కురిసే అవకాశమున్నదని సూచించారు.

## ఉరిమిన పిడుగులకు ఆరుగురి మృతి..



మహబూబాబాద్ జిల్లా మట్టెవాడ శివారు నేలవంచలో చనిపోయిన పశువులు

పిడుగుపాటుకు సిద్దిపేటలోని హనుమాన్‌నగర్‌కు చెందిన పస్తం శ్రీనివాస్ (34), వానరాశి బాల్‌రాజు (36) మరణించారు. తీవ్రంగా గాయపడిన సారయ్యను సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. విషయం తెలుసుకున్న ఆర్థిక మంత్రి టీ హరీశ్‌రావు బాధిత కుటుంబాలను పరామర్శించి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం తుమ్మలపల్లికి చెందిన తిరుమలరావు(22), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెంలో మహిళ, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలం ఖైరిగుడలో ఇంద్రుబాయి (55), వికారాబాద్ జిల్లా యాలాల మండలం రాస్నంలో పిడుగుపాటుకు మల్లప్ప మృతి చెందారు.

**పలుచోట్ల పశువులు..**

పిడుగుపడటంతో సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లిలో రెండు ఎడ్లు, ములుగు మండలం అల్లీనగర్‌లో ఆవు, గేదె మృత్యువాతపడ్డాయి. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మట్టెవాడ శివారులోని నేలవంచ అటవీ ప్రాంతంలో ఏడు పశువులు, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణ పరిధిలోని మామిడిపల్లిలో ఏడు పశువులు, వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట మండలం బురాన్‌పూర్‌లో పిడుగుపాటుకు రెండు గేదెలు మృత్యువాతపడ్డాయి.




పిల్లలు లేని దంపతుల కోసం

# ఉచిత సంతానలేమి

కన్సల్టేషన్ క్యాంప్ టెస్ట్ ట్యూబ్ బేబి పై

## ప్రస్తుతం మీ నగరంలో

### కరీంనగర్
**10 అక్టోబర్ 2019**

ఉచిత కన్సల్టేషన్‌కి మీరు సీటు బుక్ చేసుకోవడానికి దయచేసి IVF<space> HK కు SMS చేసి మరియు 56677కు పంపండి

### వనపర్తి
**12 అక్టోబర్ 2019**

ఉచిత కన్సల్టేషన్ కొరకు మీ సీట్ బుక్ చేయుటకు దయచేసి IVF<space> HW కు SMS చేసి మరియు 56677కు పంపండి

### నల్గొండ
**13 అక్టోబర్ 2019**

ఉచిత కన్సల్టేషన్ కొరకు మీ సీట్ బుక్ చేయుటకు దయచేసి IVF<space> HG కు SMS చేసి మరియు 56677కు పంపండి

### కన్సల్టేషన్ పొందదగిన వ్యక్తులు

**పురుషులు**
- తక్కువ వీర్యకణ సంఖ్య
- వీర్య కణాలు లేకపోవుట
- తక్కువ వీర్యకణ మోటిలిటీ
- తక్కువ నాణ్యత

**స్త్రీలు**
- మూసుకుపోయిన ఫాలోపియన్ నాళాలు
- అండం ఏర్పాటు సమస్య
- అసమగ్ర రుతుస్రావ చక్రం
- అండాల అకాల విడుదల

**అపాయింట్‌మెంట్ కోసం కాల్ చేయండి ✆ 7412077801/802**

అందుబాటులోని సేవలు: ● ఫెర్టిలిటీ చెకప్ ● IUI ● IVF ● ICSI ● లేజర్ హ్యాచింగ్ ● బ్లాస్టోసిస్ట్ ● ల్యాపరోస్కోపి ● హిస్టరోస్కోపి ● డోనర్ సేవలు

## ఇందిర IVF హాస్పిటల్ ప్రైవేట్ లిమిటెడ్

**దిల్‌సుఖ్‌నగర్ (హైదరాబాద్)** సుయోగ్ - PRK టవర్స్, ముసారాంభాగ్ మెట్రో స్టేషన్ ఎదురుగా, కరాచి బేకరి పైన, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్.

**బంజారా హిల్స్ (హైదరాబాద్)** మహేష్ బ్యాంక్ ఎదురుగా, రోడ్డు నెం.12, A' La లిబర్టీ హోటలు ప్రక్కన, బంజారాహిల్స్, హైదరాబాద్

**సికింద్రాబాద్ (తెలంగాణ)** భావన టవర్స్, CMR ఎక్స్‌క్లూజివ్ షాపింగ్ మాల్ పైన, సరోజినీ దేవి రోడ్డు, మంజు థియేటర్ సమీపంలో, సికింద్రాబాద్.

మీ విచారణలపై చర్చించుటకు మా సంతాన సాఫల్య నిపుణులను సంప్రదించండి. ఫోన్: ✆ 741 2077 802 (2 PM to 5 PM)

- 76 Centres PAN India
- Treatment protocol as per individual need
- Patient friendly treatment options

**Prenatal Sex Determination & Sex Selection is illegal and not done here.**

Disclaimer : The models used in the creative is just for illustration purpose only.

నమస్తే తెలంగాణ
ఆట
9
[ కరీంనగర్ ]
సోమవారం 7 అక్టోబర్ 2019
WWW.NTNEWS.COM

# సాగర సమీరం

## విశాఖపట్నంలో టీమ్‌ఇండియా విజయఢంకా

### తొలి టెస్టులో 203 పరుగులతో దక్షిణాఫ్రికా చిత్తు.. రాణించిన షమీ, జడేజా



షమీ (5/35)



**బ్యాట్స్‌మెన్ విజృంభణకు బౌలర్ల కృషి తోడవడంతో.. వైజాగ్‌లో భారత్ రెండో టెస్టు విజయాన్ని నమోదు చేసుకుంది. సఫారీల అసమాన పోరాటంతో ఒకదశలో ఈ మ్యాచ్‌లో ఫలితం రావడం కష్టమే అనిపించినా.. రెండో ఇన్నింగ్స్‌లో ధనాధన్ ఆటతో ప్రత్యర్థి ముందు కొండంత లక్ష్యాన్ని నిలిపిన టీమ్‌ఇండియా.. ఆనక బౌలింగ్‌లోనూ అదరగొట్టి సిరీస్‌లో శుభారంభం చేసింది. షమీ రివర్స్‌స్వింగ్‌తో ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేస్తే.. జడేజా ఒకే ఓవర్‌లో మూడు వికెట్లు పడగొట్టి సఫారీల నడ్డి విరిచాడు.**

**విశాఖపట్నం:** అచ్చొచ్చిన పిచ్‌పై భారత్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భళా అనిపించింది. మొదట బ్యాట్స్‌మెన్ దంచికొట్టి ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని నిర్దేశిస్తే.. ఆ తర్వాత బౌలర్లు బాధ్యతాయుతంగా బంతులేసి మ్యాచ్‌ను ఒడిసిపట్టారు. చివరి రోజు మహమ్మద్ షమీ (5/35), రవీంద్ర జడేజా (4/87) రాణించడంతో.. దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 191 పరుగులకు ఆలౌటైంది. ఫలితంగా సాగరతీరంలో భారత్ 203 పరుగుల తేడాతో జయభేరి మోగించి.. 3 టెస్టుల ఫ్రీడమ్ సిరీస్‌లో 1-0తో ముందంజలో నిలిచింది. దీంతో పాటు ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో టీమ్‌ఇండియా జైత్రయాత్ర కొనసాగించింది. ఇప్పటికే వెస్టిండీస్‌పై రెండు మ్యాచ్‌ల సిరీస్ నెగ్గి పట్టికలో అగ్రస్థానంలో ఉన్న భారత్.. ఈ విజయంతో 160 పాయింట్లు ఖాతాలో వేసుకొని టాప్‌ప్లేస్‌ను మరింతం పటిష్ఠం చేసుకుంది. ఆదివారం ఉదయం దక్షిణాఫ్రికా టాపార్డర్ నుంచి పెద్దగా ప్రతిఘటన ఎదురుకాకున్నా.. ఆఖర్లో పీట్ (56; 9 ఫోర్లు, 1 సిక్స్), ముత్తుస్వామి (49 నాటౌట్, 5 ఫోర్లు) పోరాటంతో భారత విజయం కాస్త ఆలస్యమైంది. రెండు ఇన్నింగ్స్‌ల్లో శతకాలు బాదిన రోహిత్ శర్మకు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'అవార్డు దక్కింది. ఇరుజట్ల మధ్య గురువారం పుణె వేదికగా రెండో టెస్టు ప్రారంభంకానుంది.

**శభాష్ షమీ..**

ఓవర్‌నైట్ స్కోరు 11/1తో చివరి రోజు ఆట కొనసాగించిన దక్షిణాఫ్రికా ఏ దశలోనూ ఆకట్టుకోలేకపోయింది. అశ్విన్ తొలి ఓవర్‌లోనే డిబ్రుయన్ (10)ను ఔట్‌చేసి భారత శిబిరంలో ఆనందం నింపాడు. ఆ వెంటనే బవుమా (0)ను వెనక్కి పంపిన షమీ ఆ సంతోషాన్ని రెట్టింపు చేశాడు. ఈ దశలో మార్క్‌రమ్ (39; 5 ఫోర్లు, 1 సిక్స్)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేసిన కెప్టెన్ డుప్లెసిస్ (13)ను కూడా షమీ పెవిలియన్ బాటపట్టించాడు. అంతసేపు ఆఫ్‌స్టంప్‌కు ఆవల బంతులేసిన షమీ.. రివర్స్ స్వింగ్‌తో సఫారీ సారథిని బోల్తా కొట్టించాడు. తర్వాతి ఓవర్‌లోనే డికాక్ (0)ను ఔట్ చేసిన షమీ ప్రొటీస్‌ను చావుదెబ్బ కొట్టాడు. ఈ ముగ్గురిని క్లీన్ బౌల్డ్ చేయడం.. షమీ రివర్స్‌స్వింగ్ రాబట్టిన తీరుకు నిదర్శనం.

**ఒకే ఓవర్‌లో 3 వికెట్లు..**

అప్పటికే ఓటమి అంచున నిలిచిన సఫారీలను జడేజా ఒకే ఓవర్‌లో 3 వికెట్లు పడగొట్టి మరింత కష్టాల్లోకి నెట్టాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా మొండిగా పోరాడుతున్న ఓపెనర్ మార్క్‌రమ్‌ను చక్కటి రిటర్న్ క్యాచ్ ద్వారా ఔట్ చేసిన జడ్డూ.. రెండు బంతుల విరామం అనంతరం వరుసగా ఫిలాండర్ (0), కేశవ్ మహరాజ్ (0)ను వెనక్కిపంపాడు. ప్రధాన బ్యాట్స్‌మెన్ అంతా వెనుదిరగడంతో దక్షిణాఫ్రికా 70/8తో పరాజయానికి చేరువైంది. ఇక సఫారీల ఇన్నింగ్స్ ముగిసేందుకు ఎంతోసేపు పట్టదనుకుంటే.. టెయిలెండర్లు అనూహ్యంగా పోరాడారు. టాపార్డర్ బ్యాట్స్‌మెన్ తడబడ్డ చోట పీట్, ముత్తుస్వామి మొండి పట్టుదల కనబర్చారు. బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తూ.. ఈ జోడీ సుమారు 33 ఓవర్ల పాటు క్రీజులో నిలిచింది. తొమ్మిదో వికెట్‌కు 91 పరుగులు జోడించాక పీట్‌ను షమీ వెనక్కిపంపాడు. పీట్ బ్యాట్ అంచును తాకిన ఫుల్ లెంగ్త్ బంతి వికెట్లపైకి దూసుకెళ్లింది. దీంతో వికెట్ విరిగి రెండు ముక్కలైంది. చివర్లో రబాడ (18)ను కూడా ఔట్ చేసిన షమీ.. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌కు తెరదించాడు.

**1** టెస్టుల్లో అత్యంత వేగంగా 350 వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా అశ్విన్.. శ్రీలంక దిగ్గజం మురళీధరన్ (66 మ్యాచ్‌ల్లో) సరసన చేరాడు.

**37** ఒక టెస్టులో నమోదైన అత్యధిక సిక్సర్ల సంఖ్య. సంప్రదాయ ఫార్మాట్ చరిత్రలో ఇవే అత్యధికం. 2014లో న్యూజిలాండ్, పాకిస్థాన్ మధ్య నమోదైన 35 సిక్సర్ల రికార్డు తెరమరుగైంది.

### స్కోరుబోర్డు

**భారత్ తొలి ఇన్నింగ్స్:** 502/7 డిక్లేర్డ్, **దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్:** 431, **భారత్ రెండో ఇన్నింగ్స్:** 323/4 డిక్లేర్డ్, **దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్:** మార్క్‌రమ్ (సి అండ్ బి) జడేజా 39, ఎల్గర్ (ఎల్బీ) జడేజా 2, డిబ్రుయన్ (బి) అశ్విన్ 10, బవుమా (బి) షమీ 0, డుప్లెసిస్ (బి) షమీ 13, డికాక్ (బి) షమీ 0, ముత్తుస్వామి (నాటౌట్) 49, ఫిలాండర్ (ఎల్బీ) జడేజా 0, కేశవ్ (ఎల్బీ) జడేజా 0, పీట్ (బి) షమీ 56, రబాడ (సి) సాహా (బి) షమీ 18, **ఎక్స్‌ట్రాలు:** 4, **మొత్తం:** 63.5 ఓవర్లలో 191 ఆలౌట్. **వికెట్ల పతనం:** 1-4, 2-19, 3-20, 4-52, 5-60, 6-70, 7-70, 8-70, 9-161, 10-191, **బౌలింగ్:** అశ్విన్ 20-5-44-1, జడేజా 25-6-87-4, షమీ 10.5-2-35-5, ఇషాంత్ 7-2-18-0, రోహిత్ 1-0-3-0.

## జిమ్నాస్ట్‌లకు నిరాశ



అరుణ

**స్టట్‌గార్ట్ (జర్మనీ):** ప్రపంచ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్ చాంపియన్‌షిప్‌లో భారత మహిళలు నిరాశ పరిచారు. ఆదివారం ఇక్కడ జరిగిన వ్యక్తిగత విభాగాల పోటీల్లో ఒక్కరు కూడా ఫైనల్స్‌కు అర్హత సాధించలేకపోయారు. మహిళల ఆల్‌రౌండ్ క్వాలిఫికేషన్‌లో 45.832, 45.248 స్కోర్లు చేసిన ప్రణతీ నాయక్, ప్రణతీ దాస్ వరుసగా 127, 132వ స్థానాల్లో నిలిచి పోటీ నుంచి నిష్క్రమించారు. వాల్ట్ ఈవెంట్‌లో ప్రణతీ నాయక్ 27వ స్థానంతో నిరాశపరిచింది. అన్‌ఈవెన్ బార్స్ క్వాలిఫికేషన్ పోటీలో తెలంగాణ అమ్మాయి బుద్దా అరుణా రెడ్డి (8.925), ప్రణతీ దాస్ (9.916), ప్రణతీ నాయక్ (10.566) వరుసగా 193, 182, 164వ స్థానాల్లో నిలిచారు. బ్యాలెన్స్ బీమ్ క్వాలిఫికేషన్ పోటీల్లోనూ సేమ్‌సీన్ రిపీట్ అయింది.

## సరితా దేవి ఔట్



**ఉలాన్ ఉదే (రష్యా):** ప్రపంచ మాజీ చాంపియన్, భారత సీనియర్ బాక్సర్ ఎల్.సరితా దేవి మహిళల వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ నుంచి నిష్క్రమించింది. తొలి రౌండ్‌లో బై లభించగా... ఆదివారం రెండో రౌండ్‌లో బరిలోకి దిగిన సరిత (60 కేజీలు) 0-5తో నటాలియా షద్రినా (రష్యా) చేతిలో పరాజయం పాలైంది. బౌట్ తొలి మూడు నిమిషాలు సరిత బలమైన పంచ్‌లతో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అయితే ఆ తర్వాత రెండు రౌండ్లలో రష్యా బాక్సర్ అనూహ్యంగా పుంజుకుంది. దీంతో సరితకు ఓటమి తప్పలేదు. తొలిసారి ప్రపంచ చాంపియన్‌షిప్ బరిలోకి దిగిన నందిని (81కేజీలు) 0-5తో ఇరీనా నికోలెటా (జర్మనీ)పై కనీస పోరాటం కనబరచకుండానే పరాజయం పాలైంది. ఇప్పటికే భారత మహిళా బాక్సర్లు సవీటి బూర (75కేజీలు), జమునా బోరో (54కేజీలు) చాంపియన్‌షిప్ ప్రిక్వార్టర్స్‌కు చేరారు.

## అథ్లెట్ల సమరానికి తెర

**దోహా:** పది రోజుల పాటు పతకాల కోసం ప్రపంచ నలుమూలల నుంచి వచ్చిన అథ్లెట్లు పోటీ పడిన అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ ఆదివారంతో ముగిసింది. ఈసారి కూడా భారత అథ్లెట్లు పతకం లేకుండా రిక్త హస్తాలతోనే వెనుదిరిగారు. అయితే, 4x400 మిక్స్‌డ్ రిలే జట్టు, 3000 మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో అవినాశ్ సేబల్ టోక్యో ఒలింపిక్స్ (2020) బెర్తులు సాధించడం కాస్త సంతృప్తికర అంశం. ఆదివారం జరిగిన పురుషుల మారథాన్‌లో భారత అథ్లెట్ గోపీ తొనకల్ 21వ స్థానంలో నిలిచాడు. లక్ష్యం చేరేందుకు 2గంటల 15నిమిషాల 57 సెకన్లు తీసుకున్నాడు. కాగా మెగాటోర్నీ పతకాల పట్టికలో అమెరికా అగ్రస్థానంలో నిలిచింది. చాంపియన్‌షిప్ చరిత్రలో భారత్ ఇప్పటి వరకు ఒకే ఒక కాంస్యం సాధించగలిగింది. 2003 పోటీల్లో మహిళా అథ్లెట్ అంజు బాబి జార్జ్ లాంగ్‌జంప్‌లో ఆ పతకం దక్కించుకుంది.

## ప్రదీప్ పంజా

### ప్రొ కబడ్డీ లీగ్ ఏడో సీజన్

**నోయిడా:** 'డుబ్కీ కింగ్' ప్రదీప్ నర్వాల్ 34 పాయింట్లతో పంజా విసరడంతో పాట్నా పైరేట్స్ భారీ విజయం సాధించింది. ఆదివారం ఇక్కడ జరిగిన మ్యాచ్‌లో పాట్నా 69-41 తేడాతో బెంగాల్‌ను చిత్తు చేసింది. ప్రదీప్ సహా రైడింగ్‌లో జంగ్‌కున్ లీ, ట్యాక్లింగ్‌లో నీరజ్ కుమార్ హైఫైలతో అదరగొట్టడంతో పాట్నా పని సులువైంది. బెంగాల్ జట్టులో రైడర్ సౌరభ్ పాటిల్ (11పాయింట్లు) ఒక్కడే సూపర్-10 సాధించగలిగాడు. మ్యాచ్ మొదట్లో కాసేపు వారియర్స్ ముందంజలో ఉన్నా.. ఆ తర్వాత పాట్నా స్టార్ ప్రదీప్ రెచ్చిపోవడంతో అసలు కోలుకోలేకపోయింది. ఈ క్రమంలో ఈ సీజన్‌లో 300పాయింట్ల మార్కు(302)ను ప్రదీప్ అధిగమించాడు. మరో మ్యాచ్‌లో యూపీ యోధా 43-39 తేడాతో పుణెరి పల్టాన్‌పై గెలిచింది.

# వాణిజ్య

## 14 నుంచి బడ్జెట్ కసరత్తు

- వచ్చే ఆర్థిక సంవత్సరానికిగాను ముందస్తు సమావేశాలు
- కేంద్ర ఆర్థిక శాఖ సర్క్యులర్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ బడ్జెట్ కసరత్తులను మొదలు పెట్టనున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2020-21)గాను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ రూపకల్పన ప్రక్రియను ఈ నెల 14 నుంచి ఆరంభించేస్తున్నది. ఆర్థిక మాంద్యం, రెవిన్యూ వసూళ్లలో మందగమనం సమస్యల పరిష్కారంగా ఈ బడ్జెట్‌ను తీర్చిదిద్దాలని మోదీ సర్కారు భావిస్తున్నట్లు సమాచారం. 'ముందస్తు బడ్జెట్ సమావేశాలు అక్టోబర్ 14 నుంచి మొదలవుతాయి. ఆర్థిక సలహాదారులంతా అవసరమైన వివరాలను అందించాలి' అని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక వ్యవహారాల విభాగం విడుదల చేసిన తాజా బడ్జెట్ సర్క్యులర్ స్పష్టం చేసింది. రెండో విడుత మోదీ సర్కారుకు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాబోయే బడ్జెట్ రెండోది అవగా, వచ్చే ఏడాది ఫిబ్రవరి 1న కొత్త బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే వీలున్నది.

## టొయోటాలో వీఆర్‌ఎస్ స్కీం!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** దేశీయ ఆటో రంగంలో నెలకొన్న మందగమనం, మార్కెట్‌లో పడిపోయిన వాహన విక్రయాల నేపథ్యంలో టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టీకేఎం).. తమ ఉద్యోగులకు వీఆర్‌ఎస్ పథకాన్ని తీసుకొచ్చింది. కర్నాటకలోని బిదాడి ఉత్పాదక కేంద్రంలో దీన్ని అమలుపరుస్తున్నారు. గత నెల 22న మొదలైన ఈ నవ జీవన యోజన స్కీం.. ఈ నెల 23 వరకు నెల రోజులపాటు అందుబాటులో ఉంటుందని టీకేఎం వర్గాలు స్పష్టం చేశాయి. అయితే ఇది పూర్తిగా స్వచ్ఛంధమని, టీకేఎం మార్కెట్ పరిస్థితులకు, దీనికి ఎలాంటి సంబంధం లేదని సంస్థ వైస్ చైర్మన్ శేఖర్ విశ్వనాథన్ పీటీఐకి స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా టీకేఎంకు దాదాపు 6,500 మంది ఉద్యోగులున్నారు. బిదాడిలో రెండు ప్లాంట్లున్నాయి. 3.10 లక్షల యూనిట్ల వార్షిక ఉత్పాదక సామర్థ్యం వీటి సొంతం. జపాన్‌కు చెందిన టొయోటా, భారత్‌కు చెందిన కిర్లోస్కర్ గ్రూప్ కలిసి టీకేఎంను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. గత నెల టొయోటా అమ్మకాలు 16.56 శాతం క్షీణించి 10,911 యూనిట్లకు పరిమితమయ్యాయి. కిందటి నెల హీరో మోటోకార్ప్ సైతం వీఆర్‌ఎస్‌ను అమల్లోకి తేవడం గమనార్హం.

## త్రైమాసిక ఫలితాలే దిక్కు

### మదుపరుల చూపు టీసీఎస్, ఇన్ఫీలపైనే • ఈ వారం మార్కెట్ సరళిపై నిపుణుల అంచనా





**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం త్రైమాసిక ఆర్థిక ఫలితాల ఆధారంగా ట్రేడ్ అవుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2019-20) రెండో త్రైమాసికానికి (జూలై-సెప్టెంబర్)గాను దేశీయ ఐటీ రంగ దిగ్గజాలు టీసీఎస్, ఇన్ఫోసిస్‌లు తమ ఆర్థిక ఫలితాలను ప్రకటించనున్నాయి. గురువారం టీసీఎస్, శుక్రవారం ఇన్ఫోసిస్‌లు త్రైమాసిక ఫలితాలను విడుదల చేయనున్నాయి. దీంతో వీటి ఆధారంగా మదుపరులు తమ పెట్టుబడులపై నిర్ణయాలు తీసుకునే అవకాశాలే ఎక్కువని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అమెరికా-చైనా వాణిజ్య చర్చలు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల కదలికలు, విదేశీ మదుపరుల పెట్టుబడులు వంటివి కూడా కీలకమేనని ఎపిక్ రిసెర్చ్ సీఈవో ముస్తఫా నదీమ్ అన్నారు. 'టీసీఎస్, ఇన్ఫోసిస్ త్రైమాసిక ఆర్థిక ఫలితాలు చాలా ముఖ్యం. కొన్ని రంగాల్లో ఒడిదుడుకులకు ఆస్కారం ఉన్నది' అని అంచనా వేశారు. ఇక మంగళవారం దసరా కావడంతో స్టాక్ మార్కెట్లకు సెలవు. దీంతో ఈ వారం నాలుగు రోజులే ట్రేడింగ్ జరుగనున్నది. కాగా, మదుపరులు ఆచితూచి నిర్ణయాలు తీసుకోవచ్చని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఎండీ మోతీలాల్ ఓస్వాల్ అన్నారు. శుక్రవారం మార్కెట్లు ముగిశాక పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) గణాంకాలు వెలువడనుండగా, ఇవి కూడా కీలకమేనన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. బుధవారం జరిగే ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ సమావేశం కూడా ప్రధానమేనని నిపుణులు గుర్తుచేస్తున్నారు. 'అంతర్జాతీయంగా అమెరికా ఉద్యోగ గణాంకాలు, ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ తదుపరి సమావేశం ముఖ్యం' అని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ రిటైల్ రిసెర్చ్ అధిపతి సిద్ధార్థ్ ఖేమ్కా అన్నారు. గత వారం సెన్సెక్స్ 1,149.26 పాయింట్లు, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 337.65 పాయింట్లు దిగజారిన విషయం తెలిసిందే. ముఖ్యంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్యసమీక్షలో కీలక వడ్డీరేట్లు మరో పావు శాతం తగ్గినా.. సూచీలు నష్టాల్లోనే ముగిసిన విషయం తెలిసిందే. సెన్సెక్స్ 434 పాయింట్లు నష్టపోయిన సంగతీ విదితమే.

### మూడు రోజుల్లో రూ.3 వేల కోట్లు వెనక్కి



**విదేశీ** పోర్ట్‌ఫోలియో మదుపరులు (ఎఫ్‌పీఐ) భారతీయ మార్కెట్ల నుంచి పెట్టుబడులను పెద్ద ఎత్తున వెనుకకు తీసుకుంటున్నారు. ఈ నెలలో మూడు రోజులు ట్రేడింగ్ జరుగగా, ఈ మూడు రోజుల్లోనే రూ.3 వేల కోట్లకుపైగా పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. ముఖ్యంగా స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టాలంటేనే అనాసక్తిని ప్రదర్శిస్తున్న ఎఫ్‌పీఐలు.. భారీ స్థాయిలో గతంలో పెట్టిన పెట్టుబడులను లాగేసుకుంటున్నారు. అక్టోబర్ 1, 3, 4 తేదీల్లో దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి ఎఫ్‌పీఐలు వెనక్కి తీసుకున్న పెట్టుబడుల విలువ రూ.2,947 కోట్లు. రుణ మార్కెట్ల నుంచి మరో రూ.977 కోట్లు తరలిపోయాయి. దీంతో అటు స్టాక్, ఇటు రుణ మార్కెట్ల నుంచి ఈ మూడు రోజుల్లో పోయిన విదేశీ పెట్టుబడుల విలువ రూ.3,924 కోట్లుగా నమోదైంది. అక్టోబర్ 2న గాంధీ జయంతి కారణంగా స్టాక్ మార్కెట్లు మూతబడ్డ విషయం తెలిసిందే. గత నెల సెప్టెంబర్‌లోనూ స్టాక్ మార్కెట్ల నుంచి ఎఫ్‌పీఐలు రూ.7,850 కోట్ల పెట్టుబడులను లాగేసుకున్న సంగతీ విదితమే. కాగా, ఇటీవలి ద్వైమాసిక ద్రవ్య సమీక్షలో ఆర్బీఐ తగ్గించిన వడ్డీరేట్లు.. జీడీపీకి ఊతమివ్వగలవని, విదేశీ పెట్టుబడులనూ ఆకర్షించగలవని కార్వీ స్టాక్ బ్రోకింగ్ సీనియర్ మేనేజర్ అరుణ్ మంత్రి అన్నారు.

### రూ.లక్ష కోట్లపైనే ఆవిరి



**స్టాక్** మార్కెట్ల వరుస నష్టాలు.. మదుపరుల సంపదను అంతకంతకూ ఆవిరి చేస్తున్నాయి. సెన్సెక్స్ టాప్-10 సంస్థల్లో ఏడింటి మార్కెట్ విలువ గత వారం లక్ష కోట్ల రూపాయలకు పైగానే కరిగిపోయింది. ఇందులో ఒక్క హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కే రూ.30 వేల కోట్లకుపైగా నష్టం వాటిల్లింది. రూ.30,198.62 కోట్లు చేజార్చుకున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మార్కెట్ విలువ రూ.6,50,446.47 కోట్ల వద్దకు పడిపోయింది. ఐసీఐసీఐ బ్యాంక్ కూడా రూ.22,866.93 కోట్ల సంపదను కోల్పోయింది. ఫలితంగా రూ.2,67,265.32 కోట్లకు పరిమితమైంది. అలాగే కొటక్ మహీంద్రా రూ.15,624.6 కోట్లు, హిందుస్థాన్ యునిలివర్ రూ.14,287.76 కోట్లు, హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్ రూ.10,178.84 కోట్లు, బజాజ్ ఫైనాన్స్ రూ.9,437.91 కోట్లు, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రూ.824 కోట్లు మేర నష్టపోయాయి. అయితే టీసీఎస్ మార్కెట్ విలువ రూ.8,236.49 కోట్లు పెరిగింది. ఇన్ఫోసిస్ రూ.4,681.59 కోట్లు, ఐటీసీ రూ.5,344.62 కోట్లు చొప్పున పెరిగాయి. మార్కెట్ విలువ ఆధారంగా టాప్-10 సంస్థల్లో రూ.8,28,808.67 కోట్లతో రిలయన్స్ మొదటి స్థానంలో ఉన్నది. తర్వాతి స్థానంలో టీసీఎస్ కొనసాగుతున్నది.

## కొత్త సంస్థలకు కలిసొచ్చింది

### ఈ ఏడాది ఐపీవోకు వచ్చిన మెజారిటీ కంపెనీలకు లాభాలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నా.. ఈ ఏడాదిలో ఇప్పటిదాకా పబ్లిక్ ఇష్యూ (ఐపీవో)కు వచ్చిన కొత్త సంస్థలకు మాత్రం లాభాలే దక్కాయి. 2019లో మొత్తం 11 సంస్థలు ఐపీవో ద్వారా స్టాక్ మార్కెట్లలోకి ప్రవేశించాయి. ఇందులో 8 సంస్థల షేర్ల విలువ.. ఆరంభంతో పోల్చితే 95 శాతం వరకు పెరిగింది. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం, ఆర్థిక మాంద్యం, దెబ్బతిన్న మదుపరుల సెంటిమెంట్.. మార్కెట్ ఒడిదుడుకులకు కారణమని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ ఐపీవోలకు డిమాండ్ బాగానే ఉందని, ఆ నమ్మకాన్ని నిరూపించేలా 70 శాతం సంస్థలు ప్రతికూల వాతావరణంలోనూ లాభాల్లో పరుగులు పెడుతున్నాయని వారు పేర్కొంటున్నారు. కాగా, ఈ ఏడాది జూలైలో స్టాక్ మార్కెట్‌లోకి ప్రవేశించిన ఇండియామార్ట్ ఇంటర్‌మెష్ లిమిటెడ్ షేర్ విలువ అత్యధికంగా 95 శాతం పుంజుకున్నది. ఆ తర్వాత నియోజెన్ కెమికల్స్ షేర్ విలువ 76 శాతం పెరిగింది. అఫ్లే (ఇండియా) లిమిటెడ్ (49 శాతం), మెట్రోపాలిస్ హెల్త్‌కేర్ (40 శాతం), పాలిక్యాబ్ ఇండియా (24 శాతం), రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (21 శాతం), చాలెట్ హోటల్స్ (12 శాతం), స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ (7 శాతం) షేర్లూ లాభపడ్డాయి. అయితే ఎంఎస్‌టీసీ (24 శాతం), స్టెర్లింగ్ అండ్ విల్సన్ సోలార్ (23 శాతం), జెల్మోక్ డిజైన్ అండ్ టెక్ (4.5 శాతం) షేర్ విలువలు దిగజారాయి. ఇక ఐఆర్‌సీటీసీ, విశ్వరాజ్ షుగర్ ఇండస్ట్రీస్ ఐపీవోలు గురు, శుక్రవారాల్లోనే ముగిశాయి. దీంతో మొత్తం ఈ ఏడాది 13 సంస్థలు ఐపీవోలకు రాగా, రూ.11వేల కోట్ల నిధులను సమీకరించాయి. నిరుడు 24 సంస్థలు రూ.30,959 కోట్ల నిధులను దక్కించుకున్నాయి.

## రూ.60 కోట్ల నగలు.. ఎయిర్‌క్రాఫ్ట్

### పీఎంసీ బ్యాంక్ కేసులో కొనసాగుతున్న హెచ్‌డీఐఎల్ ప్రమోటర్ల ఆస్తుల జప్తు

**ముంబై, అక్టోబర్ 6:** పంజాబ్ అండ్ మహారాష్ట్ర సహకార (పీఎంసీ) బ్యాంక్ కుంభకోణంలో దర్యాప్తు సంస్థలు దూకుడు మీదున్నాయి. ఓవైపు నిందితుల అరెస్టులు, మరోవైపు ఆస్తుల జప్తులు చకచకా జరిగిపోతున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితులైన హెచ్‌డీఐఎల్ ప్రమోటర్లకు చెందిన స్థిరచరాస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు సీజ్ చేస్తున్నారు. తాజాగా సారంగ్ వాధవాన్‌కు చెందిన ఓ 9 సీటర్ బంబార్డియర్ చాలెంజర్-300 ఎయిర్‌క్రాఫ్ట్‌తోపాటు రూ.60 కోట్ల విలువైన నగలను ఈడీ స్వాధీనం చేసుకున్నది.



పోలీసుల అదుపులో హెచ్‌డీఐఎల్ ప్రమోటర్లు సారంగ్, రాకేశ్ వాధవాన్లు

ఇందులో రూ.15 కోట్ల విలువైన ఉంగరం ఉండటం గమనార్హం. ఇక ఈ ప్రైవేట్ విమానం.. ప్రివిలేజ్ ఎయిర్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట నమోదై ఉన్నది. ఈ సంస్థకు సారంగ్ ఆయన తండ్రి రాకేశ్ వాధవాన్లే డైరెక్టర్లుగా ఉన్నారు. మరోవైపు నగలను జప్తు చేయకుండా ఉండేందుకు సారంగ్ వాధవాన్ భార్య అను సమీప బంధువు వద్దకు వాటిని తరలించారు. అయినప్పటికీ సదరు వ్యక్తిని చట్టపరంగా హెచ్చరించి ఈడీ అధికారులు నగలను తీసుకున్నారు. కాగా, మాల్దీవుల్లో సారంగ్ వాధవాన్‌కు చెందిన ఓ విలాసవంతమైన తెరచాప నావ కూడా ఉన్నట్లు ఈడీ గుర్తించింది. దీంతో దాన్నీ సీజ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో 12 లగ్జరీ కార్లను ఈడీ జప్తు చేసిన విషయం తెలిసిందే. పీఎంసీ బ్యాంక్ నుంచి హెచ్‌డీఐఎల్ గ్రూప్, దాని అనుబంధ సంస్థలు మొత్తం 44 రుణాలు తీసుకున్నాయి. గత నెల 19 నాటికి వీటి విలువ రూ.6,500 కోట్లుగా ఉన్నది. బ్యాంక్ మొత్తం రుణాల్లో (రూ.8,880 కోట్లు) ఇది దాదాపు 73 శాతానికి సమానం.

## కృత్రిమ మేధపై విశ్వాసం లేదు!

- దేశీయ సీఈవోల్లో నమ్ముతున్నది 10 శాతం మందే
- పీడబ్ల్యూసీ ఇండియా సర్వేలో వెల్లడి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** కృత్రిమ మేధస్సు.. ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ మాటే. మానవ మేధస్సు కంటే గొప్పగా పనిచేసే శక్తి దీనికుందని అంతర్జాతీయ దిగ్గజ టెక్నాలజీ సంస్థ లెనోవో రోజూ పొగుడుతున్నదీ వింటూనే ఉన్నాం. అయితే భారతీయ సీఈవోల్లో ఈ కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా ఏఐ)పై విశ్వాసం మాత్రం అంతంతమాత్రంగానే ఉన్నది. పీడబ్ల్యూసీ ఇండియా నివేదిక ప్రకారం కేవలం 10 శాతం మందే ఏఐని నమ్ముతున్నారు. మిగతా 90 శాతం మంది తమ ఏఐ అప్లికేషన్లపై అపనమ్మకాన్నే వ్యక్తం చేశారు. ఈ ఏడాది మే నెల నుంచి గత నెల సెప్టెంబర్ వరకు జరిగిన ఈ సర్వేలో కృత్రిమ మేధస్సుపై వెయ్యి మందికిపైగా వ్యాపారాధిపతుల అభిప్రాయాలను పీడబ్ల్యూసీ ఇండియా సేకరించింది. టెక్నాలజీ, మీడియా, టెలికం, ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రొఫెషనల్ సర్వీసెస్, హెల్త్, ఇండస్ట్రియల్ ప్రోడక్ట్స్, కన్జ్యూమర్ మార్కెట్స్, ప్రభుత్వ తదితర రంగాల సంస్థల సీఈవోలను అడుగగా ఆసక్తికరంగా వారిలో 10 శాతం మంది మాత్రమే ఏఐపై విశ్వాసాన్ని వెలిబుచ్చినట్లు పీడబ్ల్యూసీ ఇండియా అడ్వైజరీ లీడర్ దీపాంకర్ శాన్యాల్కా తెలిపారు.




తిరుమాడ వీధుల్లో చంద్రప్రభ వాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

## ఏడోరోజు ధన్వంతరి అలంకారం

## సూర్య, చంద్రప్రభ వాహనాలపై ఊరేగింపు

**తిరుమల, నమస్తే తెలంగాణ:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడోరోజు ఆదివారం ఉదయం సూర్యప్రభ వాహనంపై, రాత్రి చంద్రప్రభ వాహనంపై శ్రీనివాసుడిని ఊరేగించారు. ధన్వంతరి అలంకారంలో స్వామివారు తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. గజరాజులు ముందు నడుస్తుండగా, చెక్కభజనలు, కోలాటాలతో భక్తజన బృందాలు స్వామిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ శ్రీవారి ఊరేగింపు అట్టహాసంగా సాగింది. భక్తులు కర్పూర హారతులు సమర్పించి పులకించిపోయారు.













# ఆర్ నారాయణమూర్తికి 'సుద్దాల' పురస్కారం


సుద్దాల ఫౌండేషన్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సుద్దాల అశోక్‌తేజ, తదితరులు

**హిమాయత్‌నగర్:** దర్శకనిర్మాత, నటుడు ఆర్ నారాయణమూర్తికి సుద్దాల హనుమంతు- జానకమ్మ జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్టు సుద్దాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సినీగేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ, ప్రభుత్వ సలహాదారు సుద్దాల సుధాకర్‌తేజ, కోఆర్డినేటర్ సుద్దాల ప్రభాకర్, యువ కళావాహిని అధ్యక్షుడు వైకే నాగేశ్వరరావు పేర్కొన్నారు. పురస్కారాన్ని ఈ నెల 13న బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రదానం చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆదివారం హైదర్‌గూడలోని ఎన్‌ఎస్‌ఎస్‌లో వారు ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రముఖ కళాకారులు, సాహితీవేత్తలు, రచయితలు సమాజానికి అందిస్తున్న సేవలకు గుర్తింపుగా పదేండ్లుగా ఈ పురస్కారాన్ని అందిస్తున్నామని చెప్పారు. తెలంగాణ తొలితరం ప్రజాకవి, సాయుధపోరాట యోధుడు సుద్దాల హనుమంతు జయంతిని పురస్కరించుకుని కార్యక్రమం ఏర్పాటుచేశామని, టంగుటూరి బండి సత్యనారాయణ కళాబృందంచే ఎల్లమ్మ ఒగ్గుకథ ఉంటుందని తెలిపారు. రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్, సాంస్కృతిక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్, ప్రముఖ సంపాదకుడు కే రామచంద్రమూర్తి, కవి డాక్టర్ కోయి కోటేశ్వరరావు, తేజఆర్ట్స్ క్రియేషన్స్ డిజైనర్ డాక్టర్ పోతిరెడ్డి రంగయ్య పాల్గొంటారని చెప్పారు.






# రెవెన్యూ ఉద్యోగుల సంస్మరణసభ నేడు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** విధినిర్వహణలో మరణించిన రెవెన్యూ ఉద్యోగుల సంస్మరణ సభను సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సికింద్రాబాద్‌లో నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆదివారం ఆదివారం సికింద్రాబాద్‌లో డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు లచ్చిరెడ్డి అధ్యక్షతన ఉద్యోగసంఘాలు నిర్ణయం తీసుకున్నాయి.సభకు భారీ సంఖ్యలో హాజరై నివాళి అర్పించాలని రెవెన్యూసంఘాల నాయకులు కోరారు. ఈ సమావేశంలో తాసిల్దార్ల సంఘం అధ్యక్షుడు ఎస్ రాములు, వీఆర్వోల సంఘం అధ్యక్షుడు గరిక ఉపేందర్‌రావు, నేతలు లక్ష్మీనారాయణ, బీ సుదర్శన్ పాల్గొన్నారు.

# ముగిసిన న్యూరాలజీ సదస్సు


సదస్సులో పాల్గొన్న వైద్య నిపుణులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** న్యూరాలజీ వైద్యసేవల్లో అధునాతన విధానాలపై చర్చించేందుకు మూడురోజుల పాటు హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన ఇండియన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ-2019 (ఐఏఎన్) సదస్సు ఆదివారం ముగిసింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన వారితోపాటు విదేశాలకు చెందిన వైద్య నిపుణులు కూడా ఈ సదస్సులో పాల్గొన్నారు. అధునాతన పద్ధతుల్లో వైద్యసేవలు అందించడం వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎన్ అధ్యక్షుడు సతీశ్, న్యూరాలజీ వరల్డ్ ఫెడరేషన్ అధ్యక్షుడు విలియమ్ కారల్, ఐఏఎన్ సదస్సు చైర్మన్ మోహన్‌దాస్, కార్యక్రమ నిర్వాహక కార్యదర్శి సీతాజయలక్ష్మి, అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, ఆస్ట్రియా, పోర్చుగల్, జపాన్, ఇటలీ దేశాలకు చెందిన 15 మంది అంతర్జాతీయ న్యూరాలజిస్టులు పాల్గొన్నారు.




నమస్తే తెలంగాణ
జిందగీ
సోమవారం 7 అక్టోబర్ 2019 WWW. NTNEWS.COM /nt.zindagi

## మంచికోసం ఓ సెల్ఫీ



**పర్యావరణహితం కోసం చాలాకాలం తర్వాత ఓ చాలెంజ్ వచ్చేసింది. మంచికోసం చేసే ఈ ఉద్యమంలో పర్యావరణ ప్రేమికులతో సహా ఎంతోమంది భాగస్వాములవుతున్నారు. ఇప్పుడు మన వంతు వచ్చింది. మరి.. మీరు సిద్ధమేనా?**

ప్లాస్టిక్ రహిత భారతదేశం కోసం ఎన్నో యేండ్లుగా ఉద్యమాలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా 'ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్'ను పూర్తిగా నిషేధించాలన్న కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు.. ఆయా రాష్ట్రాలు ముమ్మరంగా చర్యలు తీసుకుంటున్నాయి. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. అయితే ప్లాస్టిక్ రహిత సమాజం కోసం గతేడాది అక్టోబర్ 6న ప్రారంభమైన #BYOCSelfie (బ్రింగ్ యువర్ ఓన్ కప్ సెల్ఫీ) చాలెంజ్ ఇప్పుడు ఊపందుకున్నది. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడేందుకు తమవంతుగా 'బైయోక్ కిట్' వెంట తీసుకెళ్లాలని బెంగళూరుకు చెందిన రిషితాశర్మ, పద్మానవీన్, సీమా శర్మ కోరుతున్నారు. వీరే బైయోక్ సెల్ఫీ చాలెంజ్‌కు నాంది పలికారు. ఆ కిట్‌తో సెల్ఫీ తీసుకొని #BYOCSelfie పేరుతో సోషల్‌మీడియా ఖాతాల్లో పోస్టు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దీని ద్వారా ఎక్కువమంది చైతన్యవంతులవుతారని రిషితా శర్మ చెబుతున్నది. ఈమె 'రెంట్ ఏ కట్లరీ' ఆర్గనైజేషన్‌కు కోఫౌండర్‌గా వ్యవహరిస్తున్నది. ఈ సంస్థ 'జీరో వేస్ట్' కోసం పనిచేస్తున్నది. #BYOCSelfie చాలెంజ్‌కు ప్రజల నుంచి విపరీతమైన స్పందన వస్తున్నది. ఎంతోమంది ప్లాస్టిక్ వాడకుండా స్టీల్ గ్లాసులు, కప్‌లు, వాటర్ బాటిల్స్, ప్లేట్ వంటివి వెంట తీసుకెళ్తూ.. వాటిల్లో తింటున్న, తాగుతున్న ఫొటోలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తున్నారు.

## కుంగుబాటు అందించిన విజయం

# వాణి భాటియా

**అప్పుడు ఆమెకు పదిహేడేళ్లు. బాల్యదశ నుంచి యవ్వనంలోకి అడుగుపెడుతున్న సమయం. కాలేజీలో అడుగుపెట్టే ఆ వయసులో కొత్త ఆశలు, ఆశయాలు, స్నేహితులు, ఆటలు, పాటలు, జల్సాలు.. ఇట్లా ఎన్నో ఆలోచనలు చాలా సహజం. కాలేజీ, స్నేహితులు, సినిమాలు, షికార్లు ఇలా రోజులన్నీ నిమిషాల్లా కరిగిపోతుంటాయి. కానీ, ఆమె జీవితంలో అవేమీ లేవు. కారణం.. వ్యాపారం నిర్వహించే ఆమె తండ్రి మరణించడం, ఎదిగే ఆడపిల్లలకు తండ్రి బాసట చాలా అవసరం. కానీ, ఆమె కలల సౌధం ఒక్కసారిగా కుప్పకూలినట్టయ్యింది. ఆ కుంగుబాటు నుంచే కొత్త జీవితాన్ని ప్రారంభించిందామె. తండ్రి వ్యాపారాన్ని కొనసాగిస్తూ విజయవంతంగా ముందుకు సాగుతున్న గ్రిట్‌స్టోన్స్ వ్యవస్థాపకురాలు వాణిభాటియా సక్సెస్‌మంత్ర.**

### కాలమే నేర్పింది

'ఆ రోజులన్నీ నాకు ఎన్నో పాఠాలను నేర్పించాయి. ప్రపంచంలో ఎవరేంటో తెలిసొచ్చింది. ఏ ఆధారం లేని వారిని సమాజం ఎలా చూస్తుందో అర్థమైంది. ఎవరు ఎలాంటి వాళ్లో అంచనా వేయగలి గాను. మనం సంక్షోభ సమయంలో నేర్చుకున్నంతగా, బాగా బతికిన రోజుల్లో నేర్చుకోలేం. నిజంగా అది నాకు పరీక్షా కాలం. అప్పుడే నేను చాలా నేర్చుకున్నాను' అంటారు వాణి.




ఢిల్లీకి చెందిన వాణి భాటియాది మధ్యతరగతి కుటుంబం. అక్కడే ఆమె తన చదువులన్నీ పూర్తి చేసుకొని స్థిరపడ్డారు. చదువు ఆసక్తిగా సాగుతున్న సమయంలోనే అనుకోని అవాంతరం వచ్చి పడింది. ఆమె పదిహేడేళ్ల వయసులో ఉండగా తండ్రిని కోల్పోయింది. ఒక్కసారిగా జీవితమంతా తారుమారైనట్లు అనిపించింది. ఎదుగుతున్న వయసులో తండ్రిని కోల్పోవడంతో ఆమె తీవ్రంగా కలత చెందింది. నిజానికి ఆ స్థానంలో మరొకరు ఉంటే నిరాశతో కుంగిపోయేవారు. కానీ ఆమె తన బాధను పంటిబిగువన నిలుపుకొని, ఆ క్షణాలను సవాలుగా తీసుకుంది. గుండెనిబ్బరం చేసుకుని కామర్స్‌లో డిగ్రీ పూర్తిచేశారు. ఇంటర్నేషనల్ కాలేజ్ ఆఫ్ ఫ్యాషన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. అంతటితో ఆగకుండా తన తమ్ముడితో కలిసి కుటుంబ వ్యాపారాన్ని కొనసాగించారు. వ్యాపారంలో ఏమాత్రం అనుభవం లేని తల్లికి వెన్నుదన్నుగా నిలిచారు. మొదట్లో భయపడ్డా.. కొద్ది రోజుల్లోనే తన తల్లి వ్యాపారాన్ని లాభాల బాటలో నడిపించారు వాణి.

### దాచుకున్న డబ్బు తో..

తండ్రి వస్త్ర వ్యాపారంలో ఉండడంతో వాణి ఫ్యాషన్ కోర్సునే ఎంచుకున్నారు. ఫ్యాషన్‌లో పీజీ సంపాదించిన అనుభవం ఒకవైపు, అప్పటికే మోస్ట్ క్రియేటివ్ డిజైనర్‌గా పేరు కూడా ఉండడంతో కొత్త వెంచర్‌ను ప్రారంభించాలని నిర్ణయించుకుంది. కొత్తగా ప్రారంభించే సంస్థకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం చాలా కష్టం. అందుకే పొదుపు చేసిన డబ్బుతో వెంచర్ ప్రారంభించాలని నిర్ణయించింది. 'మా అమ్మ నా ఎంబీఏ కోసం డబ్బులు దాచిపెట్టింది. కానీ, నేను నా కాళ్లమీద నిలబడేందుకు ఆ డబ్బుతో సొంత వ్యాపారం ప్రారంభించాలనుకున్నా. మొదట్లో ఒప్పుకోలేదు. తర్వాత సరే అన్నది' అంటారు వాణి. ప్రారంభంలో దేశీయ బ్రాండ్లకు పనిచేసిన వాణీకి.. ఆ తర్వాత వీడియోకాన్ లాంటి కార్పొరేట్ ఆర్డర్లు వచ్చాయి. పెద్దపెద్ద కంపెనీల నుంచి ఆర్డర్లు రావడంతో వాణీ దశతిరిగింది. ఆ తర్వాత బిబా, గుడ్ ఎర్త్, యునైటెడ్ కలర్స్ లాంటి బ్రాండ్లకు పనిచేయడం మొదలుపెట్టారు. అలా ప్రారంభమైన తన బిజినెస్ నెమ్మదిగా ఊపందుకుంది.

### స్త్రీ, పురుషులకు వేర్వేరుగా..

ప్రస్తుతం వాణీ రెండు ఫ్యాషన్ బ్రాండ్స్ గ్రిట్‌స్టోన్స్, వి వొగుష్‌కు యజమాని. గ్రిట్‌స్టోన్స్ ఎక్కువగా పురుషుల కోసం రూపొందించిన బ్రాండ్. మైంత్ర, జబాంగ్, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌లాంటి ఆన్‌లైన్ సైట్లలో ఈ బ్రాండ్ దుస్తులు లభిస్తాయి. వి వొగుష్ మాత్రం కేవలం స్త్రీల దుస్తులు అమ్మే వన్ స్టాప్ షాప్. హోమ్‌షాప్ 18 లాంటి టీవీ చానెళ్లలో ప్రముఖమైన బ్రాండ్ ఇది. పురుషాధిక్యత గల వ్యాపార రంగంలో మహిళగా రాణించేందుకు ఎన్నో కష్టాలను దాటుకుంటూ వచ్చారు వాణి. ఒత్తిళ్లను తట్టుకుంటూ నిలబడడమే కాదు.. నిలకడగా ఉంటూ ఎప్పటికప్పుడు నిరూపించుకోవడమూ ఈ రంగంలో అవసరమే. అందుకే సొంత వ్యాపారం మొదలుపెట్టడం, ఆర్థికంగా నిలదొక్కుకోవడం, వ్యాపారాన్ని నిర్వహించడం వాణికి సవాల్‌గా మారాయి. ఈ సవాల్‌ని ఎంతో ధైర్యంగా స్వీకరించి విజయం సాధించారు వాణీ. ఈ స్థాయికి రావడం వెనుక ఎంతో పోరాటం ఉంది.

### ఆన్‌లైన్ మార్కెట్‌లోకి..



**వ్యాపారం లాభాల్లో సాగుతున్న సమయంలోనే ఈ-కామర్స్ బూమ్‌తో ఆన్‌లైన్ వ్యాపారం జోరందుకుంది. దాంతో 2011లో గ్రిట్‌స్టోన్స్‌డాట్‌కం (Gritstones) పేరుతో ఆన్‌లైన్ వ్యాపారం ప్రారంభించింది వాణి. ప్రముఖ ఆన్‌లైన్ ఫ్యాషన్ పోర్టల్ ఇది. తన బ్రాండ్‌ను ఆన్‌లైన్‌లో లాంచ్ చేసి ఒక్కో అడుగు వేస్తూ ముందుకు సాగింది. అలా మొదలైన వ్యాపారం ప్రయాణవేగం పరుగందుకుంది. మరోవైపు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఆఫ్ లైన్ స్టోర్ ఒకటి ప్రారంభించింది కూడా.**

### విస్తరణ దిశగా అడుగులు

వ్యాపారాన్ని మరింతగా విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు వాణి. డెనిమ్స్, బ్లేజర్స్, సమ్మర్ కోట్స్ లాంటి వాటిని తన బ్రాండ్‌తో తయారుచేయాలనుకుంటున్నారు. ఫ్రాంచైజీలను విస్తరించడం, ఆఫ్ లైన్ మోడల్ ప్రారంభించడం ఆమె ముందున్న లక్ష్యం. తన తల్లి గర్వపడేలా వ్యాపారాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు వాణి. తన తండ్రి ఆశయసాధన దిశగా సోదరుడు ధీరజ్ భాటియాను కంపెనీ డైరెక్టర్‌గా నియమించారు. ఖాళీ సమయాల్లో తనకు ఇష్టమైన సినిమాలు చూడడం వాణికి చాలా ఇష్టం. తనకు మరో హాబీ కూడా ఉంది. ఇతరుల సమస్యలు పరిష్కరించడమంటే చాలా ఇష్టం. పరిస్థితిని విశ్లేషించడం, సమస్యకు మూలకారణాలు వెతకడం, పరిష్కారాన్ని కనుగొనడం ఎంతో ఇష్టం. ఎంతో క్రియేటివిటీ ఉన్న వాణీ.. డిజైనింగ్ ఫీల్డ్‌లో అడుగుపెట్టకపోయిఉంటే సినిమాలు, సీరియల్స్‌కి దర్శకత్వం వహిస్తూ ఉండేవారట.

**శరన్నవరాత్రులు**

## మోక్షప్రదాత్రి సిద్ధిధాత్రీ



**రూపం :** దేవి అంటేనే ప్రకాశానికి ప్రతీక. విశ్వమంతా ఆ చైతన్యమే. సిద్ధిధాత్రీ అవతారం అవ్యక్తరూపమే కాదు, అనంత సద్గుణాలు ప్రసాదించే సర్వార్థసాధకి. భౌతిక జీవితంలో మానవాళికి కావలసిన సర్వసిద్ధులూ అనుగ్రహించే సిద్ధిధాత్రీ జీవనం గడపక శాశ్వతమైన పారమార్థిక భావనలతో జీవనగమ్యాన్ని చేరుకోవాలనే సందేశాన్నిస్తుంది సిద్ధిధాత్రీ రూపం.

**ధ్యానం : 'సిద్ధ గంధర్వ యక్షద్యైరసురై రమరైదపి సేవ్యమానా సదాభయాత్ సిద్ధిదాసిద్ధిదాయినీ'.**

**నైవేద్యం :** ఆశ్వయుజ శుద్ధనవమి రోజు సిద్ధిధాత్రీదేవిని ఆదిశక్తి అవతారంగా కొలిచి క్షీరాన్నం లేదా పాలహల్వాను విశేష నైవేద్యంగా సమర్పించాలి. స్వచ్ఛమైన పాలతో చేసే నైవేద్యం నవమి ప్రత్యేకం. ఈ అమ్మవారి పదాబ్జ పరాగ నివేదణం వల్ల ముల్లోకాలు పతిత పావనమై శోభిల్లుతాయి.

- ఇట్టేడు

## ఏ పదార్థాల్లో ఏ విటమిన్ ఉంటుంది?

మనలో చాలామంది ఎక్కువగా ఒకే రకమైన ఆహారపదార్థాలు తీసుకుంటుంటారు. కొన్ని పదార్థాలను అసలు తీసుకోరు. దీంతో శరీరానికి కావాల్సిన విటమిన్లేవీ అందవు. అలాంటప్పుడు ఏదో ఒక అనారోగ్యం తలెత్తుతుంది. అందుకని ఏ పదార్థాల్లో ఏముందో తెలుసుకుంటే మంచిది.



| | |
|---|---|
| **బి-1:** | తృణధాన్యాలు |
| **బి2:** | గోధుమలు, కోడిగుడ్లు, పాలు, ఈస్ట్ |
| **బి6:** | ఈస్ట్, మాంసం, రోటీలు, బఠాణీలు |
| **బి12:** | ఈస్ట్, పాలు, కోడిగుడ్డు |
| **విటమిన్ సి:** | పులుపునిచ్చే పండ్లు, నిమ్మ, ఆరెంజ్, ఉసిరికాయ, చేపలు |
| **విటమిన్ డి:** | సూర్యకాంతి, వెన్న |
| **విటమిన్ ఈ:** | గోధుమలు, ఆకుకూరలు, పాలు |
| **విటమిన్ కె:** | క్యాబేజీ, పచ్చి బఠాణీలు, కూరగాయలు |
| **ఐరన్:** | తాజా పండ్లు, ఆకుకూరలు, మునగాకు, గోంగూర, క్యాలీఫ్లవర్. బీన్స్, కాకరకాయ, ఎండుద్రాక్ష, ఖర్జూర |



## ముఖకాంతి పొందండిలా..

**ఆకర్షణీయమైన ముఖకాంతి కోసం పలువురు నానా తంటాలు పడుతుంటారు కొందరు. అలాంటి వారు ఈ కింది చిట్కాలు పాటిస్తే ప్రయోజనాలు పొందుతారు.**

- ముఖం డల్‌గా కాంతివిహీనంగా ఉందా? చిన్న చిన్న చిట్కాలతో మళ్లీ చర్మానికి కాంతి చేకూర్చవచ్చు. మీ చేతి వేళ్లతో చర్మానికి జీవకళ తీసుకురావచ్చు. కంటిపై ఎముకభాగం నుంచి ముక్కు వరకు అక్కడి నుంచి బుగ్గల ఎముక భాగాల వరకు మాయిశ్చరైజర్‌తో పైకి కిందకు నెమ్మదిగా మర్దన చేయాలి.
- నిద్రపోయే ముందు ముఖం పైనకు చూస్తున్నట్లుగా నిద్రించాలి. పక్కకు, బోర్లా పడుకునే వారికి ఎక్కువగా చర్మంపై ముడతలు ఏర్పడే అవకాశం ఉన్నది. పడుకునే ముందు గ్లాసుడు నీళ్లు తాగితే ముఖచర్మానికి కావాల్సినంత ఆక్సీజన్ దొరుకుతుంది.
- ప్రతి రోజు నిద్రించే ముందు మాయిశ్చరైజర్‌తో ఐదు నిమిషాలు ముఖంపై నెమ్మదిగా మర్దన చేయాలి. ఇలా చేస్తే మసాజ్ సెంటర్‌కు వెళ్లాల్సిన పని ఉండదు.
- పరిశుభ్రమైన ఆహారంతో మీ చర్మానికి కావాల్సిన పోషకాలు లభిస్తాయి. మీరు తీసుకునే ఆహారంతో మీ ముఖంపై మొటిమలు, మచ్చలు ఏర్పడకుండా కాపాడుకోవచ్చు. తరచూ చేపలతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల చర్మానికి మంచి పోషణ అందుతుంది.
- సన్‌స్క్రీన్‌లు అప్లై చేసేటప్పుడు ముఖానికి రెండు వైపులా సమపాళ్లలో రాయాలి. గంధం పొడి, పసుపు, రోజ్‌వాటర్ మిశ్రమాన్ని ముఖానికి పట్టిస్తే ముఖఛాయ మెరుగుపడుతుంది. ఎండకు నల్లగా మారిన చర్మం కూడా ఇలా చేయడం వల్ల కాంతివంతంగా మారుతుంది.

**అడుగండి చెబుతా**

## సంతాన సాఫల్యానికి ఏ పరీక్షలు అవసరం?

**నా వయసు 36 ఏళ్లు. పెండ్లయి పదకొండు సంవత్సరాలయినప్పటికీ ఇంతవరకూ సంతానం లేదు. సంతాన సాఫల్య విధానం ద్వారా సంతానాన్ని పొందే అవకాశాలు ఉన్నాయా అని తెలుసుకునేందుకు హైదరాబాదులోని ఓ సంతాన సాఫల్యకేంద్రానికి వెళ్లాం. ఇందుకుగాను చాలా పరీక్షలు చేయాల్సి ఉంటుందని, అన్ని ఏర్పాట్లు చేసుకొని రండని చెప్పారు. మా ఇద్దరిలో లోపమేమిటో తెలుసుకోవడానికి ఇద్దరినీ పరీక్షించాలా? సంతానసాఫల్య చికిత్స పొందేందుకు సాధారణంగా దంపతులిద్దరికీ ఎటువంటి పరీక్షలు అవసరమవుతాయి? దయచేసి వివరంగా తెలియజేయగలరు.**

**- పి. మంజులా దేవి, మునగాల**



సహజపద్ధతిన సంతానం పొందలేకపోవడానికి దంపతుల్లో ఒక్కరిలోనో, ఇద్దరిలోనో కొన్ని అడ్డంకులు కారణం అవుతుంటాయి. అటువంటి ప్రత్యేక పరిస్థితులను ఎదుర్కొంటున్న దంపతులకు సంతాన సాఫల్య పరిష్కారాలు చూపించడానికి ముందుగా అవసరమైన పరీక్షలు చేయించవలసి ఉంటుంది. సంతాన సాఫల్య చికిత్సకు ముందు దానికి దారితీస్తున్న కారణాలను కచ్చితమైన రీతిలో శాస్త్రీయంగా నిర్ధారించుకోవడం అవసరం. వీటిని గుర్తించేందుకుగాను దంపతులు ఇద్దరికీ విడివిడిగా పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. స్త్రీలలో వంధ్యత్వానికి దారితీసిన పరిస్థితులు ఏమిటో గుర్తించి, నిర్ధారించడానికి ప్రాథమిక పరీక్షగా ఓవులేషన్ మానిటరింగ్ చేస్తారు. ఇందుకుగాను గర్భాశయానికి అల్ట్రాసౌండ్ టెస్ట్, ట్యూబ్యులార్ ప్రెగ్నెన్సీ టెస్ట్, హార్మోన్ టెస్ట్ చేస్తారు. ఈ పరీక్షల ఫలితాలపైన ఆధారపడి చికిత్సను నిర్ణయించేందుకు ముందు మరికొన్ని పరీక్షలు జరపాల్సి రావచ్చు. అవి: ఎఫ్.ఎస్.హెచ్, ఈ2, ఎల్.హెచ్. -హెచ్.సి.వి యాంటీబాడీస్ -కంప్లీట్ హిమోగ్రామ్ - హెచ్.ఐ.వి.-1, 2 యాంటీబాడీస్ -టి.ఎస్.హెచ్. -హెచ్.పి.ఎల్.సి. -ఎ.ఎం.హెచ్. -రుబెల్లా 1జిజి -ఎఫ్.టి.3, ఎఫ్.టి.4 -బ్లడ్ షుగర్ మానిటరింగ్ -ప్రొలాక్టిన్ -హెచ్.బి.ఎస్. ఆంటీజన్. -ఆంటీ హెచ్.బి.సి. అదే సమయంలో దంపతులలోని పురుషుడిలో వంధ్యత్వ పరిస్థితిని అంచనా వేసేందుకు ముందుగా సెమిన్ ఎనాలిసిస్ చేయించుకోవలసిందిగా సిఫార్సు చేస్తారు. ఈ పరీక్ష ఆ వ్యక్తి ఫలదీకరణ స్థాయిని నిర్ధారిస్తుంది. సెమిన్ ఎనాలసిస్ పరీక్ష ద్వారా పురుష బీజకణాలు తక్కువగా ఉండడం, వాటి రూపంలో లోపం, వాటి కదలిక శక్తి సరిపడినంతగా లేకపోవడం వంటి అసాధారణ పరిస్థితులు ఏమైనా బయటపడితే డాక్టర్ మరికొన్ని పరీక్షలకు సిఫార్సు చేయవచ్చు. అవి: -అడ్వాన్స్‌డ్ స్పెర్మ్ ఎనాలిసిస్ -కంప్లీట్ హిమోగ్రామ్ -టెస్టిక్యులార్ బయాప్సీ -హెచ్.బి.ఎస్. యాంటీజన్ -స్క్రోటల్ అల్ట్రాసౌండ్ -హెచ్.సి.వి. యాంటీ బాడీస్ -జెనటిక్ టెస్ట్ -హెచ్.ఐ.వి.-1,2 యాంటీ బాడీస్ -కర్యోటైప్ ఎగ్జామినేషన్ -వి.డి.ఆర్.ఎల్. ప్రాథమిక పరీక్షల తరువాత దంపతులకు అవసరమైన ఈ అదనపు పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు ఆ ఫలితాల ఆధారంగా వారు సంతానాన్ని పొందలేక పోవడానికి గల కారణాలనే కాకుండా వారు తల్లిదండ్రులవటానికి గరిష్ఠంగా తోడ్పడగల చికిత్సా విధానాలను కూడా గుర్తించగలుగుతారు. అందువల్ల సంకోచించకుండా ఆధునిక వైద్య వసతులు, నిపుణులు ఉన్న వైద్యకేంద్రానికి వెళ్లి సూచించిన పరీక్షలు చేయించుకొని చికిత్స పొందండి.

**డాక్టర్ ధాత్రీ కుమారి**
సీనియర్ ఫెర్టిలిటీ & ఐ.వి.ఎఫ్ స్పెషలిస్ట్, యశోద మదర్ & చైల్డ్ ఇనిస్టిట్యూట్, యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్.




## కొత్తగా జీవం పోసి..

కేరళ అంటే ప్రకృతి అందాలే కాదు. చేనేత ఉత్పత్తులకు సరికొత్త చిరునామా అని గుర్తు చేయడానికి ఈ తల్లీ కూతుళ్లిద్దరూ శ్రీకారం చుట్టారు. కేరళలోని చేనేత ఉత్పత్తులకు ఆదరణ కల్పించడంతోపాటు వాటికి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చేందుకు సిద్ధమయ్యారు. మరుగున పడిన ఉత్పత్తులకు కొత్త రూపమిచ్చి నేత కార్మికుల్లో నూతన వెలుగులు నింపుతున్నారు.



ఇందుమీనన్ అహ్మదాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎమ్)లో పరిశోధకురాలిగా పనిచేసింది. ఆమె అహ్మదాబాద్‌లో పనిచేసే సమయంలో చేనేత కార్మికుల గురించి ఓ పుస్తకం రాసింది. కేరళలోని ఎర్నాకులంలో 'తోర్తు' అనే టవల్‌కు ఎంతో ప్రాధాన్యం ఉన్నది. దాని గొప్పతనాన్ని గురించి ఇందుమీనన్ రాసిన పుస్తకంలో ప్రస్తావించింది. మలయాళీల కుటుంబాల్లో 'తోర్తు'కు ఓ ప్రత్యేక స్థానం ఉండేది. 'తోర్తు'కు సరైన ఆదరణ లేక ఇప్పుడు కనుమరుగైపోయింది. ఇందుమీనన్ పదవీ విరమణ చేసిన తర్వాత ఎర్నాకులంలోని చేనేత కార్మికులకు చేయూతనివ్వాలనుకున్నది. అందుకోసమే తన కుమార్తె చిత్రను ఫ్యాషన్ డిజైనింగ్ చదివించింది. వారిద్దరూ కలిసి చేనేత కార్మికుల్లో అవగాహన కల్పించారు. చేనేత వస్త్రాలు తయారుచేయడానికి అత్యాధునిక సౌకర్యాలు కల్పించారు. తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పత్తులను ఎలా రూపొందించవచ్చో వారికి అర్థమయ్యేలా వివరించారు. 'కర వేవ్స్ ఆఫ్ కేరళ' పేరుతో రూపొందించిన ఉత్పత్తులను మార్కెట్‌కు పరిచయం చేశారు. దీంట్లో తడి అయిన టవల్స్ మరింత ప్రత్యేకం. ఈ టవల్స్ క్షణాల్లో ఆరిపోవడం వీటి ప్రత్యేకత. అంతేకాదు.. మిగతా అన్ని వస్త్రాల డిజైన్లకు ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన వచ్చింది. వారు రూపొందించిన దుస్తుల ప్రత్యేకత గురించి మరింతమందికి తెలిసేలా వినూత్న ప్రచారం కల్పించారు. దేశ, విదేశాల్లో జరిగే పలు ఫ్యాషన్ షోల ద్వారా ఆయా ఉత్పత్తులను పరిచయం చేశారు. 2016లో బెర్లిన్‌లో జరిగిన ఫ్యాషన్ వీక్‌లో ఇందు, చిత్రలు రూపొందించిన డిజైన్లు మెరిశాయి. దీంతో దేశ, విదేశాల్లో వీరు తయారు చేసిన ఉత్పత్తులకు ఆదరణ లభించింది. తల్లీ,కూతుళ్ల సహకారంతో ప్రస్తుతం 1500 మందికి పైగా ఉపాధి పొందుతున్నారు. కనుమరుగైన చేనేత వస్త్రాలకు సరికొత్తగా జీవం పోస్తున్న వీరిని అందరూ అభినందిస్తున్నారు.

నమస్తే తెలంగాణ
నిపుణ
[ కరీంనగర్ ]
సోమవారం 7 అక్టోబర్ 2019



# C.A ఫౌండేషన్‌కు ప్రణాళిక

**మరికొద్ది రోజుల్లో సీఏ ఫౌండేషన్ చదివిన విద్యార్థులు తుది పరీక్ష రాయబోతున్నారు. ప్రణాళిక ప్రకారం ఈ కొద్దికాలం ప్రిపరేషన్ కొనసాగిస్తే అంతిమ విజయాన్ని సులువుగా ఒడిసిపట్టొచ్చు.**

- నూతన విధానం ప్రకారం సీఏ ఫౌండేషన్‌లో 4 పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్ 100 మార్కుల చొప్పున మొత్తం 400 మార్కులకు 4 పరీక్షలు 4 రోజులు (ఒక్కో పేపర్- ఒక్కో రోజు) నిర్వహిస్తారు.
- పేపర్ 1, పేపర్ 2 డిస్క్రిప్టివ్ పద్ధతిలో, పేపర్ 3, పేపర్ 4 మల్టిపుల్ చాయిస్ విధానంలో ఉంటాయి.

## సీఏ ఫౌండేషన్

- **అర్హత:** ఇంటర్మీడియట్ (ఏ గ్రూపైనా) లేదా ప్లస్ టు లేదా తత్సమాన పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉండాలి. రిజిస్ట్రేషన్ చేసే రోజుకి విద్యార్థి ఇంటర్మీడియట్ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణుడై ఉండాలి.
- **రిజిస్ట్రేషన్:** మే నెలలో సీఏ ఫౌండేషన్ పరీక్ష రాయాలంటే ముందు సంవత్సరం డిసెంబర్ 31లోగా, నవంబర్‌లో పరీక్ష రాయాలంటే అదే సంవత్సరం జూన్ 30లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

## గమనిక:

సీఏ ఫౌండేషన్‌లోని మొదటి, రెండో పేపర్లకు మధ్యాహ్నం 2 గంటలకు మొదలయినప్పటికీ 1.45 గంటలకే ప్రశ్నపత్రం ఇస్తారు. అంటే విద్యార్థి ప్రశ్నపత్రం చదువుకోవడానికి 15 నిమిషాలు అదనంగా లభిస్తుంది.

## ఎంసీక్యూలు ఉన్న సబ్జెక్టులు ఎలా ప్రిపేరవ్వాలి

- ఎంసీక్యూలను Mugup చేయకూడదు. సీఏ ఫౌండేషన్ పబ్లిక్ పరీక్షలో తెలిసిన ఎంసీక్యూలనే చిన్న మార్పులు చేసి కొత్త పద్ధతిలో ప్రశ్నించే అవకాశం ఉంది. పేపర్ ఎలా వచ్చినా జవాబు రాయడానికి సిద్ధంగా ఉండాలి. అందుకే అంశాలవారీగా ప్రిపేరవ్వాలి.
- క్షుణ్ణంగా వచ్చిన ఎంసీక్యూ లేదా ప్రశ్నలు కొట్టివేస్తూ రావాలి. ఇలా చేయడంవల్ల మళ్లీ వాటిని చదవాల్సిన అవసరం ఉండదు.
- మొదటిసారి రివిజన్‌లో కొట్టివేయని ప్రశ్నలను రివైజ్ చేసుకోవాలి. వాటిలో వచ్చినవి, ముఖ్యం కాదనుకున్న వాటిని కొట్టివేయాలి. రెండో రివిజన్‌లో మరికొన్ని ఎంసీక్యూలను కొట్టివేస్తూ వెళ్లాలి. అలా మూడు, నాలుగు రివిజన్లు చేసే సమయానికి దాదాపు 80 నుంచి 90 శాతం ఎంసీక్యూలను కొట్టివేస్తే పరీక్షకు ఒకటి రెండు రోజుల ముందు మిగిలిన 10 శాతం ఎంసీక్యూలను చదివితే సరిపోతుంది.

## డిస్క్రిప్టివ్ పేపర్లకు సంబంధించిన సలహాలు

- గుర్తుంచుకోవాల్సిన అంశాలను క్విక్ రివిజన్ నోట్స్, కీ పాయింట్స్ రాస్తే రివిజన్‌కు ఉపయుక్తంగా ఉంటుంది. క్విక్ రివిజన్ నోట్స్ ద్వారా అతి తక్కువ సమయంలో సిలబస్ మొత్తాన్ని రివైజ్ చేయవచ్చు. దీనివల్ల ప్రతి రివిజన్‌లో ఆత్మస్థైర్యం పెరుగుతుంది.
- ప్రాబ్లమాటిక్ పేపర్లలో ఏదైనా ముఖ్యమైనవని అనిపిస్తే మీ మెటీరియల్‌లో/నోట్‌బుక్స్‌లో హైలైట్ చేయండి. దీనివల్ల రివిజన్‌కు పట్టే సమయాన్ని బాగా తగ్గించవచ్చు.
- తెలియని అంశాలను వదిలివేసి తెలిసిన అంశాలనే పునశ్చరణ చేయాలి.
- గత ప్రశ్నపత్రాలను లోతుగా, తార్కికంగా, భావనపరంగా, అన్వయపరంగా, వ్యూహాత్మకంగా పరిశీలిస్తే ప్రశ్నల ఓరియంటేషన్ అర్థమవుతుంది. అలాంటి ప్రశ్నలను వీలైనన్ని ఎక్కువగా ప్రాక్టీస్ చేస్తే మంచిది. అలాగే అలాంటి ప్రశ్నలు ఉన్న మాక్‌టెస్టులనూ రాయాలి.
- ప్రతి ప్రశ్నను సాల్వ్ చేసేందుకు కాలపరిమితిని విధించుకోవాలి. అలా ప్రాక్టీస్ చేస్తూ వేగం పెంచుకోవాలి.

**సీఏ ఫౌండేషన్- సబ్జెక్టులు, మార్కులు (నూతన విధానం)**

| పేపర్ | సబ్జెక్టులు | మార్కులు | వ్యవధి |
|---|---|---|---|
| పేపర్- 1(Nov 9) | ప్రిన్సిపుల్స్ అండ్ ప్రాక్టీస్ ఆఫ్ అకౌంటింగ్ | 100 | 3గంటలు(2PM- 5PM) |
| పేపర్-2(Nov-13) | బిజినెస్ లాస్(60M)/ బిజినెస్ కరస్పాండెన్స్ అండ్ రిపోర్టింగ్ (40M) | 100 | 3గంటలు(2PM- 5PM) |
| పేపర్-3(Nov- 15) | బిజినెస్ మ్యాథమెటిక్స్(40M)/ లాజికల్ రీజనింగ్ (20M)/ స్టాటిస్టిక్స్ (40M) | 100 | 2 గంటలు( 2PM-4PM) |
| పేపర్ -4 | బిజినెస్ ఎకనామిక్స్(60M)/ బిజినెస్ అండ్ కమర్షియల్ నాలెడ్జ్ (40M) | 100M | 2 గంటలు( 2PM-4PM) |

## ఏ సబ్జెక్టు ఎలా చదవాలి

### పేపర్-1

- ప్రిన్సిపుల్స్ అండ్ ప్రాక్టీస్ ఆఫ్ అకౌంటింగ్. 100 మార్కులు
- అకౌంట్స్ సబ్జెక్టు మొత్తం డిస్క్రిప్టివ్‌గా మార్చారు. దీనివల్ల విద్యార్థి సీఏ ఇంటర్, ఫైనల్ దశల్లో డిస్క్రిప్టివ్ పద్ధతిలో చేయాలనుకునే లెక్కలకు ముందుగానే శిక్షణ లభించినట్లు అవుతుంది.
- ప్రతి విద్యార్థికి ఇది ఒక మంచి స్కోరింగ్ సబ్జెక్టు. చాలా సునాయాసంగా 60-70 మార్కులు తెచ్చుకునే అవకాశం ఈ సబ్జెక్టుల్లో ఉంది.
- సీఏలో అకౌంట్స్ అనే సబ్జెక్టు సీఏ ఫౌండేషన్, సీఏ ఇంటర్, సీఏ ఫైనల్ దశల్లో చాలా ప్రాముఖ్యమైనది. కాబట్టి సీఏ కోర్సు త్వరగా క్వాలిఫై కావడానికి ఈ సబ్జెక్టు దోహదపడుతుంది. కాబట్టి అకౌంట్స్‌లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదవాలి.
- లెక్కలను బాగా ప్రాక్టీస్ చేయాలి. మీరు ఎన్ని లెక్కలు ప్రాక్టీస్ చేసినా కూడా పరీక్షల్లో కొద్దిపాటి మార్పులు చేసి ప్రశ్నలు అడుగుతారు. కాబట్టి విద్యార్థులు లెక్కలను బట్టీ పట్టకుండా కాన్సెప్ట్ మీద దృష్టి సారించాలి.
- ఈ సబ్జెక్టులో జర్నల్ ఎంట్రీస్ చాలా ముఖ్యమైనవి. అన్ని చాప్టర్లలోని జర్నల్ ఎంట్రీస్ అన్ని పుస్తకంలో ఒకేచోట రాసుకుంటే పరీక్షలకు సన్నద్ధమవుతున్నప్పుడు పునశ్చరణ తేలికవుతుంది. ప్రతిరోజు అలా రాసుకున్న జర్నల్ ఎంట్రీస్ 15 నిమిషాలపాటు పునశ్చరణ చేసుకోవాలి.
- ఈ పేపర్‌లో ప్రాబ్లమ్స్‌తో పాటు థియరీ ప్రశ్నలు కూడా పరీక్షల్లో అడుగుతారు. కాబట్టి విద్యార్థులు థియరీని నిర్లక్ష్యం చేయకుండా చదవాలి. 80 శాతానికి పైగా మార్కులు సాధించాలనుకునే విద్యార్థులకు థియరీ ప్రశ్నలపై పట్టు సాధించడం చాలా ముఖ్యం.
- **సిలబస్‌లో కొత్తగా తీసుకువచ్చిన చాప్టర్లు:** అకౌంటింగ్ ఫర్ నాట్ ఫర్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్, యావరేజ్ డ్యూ డేట్, అకౌంట్ కరెంట్. వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి.

### పేపర్-2

- బిజినెస్ లాస్, బిజినెస్ కరస్పాండెన్స్ అండ్ రిపోర్టింగ్
- ఈ పరీక్షను డిస్క్రిప్టివ్ పద్ధతిలో నిర్వహిస్తారు. కాబట్టి ఇంగ్లిష్‌పై పట్టుసాధించాలి. ప్రజెంటేషన్ స్కిల్స్ పెంచుకోవాలి.
- గ్రామర్ మీద పట్టు సాధించాలి. సమాధానాల్లో స్పెల్లింగ్, గ్రమటికల్ మిస్టేక్స్ లేకుండా రాయాలి.

### బిజినెస్ లాస్

- దీనికి 60 మార్కులు ఉంటాయి. ఇది డిస్క్రిప్టివ్ పేపర్.
- ఈ పేపర్ వల్ల సీఏ ఇంటర్, సీఏ ఫైనల్‌లోని లా & ఆడిటింగ్ వంటి థియరీ సబ్జెక్టులను చాలా సులువుగా చదవవచ్చు.
- ఒక వ్యాపారస్తునికి వ్యాపారానికి సంబంధించిన చట్టాలపై అవగాహన చాలా అవసరం. అందుకే ఒక బిజినెస్ చేయడానికి కావల్సిన చట్టాలకు సంబంధించిన వివరాలను చాలా వరకు ఈ సబ్జెక్టులో పొందుపర్చారు.
- B.Lawలో 60 మార్కులకు గాను 30 నుంచి 35 మార్కులు తేలికగానే తెచ్చుకోవచ్చు.
- థియరీ, ప్రాక్టికల్ ప్రశ్నలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలి.
- సమాధానం రాసేటప్పుడు చెప్పదలుచుకున్న విషయాన్ని సూటిగా చెప్పండి.
- సీఏ లాంటి ప్రొఫెషనల్ కోర్సులో ప్రశ్నలను యథాతథంగా ఇవ్వకపోవచ్చు. కాబట్టి విద్యార్థులు బట్టీ విధానానికి స్వస్థి పలకాలి. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి చదివితే ప్రశ్నలు ఎలా అడిగినా విద్యార్థులు రాయగలుగుతారు.
- ఒకే ప్రశ్నను షార్ట్ లేదా ఎస్సే లేదా వెరీ షార్ట్ ప్రశ్నలుగా ఎలాగైనా అడగవచ్చు. సమాధానం రాసేటప్పుడు అడిగినన్ని మార్కులకే సమాధానం రాయాలి.
- ఈ సబ్జెక్టుకు రచయితల పుస్తకాలు ఏవీ చదవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఒక రచయిత బుక్‌లో ఒక సమస్యకి సమాధానం ఒక అభిప్రాయం ప్రకారం ఉంటే ఇంకొక బుక్ లేదా ఐసీఏఐ అభిప్రాయం మరోలా ఉండవచ్చు. కాబట్టి ఐసీఏఐ మెటీరియల్‌ను మాత్రమే ప్రామాణికంగా పెట్టుకొని చదివితే మంచింది.

### బిజినెస్ కరస్పాండెన్స్, రిపోర్టింగ్

- దీనిలో 40 మార్కులు ఉంటాయి.
- ఈ సబ్జెక్టులో 10వ తరగతి, ఇంటర్మీడియట్ స్థాయిలో నేర్చుకున్న ఇంగ్లిష్ సబ్జెక్టులోని చాలా అంశాలు పునరావృతం అవుతాయి.
- లెటర్ రైటింగ్, నోట్ మేకింగ్, డ్రాఫ్టింగ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి తదితర అంశాలు సిలబస్‌లో పొందుపర్చారు. విద్యార్థిలో భావవ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ సబ్జెక్టును సిలబస్‌లో చేర్చారు. కాబట్టి విద్యార్థులు భావవ్యక్తీకరణ నైపుణ్యాలపై పట్టుసాధించాలి.
- 'కమ్యూనికేషన్' అనే మొదటి చాప్టర్ చాలా ముఖ్యమైనదిగా చెప్పవచ్చు. కాబట్టి ఆ చాప్టర్‌లోని అన్ని ప్రశ్నలనూ చదవాలి.
- Indirect Speechని direct Speechగా మార్చడానికి Active Voice నుంచి Passive Voiceగా మార్చడానికి సంబంధించిన నిబంధనల గురించి పూర్తి అవగాహన ఉండాలి.
- Letter Writing, Circular Writing, Article Writing, Precis Writing, Note making, Memo Writing కి సంబంధించిన ఫార్మాట్‌ను బాగా సాధన చేయాలి.
- Meeting and Action Taken Report (ATR) after meetings, Complaint and Reply to Complaint Letters వంటివి కూడా బాగా ప్రాక్టీస్ చేయాలి.

### పేపర్-3

- బిసినెస్ మ్యాథమెటిక్స్, లాజికల్ రీజనింగ్, స్టాటిస్టిక్స్
- ఈ పేపర్ ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఉంటుంది.
- స్టాటిస్టిక్స్, రీజనింగ్ అనేవి ఇంటర్మీడియట్‌లో ఏ గ్రూప్ వారికయినా కొత్త సబ్జెక్టులు.
- ఇంటర్మీడియట్‌లో ఏ గ్రూపువారైనా రీజనింగ్‌లో మంచి మార్కులు సంపాదించవచ్చు.
- ఈ పేపర్‌లోని అన్ని సబ్జెక్టుల్లో ఫార్ములాకు చాలా ముఖ్యమైనవి. అన్ని చాప్టర్లకు సంబంధించిన ఫార్ములాలన్నీ ఒక చోట రాసుకుని ప్రతిరోజు 15 నిమిషాలు రివిజన్ చేయాలి. చాలా మంది విద్యార్థులు పరీక్షలో కరెక్టు ఫార్ములా గుర్తురాక మార్కులు పోగొట్టుకుంటున్నారు.

### బిజినెస్ మ్యాథమెటిక్స్

- ఇది 40 మార్కులకు ఉంటుంది.
- ఈ సబ్జెక్టు ఇంటర్మీడియట్ మ్యాథ్స్‌తో పోలిస్తే ఇక్కడ సులభంగా ఉంటుంది.
- ప్రతి చాప్టర్‌లోని సమస్యలను సాధన చేసిన తర్వాత ఆ సమస్యలకు సంబంధించిన సూత్రాలను ఒకటికి రెండుసార్లు చూడకుండా రాస్తే మంచిది.
- ఈ పరీక్షలో MCQsని ప్రాక్టీస్ చేయాలి.
- అన్ని చాప్టర్ల నుంచి ప్రశ్నలు వస్తున్నాయి. కాబట్టి అన్ని చాప్టర్లకి ప్రాధాన్యం ఇవ్వాలి.
- నిడివిగా ఉన్న చాప్టర్ల కంటే, సులభంగా తక్కువ పరిమాణంలో ఉండే చాప్టర్లకు అధిక ప్రాధాన్యం ఇస్తే తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు సాధించవచ్చు.
- ఈ సబ్జెక్టులో ముఖ్యమైన చాప్టర్స్ Derivatives, Integrations, Permutations and Combinations, Ratio and Proportions, Time Value of Money, Matrices.
- కొత్తగా టైమ్ వ్యాల్యూ ఆఫ్ మనీ, మ్యాట్రిక్స్ చాప్టర్లను చేర్చారు. అందువల్ల వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి. టైమ్ వ్యాల్యూ ఆఫ్ మనీ నుంచి సుమారు 13 ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.

### స్టాటిస్టిక్స్

- ఇది 40 మార్కులకు ఉంటుంది.
- ఇంటర్‌లో ఏ గ్రూపు చదివిన విద్యార్థులకైనా స్టాటిస్టిక్స్ సబ్జెక్టు కొత్తదే.
- మ్యాథ్స్ అంటే భయపడే విద్యార్థులు ఇందులో మంచి స్కోర్ చేసుకోవచ్చు. కనీసం 20-30 శాతం ప్రశ్నలు థియరీకి సంబంధించినవి ఉంటాయి. కాబట్టి ఎంసీక్యూలను నిర్లక్ష్యం చేయకూడదు.
- ఈ సబ్జెక్టులో ప్రాబబిలిటీ, థియరిటికల్ డిస్ట్రిబ్యూషన్స్, శాంప్లింగ్, స్టాటిస్టికల్ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ డాటా, టైమ్ సిరీస్ చాప్టర్లు ముఖ్యమైనవి. ఇందులో టైమ్ సిరీస్ చాప్టర్‌ను కొత్తగా చేర్చారు. దీనిపై దృష్టికేంద్రీకరించాలి.

### లాజికల్ రీజనింగ్

- ఈ సబ్జెక్టుకు 20 మార్కులు కేటాయించారు.
- విద్యార్థులకు అనలిటికల్ స్కిల్స్, పరిశీలనా శక్తి పెరుగుతాయని ఈ సబ్జెక్టును సిలబస్‌లో చేర్చారు. ప్రస్తుతం ఏ ఉద్యోగానికి సంబంధించిన పరీక్ష అయినా రీజనింగ్ తప్పనిసరి సబ్జెక్టు. అందువల్ల ఇది సీఏ విద్యార్థులకు భవిష్యత్తులో కూడా ఉపయోగపడుతుంది. అదేవిధంగా ఇంటర్‌లో ఏ గ్రూప్‌వారైనా ఇందులో మంచి మార్కులు సాధించవచ్చు.
- ఈ విభాగంలో మొత్తం ఏడు చాప్టర్లుంటాయి. వాటిలోని ప్రాథమిక అంశాలపై పట్టు సాధించాలి.
- తరగతిగదిలో ఏ రోజు విన్న అంశాలను అదేరోజు చదివితే పునశ్చరణ సులభమవుతుంది.
- లాజికల్ రీజనింగ్‌కి తార్కిక ఆలోచనా విధానం చాలా అవసరం. ఒక ప్రశ్న గురించి మనం ఎంత తార్కికంగా ఆలోచిస్తామనే దాన్నిబట్టి మనం ఎంచుకునే సమాధానం ఆధారపడి ఉంటుంది.

### పేపర్-4


- బిజినెస్ ఎకనామిక్స్, బిజినెస్ అండ్ కమర్షియల్ నాలెడ్జ్.
- ఈ పరీక్ష ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఉంటుంది. ఈ పేపర్‌లో వివిధ రకాల వ్యాపార సంస్థలు, ఆర్థిక లావాదేవీలు, వ్యాపార ప్రారంభ, నిర్వహణ పద్ధతులు, వస్తు ధర నిర్ణయాల గురించి, వ్యాపారానికి సంబంధించి వివిధ అంశాలపై అవగాహన పెరుగుతుంది.

### బిజినెస్ ఎకనామిక్స్

- దీనికి 60 మార్కులు ఉంటాయి.
- ఈ సబ్జెక్టు ద్వారా వ్యాపారంలో ఎకనామిక్స్ ప్రాధాన్యం ఎంత ఉంటుందో తెలుస్తుంది.
- పరీక్షల్లో అడిగే ప్రశ్నల్లో 30-40 ప్రశ్నలు తేలికగాను, నేరుగా అడిగేవిగాను ఉండే అవకాశం ఉంటుంది.
- ఈ సబ్జెక్టులో ప్రాబ్లమ్స్ వస్తే తికమక పడకుండా ఒకటికి రెండుసార్లు ప్రశ్నను చదివి సమాధానం గుర్తించాలి.
- ఇందులో పటాలు ఉన్నాయి. విద్యార్థులు వాటిని వివరించగలరా లేదా అని తెలుసుకునేలా ప్రశ్నలు ఉంటాయి. కాబట్టి వాటిపై శ్రద్ధ వహించాలి.
- నిర్వచనాలు, రచయితల పేర్లు గుర్తుంచుకోవాల్సిన అవసరం లేదు.
- ఇందులో థియరీ ఆఫ్ కన్స్యూమర్ బిహేవియర్, కాస్ట్ అనాలిసిస్, ప్రొడక్షన్ అనాలిసిస్, ప్రైస్ అండ్ అవుట్‌పుట్ డిటర్మినేషన్, బిజినెస్ సైకిల్స్, డిమాండ్ ఫోర్‌కాస్టింగ్ చాప్టర్లు ముఖ్యమైనవి. వీటిలో బిజినెస్ సైకిల్స్, డిమాండ్ ఫోర్‌కాస్టింగ్ చాప్టర్లను కొత్తగా తీసుకువచ్చారు.

### బిజినెస్ అండ్ కమర్షియల్ నాలెడ్జ్

- దీనికి 40 మార్కులు ఉంటాయి. ఇది కొత్తగా తీసుకొచ్చిన సబ్జెక్టు కాబట్టి పరీక్షలో ప్రశ్నలు కఠినంగా రాకపోవచ్చు.
- బేసిక్స్‌పై ఎక్కువ ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. కాబట్టి విద్యార్థులు ఈ సబ్జెక్టు ద్వారా మంచి స్కోర్ చేసుకోవచ్చు.
- ఐసీఏఐ వారి మెటీరియల్ తప్పనిసరిగా చదవాలి.
- దేశంలోని ప్రముఖ కార్పొరేట్ కంపెనీలకు సంబంధించిన వివరాలు సిలబస్‌లో పొందుపర్చారు. బిజినెస్‌కు సంబంధించిన టెర్మినాలజీ, టెక్నికల్ పదాలకు సరైన అర్థం తెలుసుకోవాలి.
- వ్యాపార రంగంలో నిత్యం జరిగే మార్పులను గమనిస్తూ ఉండాలి. దీనికోసం న్యూస్ పేపర్లలో ఉండే బిజినెస్ వార్తలు తప్పనిసరిగా చదవాలి.
- ప్రముఖ వ్యాపార సంస్థలకు సంబంధించి స్థాపించిన ఏడాది, వ్యవస్థాపకులు, చైర్మన్, సీఈఓ, ఎండీ, ఆ సంస్థ నిర్వహించే వ్యాపార లావాదేవీలు వంటి అంశాలకు సంబంధించి ఒక పట్టికలా తయారు చేసుకుని సన్నద్ధమవ్వాలి. వీలైనప్పుడల్లా ఆ పట్టికను చూస్తూ ఉండాలి. సాధ్యమైనన్ని ఎక్కువ ప్రశ్నలను సాధన చేయాలి.
- సీఏ ఫౌండేషన్ పరీక్షలోని చివరి రెండు పేపర్లు 3, 4 ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. వీటిలో ప్రతి నాలుగు తప్పు సమాధానాలకు ఒక మార్కు అంటే ఒక్కో తప్పు జవాబుకు 1/4 మార్కు తీసివేస్తారు. కాబట్టి తెలిసిన వాటికే జవాబులు రాయాలి.



## విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలు

- పరీక్షకు ఇంకొద్దిరోజుల కాలవ్యవధి మాత్రమే ఉంది. నేర్చుకోవాల్సిన అంశాలను ప్రాధాన్య క్రమంలో చదవాలి.
- మీరు చదువుకునే ప్రదేశాన్ని మార్చకండి.
- రోజుకు 10 నుంచి 12 గంటల పాటు ప్రిపరేషన్‌కు కేటాయించండి.
- ఒక టైమ్ టేబుల్ తయారు చేసుకోవాలి. అంటే ఏ సమయంలో ఏ సబ్జెక్టు, ఏ చాప్టర్ చదవాలని. అంతేకాని ఎప్పుడుపడితే అప్పుడు, ఏది పడితే అది చదవద్దు. ఒక క్రమ పద్ధతిలో చదివితే సీఏ ఫౌండేషన్ పాసవడం పెద్ద కష్టమేమీ కాదు.
- ఏ సబ్జెక్టు అయితే కష్టమనుకుంటారో ఆ సబ్జెక్టుని ఎక్కువ సేపు చదవండి. అంతేగాని వచ్చిన సబ్జెక్టునే చదువుతూ పోతే రాని సబ్జెక్టుని చదవడానికి సమయం సరిపోదు. మెయిన్ పరీక్ష పాస్ కావాలంటే పూర్తిగా అన్ని సబ్జెక్టులు కలిపి 50 శాతం మార్కులే కాకుండా సబ్జెక్టు వైజ్‌గా కూడా 40 శాతం మార్కులు సాధించాలి. అప్పుడే పాసైనట్లు పరిగణిస్తారు. కాబట్టి అన్ని సబ్జెక్టులకు కనీస ప్రాధాన్యం ఇవ్వాలి.
- రెండు పేపర్లలో 60 కంటే ఎక్కువ మార్కులు సాధించి మిగతా రెండు పేపర్లలో కనీసం 40 మార్కులు సాధించిన ఒక విద్యార్థి సునాయాసంగా సీఏ ఫౌండేషన్ పరీక్ష పాసవచ్చు.
- ఒక 'డౌట్స్ బుక్' పెట్టుకోండి. మీకు వచ్చిన డౌట్స్ ఆ పుస్తకంలో రాయండి. మీ డౌట్స్‌ని చదువుకునే సమయంలో మీరే నివృత్తి చేసుకోండి లేదా మీ ఫ్రెండ్స్‌ని అడిగి నివృత్తి చేసుకోండి. అప్పటికీ మీ డౌట్ నివృత్తి కాకపోతే ఫ్యాకల్టీని అడిగి క్లారిఫై చేసుకోండి.
- ప్రతి 90 నిమిషాల తర్వాత మీరు చదువుతున్న సబ్జెక్టును మార్చండి. అంటే చదువుతున్న సబ్జెక్టును 90 నిమిషాలకు మార్చి మార్చి చదవండి. దీనివల్ల ఏకాగ్రత పెరుగుతుంది.
- ఒకేసారి అన్ని సబ్జెక్టులు చదవకుండా వీలైనంతవరకు సబ్జెక్టులన్నిటిని రెండు విభాగాలుగా విభజించండి. మొదటి భాగంలో రెండు పేపర్లు, రెండో భాగంలో రెండు పేపర్లు ఉండేలా చూసుకోండి. మొదటి భాగంలో రెండు పేపర్లను ఎంచుకునేటప్పుడు ఒకటి మీకు బాగా వచ్చిన పేపర్, ఒకటి రాని పేపర్ ఎంచుకోవాలి. అలానే రెండో భాగంలోని రెండు పేపర్లలో కూడా ఒకటి బాగా వచ్చిన పేపర్, ఒకటి మీకు రాని పేపర్ ఎంచుకోవాలి.
- మొదటి రోజు మొదటి భాగంలోని రెండు సబ్జెక్టులు ప్రిపేర్ అయితే రెండో భాగంలోని రెండు పేపర్లు ప్రిపేరవ్వాలి. అలా పేపర్లు మారుస్తూ చదవండి తప్పా ఒక సబ్జెక్టు మొత్తం పూర్తయ్యాక మరొక సబ్జెక్టు చదవడమనేది సరైన పద్ధతి కాదు.
- మీరు ఇన్నాళ్లు టెక్స్ట్‌బుక్స్ లేదా ఏదైనా సీఏ ఫౌండేషన్‌కు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ని చదివి ఉంటే వాటినే మళ్లీ చదవండి. కొత్త స్టడీ మెటీరియల్ లేదా పాఠ్యపుస్తకాలను మాత్రం చదవద్దు. అలా చేస్తే కన్‌ఫ్యూజ్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఉదాహరణకు B.Law సబ్జెక్టులోని కొన్ని కేస్ స్టడీస్ ఒక టెక్స్ట్‌బుక్‌లో ఒకలా మరో టెక్స్ట్‌బుక్‌లో మరోలా ఉంటుంది. మీరు ఐసీఏఐ వారి స్టడీ మెటీరియల్‌నే ప్రామాణికంగా తీసుకోండి. సీఏ ఫౌండేషన్‌లోని Accounts& B.Law సబ్జెక్టులు చాలా ముఖ్యమైనవి. సీఏ ఫౌండేషన్ మొదటి ప్రయత్నంలోనే పాస్ కావాలంటే ఈ రెండు సబ్జెక్టులపై మంచి పట్టు ఉండాలి. ప్రిపరేషన్ సయమంలో ఈ సబ్జెక్ట్స్‌కు సింహభాగం కేటాయించండి.
- మార్కెట్‌లో లభించే వివిధ రకాల టెక్స్ట్‌బుక్స్ కన్నా ఐసీఏఐ జారీ చేసే మెటీరియల్‌కే ప్రాధాన్యం ఇవ్వాలి.
- సీఏ ఇన్‌స్టిట్యూట్ మెటీరియల్‌లోని ఏ ఒక్క ప్రశ్నను వదలవద్దు. అన్ని ప్రశ్నలు చదవాలి.
- సీఏ ఇన్‌స్టిట్యూట్ ప్రతి పరీక్షకు ఎంటీపీలు, ఆర్‌టీపీలు విడుదల చేస్తాయి. ఆర్‌టీపీలో ప్రతి చాప్టర్ నుంచి ముఖ్యమైన ప్రశ్నలు ఇస్తారు. ఎంటీపీ అంటే మోడల్ పేపర్స్ లాంటివి.
- 2018, నవంబర్, 2019, మే, నవంబర్‌కు సంబంధించిన మోడల్, రివిజన్ టెస్ట్ పేపర్లను సేకరించుకుని చదవాలి.
- సీఏ ఫౌండేషన్ పరీక్షలు ఇప్పటికి 3 సార్లు జరిగాయి. ఆ ప్రశ్న పత్రాలను సేకరించి ప్రిపేర్ అవండి.
- ప్రాబ్లమేటిక్ పేపర్ ఏదైన సన్నద్ధమయ్యేటప్పుడు కేవలం ప్రశ్నలు చూస్తే చాలదు. ప్రాబ్లమ్స్‌ను బాగా ప్రాక్టీస్ చేయాలి.
- మీరు చదివే పుస్తకాల్లోగాని లేదా ఐసీఏఐ మోడల్ టెక్స్ పేపర్లలో ఉన్న MCQ'ల పక్కన కీ (answer) రాయకండి. అలా చేస్తే రివిజన్ చేసుకునే సమయంలో ఆ ఎంసీక్యూకి సంబంధించిన ఆన్సర్ పక్కనే ఉండటంవల్ల ఆ ఎంసీక్యూ జవాబు విశ్లేషించడానికి వీలుండదు. మీరు ఆ ఎంసీక్యూ మీద మళ్లీ ఏకాగ్రత పెట్టలేరు.
- ప్రాక్టీస్ చేస్తున్న క్రమంలో తప్పులను విశ్లేషించుకోవాలి. కష్టంగా అనిపిస్తున్న, వేగాన్ని నియంత్రిస్తున్న విషయాలను గ్రహించి ఎప్పటికప్పుడు సరిదిద్దుకోవాలి.
- తెలియని ప్రశ్నల్లో కూడా సులువుగా నేర్చుకోగల ప్రశ్నలు ఏమున్నాయో తెలుసుకోవాలి. వాటిని చదవడానికి ప్రయత్నించాలి.
- క్యాలిక్యులేటర్‌ను స్పీడ్‌గా ఉపయోగించేలా క్యాలిక్యులేటర్ టైపింగ్ ప్రాక్టీస్ చేయండి. ఒక మంచి కంపెనీకి సంబంధించిన క్యాలిక్యులేటర్‌ను ముందే కొనండి. కనీసం రోజుకు 15 నిమిషాలు పైనా క్యాలిక్యులేటర్‌పై స్పీడ్ టైపింగ్ ప్రాక్టీసు చేయండి. మీరు ఏ క్యాలిక్యులేటర్‌పై ప్రాక్టీసు చేశారో అదే క్యాలిక్యులేటర్‌ను పరీక్షా సమయంలో తప్పనిసరిగా ఉపయోగించండి. ఎట్టి పరిస్థితిల్లోనూ చిన్నసైజు క్యాలిక్యులేటర్‌ను వాడవద్దు. చిన్న క్యాలిక్యులేటర్ అయితే ఫింగరింగ్ సరిగా రాదు. చిన్న క్యాలిక్యులేటర్ వాడటంవల్ల పరీక్షలో అసౌకర్యంతో పాటు, సమయం కూడా వృథా అవుతుంది. సీఏ ఫౌండేషన్ పరీక్షలో ఎలక్ట్రానిక్ క్యాలిక్యులేటర్ వాడరాదు.
- తుది పరీక్ష ఏ సమయంలో జరుగుతుందో అదే సమయంలో నమూనా పరీక్షలు అలవాటు చేసుకోవాలి.



మట్టుపల్లి ప్రకాశ్
మాస్టర్ మైండ్స్
హైదరాబాద్
9248733323

epaper.ntnews.com

## నవంబర్ 20 నుంచి ప్రపంచ సినిమా పండుగ

**28 వరకు గోవాలో ఇఫీ గోల్డెన్‌జూబ్లీ వేడుకలు**

**హైలైట్‌గా అమితాబ్ ప్రముఖ చిత్రాల ప్రదర్శన**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** నవంబర్ 20 నుంచి 50వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం (ఇఫీ) గోవాలో వారం రోజుల పాటు జరుగనుంది. ఇందులో వివిధ దేశాలకు చెందిన సుమారు 250 సినిమాలను ప్రదర్శించనున్నారు. ఈ గోల్డెన్ జుబ్లీ సినిమా పండుగలో రష్యా భాగ్యస్వామ్య దేశంగా ఉండనున్నది. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు పొందిన అమితాబ్‌బచ్చన్ గౌరవార్థం ఆయన నటించిన 7-8 ప్రముఖ చిత్రాలను ఈ సందర్భంగా ప్రదర్శించనున్నట్లు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ ఆదివారం తెలిపారు. భారతీయ భాషలకు చెందిన 26 చలన చిత్రాలు, 15 డాక్యుమెంటరీలు ప్రదర్శనకు ఎంపిక అయ్యాయని చెప్పారు. యూరి, సూపర్ 30, బదాయి హో, గల్లీ బాయ్, జల్లికట్టు వంటి సూపర్ హిట్ చిత్రాలు ఇందులో ఉన్నట్లు తెలిపారు. గుజరాతీ డాక్యుమెంటరీ 'హెల్లారో'ను మొదటగా ప్రదర్శించనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే 50 ఏండ్ల ప్రపంచ సినిమా పండుగ నేపథ్యంలో 50 ఏండ్ల నాటి వివిధ భాషలకు చెందిన 12 ప్రముఖ సినిమాలను కూడా ఈ సందర్భంగా ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. ఈ చిత్రోత్సవంలో తొలిసారి వినికిడిలోపం ఉన్న దివ్యాంగుల కోసం ఆడియో చిత్రాలను ప్రదర్శించనున్నట్లు జవదేకర్ తెలిపారు. సినీ రంగానికి చెందిన ప్రముఖ నటులతో పాటు సుమారు పది వేల మంది సినీ అభిమానులు ఈ సినిమా వేడుకల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

## బీఎస్‌ఎఫ్ మాజీ పైలట్ సంగ్వాన్ రాజీనామా

**అమిత్ షా విమానాన్ని నడుపడానికి అబద్ధపు మెయిల్స్ పంపిన కమాండర్**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** నకిలీ ఈ-మెయిళ్లతో మోసగించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమానాన్ని నడుపడానికి ప్రయత్నించిన బీఎస్‌ఎఫ్ మాజీ వింగ్ కమాండర్ జే ఎస్ సంగ్వాన్ తన సర్వీసుకు రాజీనామా చేశారు. సెప్టెంబర్ మొదటి వారంలో సంగ్వాన్ తన రాజీనామా లేఖను పంపించారని, అయితే, ఆయనపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో రాజీనామాపై ఇంకా తాము ఏ నిర్ణయం తీసుకోలేదని ఓ బీఎస్‌ఎఫ్ సీనియర్ అధికారి పేర్కొన్నారు. అమిత్ షా విమానాన్ని నడుపడానికి సంగ్వాన్ పేరును సిఫారసు చేస్తూ ఎల్&టీ సంస్థకు బీఎస్‌ఎఫ్ ఎయిర్ వింగ్ నుంచి పలు మెయిల్స్ వెళ్లాయి. సంగ్వాన్‌కు 4,000 గంటల పాటు విమానాల్ని నడిపిన అనుభవం ఉన్నదని ఆ మెయిల్స్ సారాంశం. అయితే, సహచర సీనియర్ అధికారి మెయిళ్లను అనుకరిస్తూ సంగ్వాన్ సదరు మెయిళ్లను పంపాడని, ఆయనకు వీఐపీల విమానాన్ని నడిపే అర్హత లేదని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. దీంతో ఆయనపై నేర విచారణ ప్రారంభమైంది. కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న సంగ్వాన్ పలు పురస్కారాలను అందుకున్నారు. కాగా, వీఐపీలు ప్రయాణించే విమానాల్ని నడుపాలంటే కనీసం 1000 గంటల పాటు విమానాన్ని నడిపిన అనుభవం ఉండాలి.



# 4.16 ఎకరాలు మాయం

- రికార్డులో ఉన్న 2.12 ఎకరాలకు అందని పాస్‌పుస్తకం
- విరాసత్‌చేయకుండా తిప్పలుపెడుతున్న రెవెన్యూ సిబ్బంది
- 'ధర్మగంట'ను ఆశ్రయించిన కామారెడ్డి జిల్లావాసి చక్రపాణి

ధర్మగంట



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రెవెన్యూ అధికారుల తీరుతో వారసత్వ భూమికి రక్షణ లేకుండాపోయింది. రెవెన్యూ నిర్లక్ష్యం కారణంగా రికార్డుల్లోనుంచి కొంత భూమి మాయమవగా, రికార్డుల్లో ఉన్న మిగిలిన భూమికి అధికారులు పాస్‌బుక్ ఇవ్వకుండా బాధితులను కార్యాలయాల చుట్టూ ఏండ్ల తరబడి తిప్పుకొంటున్నారు. విసిగిపోయిన కామారెడ్డి జిల్లా బాధితుడు చక్రపాణి 'ధర్మగంట'ను ఆశ్రయించారు.

నా పేరు లచ్చపేట చక్రపాణి. మాది కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఘనపూర్ గ్రామం. మా తల్లిదండ్రులు రత్నమ్మ, వెంకటేశం. మేము నలుగురం (చక్రపాణి, శ్రీనివాస్, రవీందర్, చంద్రమౌళి) అన్నదమ్ములం. ఘనపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 64/8లో మా తండ్రి పేరిట 4.16 ఎకరాల భూమి, మా సోదరుడు చంద్రమౌళి పేరిట సర్వే నంబర్ 64/7లో 2.12 ఎకరాల భూమి ఉండేది. సదరు భూమి వారికి వారసత్వంగా సంక్రమించింది. 1998లో మా తండ్రి మరణించడంతో ఆయన పేరిట ఉన్న 4.16 ఎకరాల భూమిని మా తల్లి రత్నమ్మ పేరిట నమోదుచేశారు. ఆ తర్వాత కొన్నేండ్లకు మా సోదరుడు చంద్రమౌళి కూడా మరణించడంతో ఆయన పేరిట ఉన్న 2.12 ఎకరాల భూమిని కూడా మా తల్లి పేరిటే నమోదుచేశారు. ఈ మొత్తం భూమికి సంబంధించిన పాస్‌పుస్తకం కూడా మా తల్లి పేరిట రెవెన్యూ అధికారులు జారీచేశారు. పహాణీ రికార్డుల్లోనూ మా తల్లి పేరు నమోదుచేశారు. 2012లో మా తల్లి కూడా మరణించగా, మా అన్నదమ్ముల పేరిట విరాసత్ చేయించుకుందామని రెవెన్యూ కార్యాలయానికి వెళ్లాం. వీఆర్వోకు, ఎమ్మార్వోకు ఎన్నోసార్లు దరఖాస్తు చేశాం. కానీ వారు పట్టించుకోలేదు. ఆ భూమి మా పేరిటే లేదని అధికారులు దాటవేశారు. అప్పుడు రికార్డులను ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. మా తల్లి పేరిట 64/8 సర్వే నంబర్‌లో ఉన్న 4.16 ఎకరాల భూమి అసలు రికార్డుల్లోనే లేదు. 2008 వరకు మా తల్లి పేరిటే ఉన్నా.. ఆ తర్వాత మాయంచేశారు. సర్వే నంబర్ 64/7లో ఉన్న 2.12 ఎకరాల భూమి పహాణీ రికార్డుల్లో ఉన్నా ఆ భూమికి కూడా పాస్‌పుస్తకం జారీచేయకుండా ఇబ్బంది పెడుతున్నారు. మా తల్లి పేరిట ఉన్న భూమి రికార్డుల్లోనుంచి ఎలా మాయమైందని రెవెన్యూ అధికారులను ప్రశ్నించినా స్పందించలేదు. అసలు మాకు భూమే లేదంటూ దబాయించారు. సర్వేచేసి రికార్డులు సరిచేయాలని ఎమ్మార్వోను కోరినా సమస్యను పరిష్కరించడంలేదు. కొంత భూమిని రికార్డుల్లోనుంచి తొలగించడమే కాక, రికార్డుల్లో ఉన్న భూమికి కూడా పాస్‌పుస్తకం మంజూరు చేయకపోవడం దారుణం. ఇప్పటికే మూడు విడుతల రైతుబంధు నష్టపోయాం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు విచారించి, రికార్డులు సరిచేయాలి. వెంటనే తమ మొత్తం భూమికి సంబంధించిన పాస్‌పుస్తకాలు మంజూరు చేయాలి.

**మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తా**

నేను మాచారెడ్డికి తాసిల్దార్‌గా వచ్చి రెండు నెలలే అవుతున్నది. ఈ సమస్య నాదృష్టికి రాలేదు. వారి వద్ద ఉన్న ఆధారాలన్నీ తీసుకొని వస్తే పరిశీలిస్తాం. భూమి వారిదే అయితే పాస్‌పుస్తకాలు జారీచేస్తాం. రెండు, మూడురోజుల్లో వారి సమస్యను పరిష్కరిస్తాం.

**- శ్రీనివాస్, మాచారెడ్డి తాసిల్దార్**

# మహారాష్ట్ర, హర్యానాపై బీజేపీ గురి


- 370 అధికరణం రద్దు.. దేశమంతా ఎన్ఆర్సీ
- మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రచారాస్త్రాలు
- మెజారిటీ స్థానాలను గెలుచుకునే వ్యూహంలో కమలనాథులు




**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** ఈ నెల 21న జరిగే మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జాతీయ ప్రాధాన్య అంశాలే అధికార బీజేపీ ప్రధాన ప్రచారాస్త్రాలు కానున్నాయి. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేకప్రతిపత్తినిచ్చే 370వ అధికరణం రద్దు, దేశవ్యాప్తంగా జాతీయ పౌర జాబితా (ఎన్ఆర్సీ), అవినీతికి వ్యతిరేకంగా మోదీ సర్కార్ చేపట్టిన చర్యలే ప్రధానంగా ప్రచారం సాగనున్నది. ప్రధాని నరేంద్రమోదీ మహారాష్ట్రలో 10, హర్యానాలో నాలుగైదు సభల్లోనూ, కేంద్ర హోంమంత్రి-బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా రెండు రాష్ట్రాల్లోనూ రెండేసి సభల్లో పాల్గొననున్నారు. అవసరాన్ని బట్టి ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా అదనపు సభల్లో పాల్గొనే అవకాశం ఉందని బీజేపీ నేత ఒకరు తెలిపారు. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై ప్రజల నుంచి చాలా ప్రోత్సాహకర వాతావరణం నెలకొన్నదని బీజేపీ అధిష్ఠానానికి ఫీడ్‌బ్యాక్ అందింది. ఇక అవినీతికి పాల్పడిన సీనియర్ విపక్ష నేతలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపైనా ప్రజలు సానుకూలంగా ఉన్నారని బీజేపీ నాయకత్వానికి నివేదికలు అందాయి. కానీ తమ నేతలపై అవినీతి కేసుల నమోదు అధికార పార్టీ కక్ష సాధింపు చర్య అని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వ్యతిరేకించినా 370 అధికరణాన్ని రద్దుచేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయానికి ప్రజాదరణ లభించడంతో ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు సర్కార్ నిర్ణయానికి మద్దతు పలికారని బీజేపీ నేత ఒకరు తెలిపారు. కాంగ్రెస్ వంటి విపక్ష పార్టీలు ఆత్మరక్షణలో పడ్డాయన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలతోపాటు బీజేపీ అగ్ర నాయకత్వం రెండు రాష్ట్రాల్లోనూ తిరిగి విజయం ఖాయమని ధీమాగా ఉన్నది. మహారాష్ట్ర, హర్యానా సీఎంలు దేవేంద్ర ఫడ్నవీస్, మనోహర్‌లాల్ ఖట్టర్ నిజాయితీగా వ్యవహరిస్తూ క్లీన్ ఇమేజ్ సంపాదించుకున్నారని, దీనికి తోడు జాతీయ అంశాలే ప్రధానంగా ప్రచార బరిలోకి దిగితే భారీ మెజారిటీతో విజయం సాధించగలమని బీజేపీ విశ్వసిస్తున్నది. 288 స్థానాల మహారాష్ట్ర అసెంబ్లీలో 220, 90 స్థానాలు గల హర్యానా అసెంబ్లీలో 75 స్థానాలను గెలుచుకోవాలని కాషాయ పార్టీ లక్ష్యాలుగా నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది. 2014 ఎన్నికల్లో మహారాష్ట్రలో 122, హర్యానాలో 47 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. ఈ రెండు రాష్ట్రాల్లో విజయం సాధిస్తే తదుపరి జార్ఖండ్, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో దూసుకెళ్లవచ్చునని కమలనాథుల అంచనా. ప్రత్యేకించి దేశ రాజధాని ఢిల్లీలో ప్రత్యర్థులు స్థానిక అంశాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నాయి. మహారాష్ట్ర, హర్యానాల్లో బీజేపీ గెలుపొందేందుకు సానుకూల అంశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు. అత్యధిక స్థానాల్లో విజయం దిశగా ప్రచారబరిలో దూసుకెళ్లడం ద్వారా రాజకీయ ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని భావిస్తున్నారు. మరోవైపు పూర్తిగా గందరగోళంలో చిక్కుకున్న విపక్ష పార్టీలు కోలుకోవడం కష్టమేనని విశ్లేషకులు చెబుతున్నారు.

## భావప్రకటనా స్వేచ్ఛకు పాతర

**సెలబ్రిటీలపై కేసును ఖండించిన కేరళ చలనచిత్ర అకాడమీ**



**తిరువనంతపురం, అక్టోబర్ 6:** మూకదాడుల పట్ల ఆందోళన వ్యక్తంచేస్తూ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖరాసిన ప్రముఖ సినీ దర్శకుడు అదూర్ గోపాలకృష్ణన్, మరో 49 మంది సెలబ్రిటీలపై బీహార్‌లోని ముజఫర్‌పూర్‌లో దేశద్రోహ కేసు నమోదుచేయడాన్ని కేరళ చలన చిత్ర అకాడమీ ఖండించింది. సినీదర్శకులు, సాంస్కృతిక కళాకారులపై కేసు నమోదుచేయడం రాజ్యాంగం కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛను అడ్డంగా ఉల్లంఘించడమేనని పేర్కొన్నది. 'సినిమాల్లో మానవతా విలువలకు పెద్దపీటవేసే కొద్దిమందిలో అదూర్ గోపాలకృష్ణన్ ఒకరు. దేశంలో మూకదాడులు పెరుగుతుండటంపై ఆందోళన వ్యక్తంచేసిన వారిపై కేసు నమోదుచేయడం నాగరిక సమాజానికి మంచిదికాదు' అని కేరళ చలనచిత్ర అకాడమీ ఓ ప్రకటనలో పేర్కొన్నది. అసమ్మతిని వ్యక్తంచేస్తున్న వారి గొంతును ప్రభుత్వం నొక్కేస్తున్నదని అకాడమీ విమర్శిస్తూ.. అదూర్ గోపాలకృష్ణన్‌కు సంఘీభావాన్ని ప్రకటించింది. మరోవైపు ఈ కేసు నమోదు చేయడాన్ని సీపీఎం కూడా ఖండించింది. దేశంలో పెరుగుతున్న నిరంకుశత్వాన్ని ప్రతిబింబిస్తున్న ఈ కేసును వెంటనే కొట్టివేయాలని సీపీఎం పొలిట్‌బ్యూరో ఆదివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేసింది.

## బంగ్లాదేశ్ ప్రధానిని కలుసుకున్న ప్రియాంక

**సోనియా, మన్మోహన్‌తో హసీనా భేటీ**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** మన దేశంలో నాలుగు రోజుల పర్యటన జరుపుతున్న బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాను కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకా గాంధీ ఆదివారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను హత్తుకొని దిగిన ఫొటోను ప్రియాంకా గాంధీ ట్విట్టర్‌లో షేర్ చేశారు. హసీనా గొప్ప స్ఫూర్తిప్రదాత అని, ఆమెను మరోసారి కలుసుకునేందుకు చాలాకాలం నుంచి ఎదురుచూస్తున్నానని ప్రియాంక తెలిపారు. అంతకుముందు హసీనా ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ తాత్కాలిక అధ్యక్షురాలు సోనియా గాంధీని, ఆ పార్టీ నాయకుడు ఆనంద్‌శర్మను కలుసుకున్నారు. ఇరు దేశాలకు సంబంధించిన వివిధ అంశాలపై వీరు చర్చలు జరిపారు. బంగ్లాదేశ్ ప్రధాని పీఠాన్ని అత్యధిక కాలంపాటు అధిష్ఠించిన నేతగా చరిత్ర సృష్టించిన హసీనా 2009లో రెండోసారి అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే.



హసీనాను ఆలింగనం చేసుకున్న ప్రియాంక గాంధీ, పక్కన మన్మోహన్‌సింగ్

## సైనిక్ ఆరాంఘర్‌లో పాతవస్తువుల వేలం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** సైనిక్ ఆరాంఘర్‌లోని పనికిరాని పాత ఫర్నీచర్, కంప్యూటర్ విడిభాగాలు, ఇతరవస్తువులను ఈ నెల 16న వేలం వేయనున్నారు. సోమాజిగూడ సైనిక ఆరాంఘర్ కాంప్లెక్స్‌లో వేలం నిర్వహించనున్నట్టు సైనిక్‌వెల్ఫేర్ డైరెక్టర్ కల్నల్ పీ రమేశ్‌కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వ్యక్తులు ఇతర వివరాలకు తమ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన కోరారు.

## జనసేనకు మరో షాక్

**అమరావతి:** ఏపీలో జనసేనకు మరో షాక్ తగిలింది. ఒక్కో నేత ఆ పార్టీని వీడుతున్నారు. జనసేన నాయకుడు ఆకుల సత్యనారాయణ ఈ నెల 8న ఏపీ సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరనున్నారు. మరోనేత, గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య జనసేనకు గుడ్‌బై చెప్పారు. జనసేన తరపున పెందుర్తి నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసిన వెంకట్రామయ్య పార్టీకి రాజీనామా చేశారు.

## బాలుడి ప్రాణంతీసిన చేపలవేట

**ఖానాపూర్:** చేపలవేట సరదా ఓ బాలుడి ప్రాణంతీయగా.. మరో బాలుడికి తృటిలో ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటన నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో ఆదివారం చోటుచేసుకుంది. ఖానాపూర్‌లోని శ్రీరాంనగర్‌కు చెందిన ఎడ్ల మహేశ్ (8), సాయినిఖిల్‌గౌడ్ (10) స్నేహితులు. వీరు స్థానిక అంబేద్కర్ నగర్ వద్ద సదర్‌మట్ కాల్వ మెట్లపై ఆదివారం సాయంత్రం గుడ్డసాయంతో సరదాగా చేపలు పట్టేందుకు ప్రయత్నించి జారి నీటిప్రవాహంలో కొట్టుకుపోయారు. స్థానికులు గమనించి సాయినిఖిల్‌గౌడ్‌ను కాపాడారు. అప్పటికే మహేశ్ నీటిలో మునిగిపోవడంతో ఆచూకీ లభించలేదు. సాయంత్రం అంబేద్కర్‌నగర్ శివారులో నీటిలోని తీగల్లో మహేశ్ మృతదేహం లభించింది. మృతుడి తండ్రి ఎడ్ల శ్రీధర్ బతుకుదెరువు కోసం గల్ఫ్‌కు వెళ్లారు. కొడుకు మరణవార్త తెలియడంతో దుబాయ్ నుంచి ఆయన స్వదేశానికి పయనమైనట్టు తెలిసింది. పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు.

# వర్గీకరణపై ఏదీ చిత్తశుద్ధి?

- నిబద్ధత ఉంటే బీజేపీపై పోరాడాలి
- హుజూర్‌నగర్‌లో ఓట్లు అమ్ముకోవాలని చూస్తున్నారు
- మందకృష్ణపై ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి విమర్శ



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఎస్సీ వర్గీకరణపై మందకృష్ణ మాదిగకు చిత్తశుద్ధి ఉంటే బీజేపీపై పోరాటం చేయాలని టీఆర్‌ఎస్ నాయకులు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి సవాల్ విసిరారు. అఖిలపక్షాన్ని ప్రధాని వద్దకు తీసుకుపోయేలా సీఎం కేసీఆర్‌ను ఒప్పిస్తానని, హుజూర్‌నగర్‌లో టీఆర్‌ఎస్ పార్టీకి మద్దతు ఇస్తావా అని మందకృష్ణ మాదిగను ప్రశ్నించారు. హుజూర్‌నగర్ ఎన్నికల్లోపే ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకుపోవాలనే నెపంతో మాదిగల ఓట్లను బీజేపీ, కాంగ్రెస్‌లకు అమ్ముకోవాలని మందకృష్ణ చూస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణభవన్‌లో ఆదివారం మీడియాతో పిడమర్తి రవి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ వందరోజుల్లో చేస్తామని 2014 ఎన్నికల్లో బీజేపీ హామీ ఇచ్చిందని, ఆ పార్టీని మందకృష్ణ మాదిగ ఎందుకు నిలదీయడంలేదని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్‌తోనే మాదిగలకు న్యాయం సాధ్యమని, వర్గీకరణపై అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, ప్రధానమంత్రిని కలిసి వినతిపత్రం అందచేశారని ఆయన గుర్తుచేశారు. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ రిజర్వేషన్లపై సమీక్ష పేరుతో రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్ర చేస్తున్నారని, మందకృష్ణ మాదిగ వారిని సమర్థిస్తున్నారని ఆయన విమర్శించారు. వర్గీకరణ విషయంలో మందకృష్ణ సీఎం కేసీఆర్‌పై చేస్తున్న దుష్ప్రచారాన్ని నిలిపివేయాలని కోరారు.

## శ్రీవారిని దర్శించుకున్న మంత్రి గంగుల



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్ ఆదివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం నైవేద్య విరామ సమయంలో స్వామి వారి మూలవిరాట్టును దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో మంత్రి గంగులకు వేద పండితులు ఆశీర్వచనం అందించారు. టీటీడీ అధికారులు స్వామివారి పట్టువస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ శ్రీవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉన్నదన్నారు.




## నటనకు ఎస్వీఆరే ప్రేరణ

**విగ్రహావిష్కరణలో హీరో చిరంజీవి**

**తాడేపల్లిగూడెం:** ఎస్వీ రంగారావు వంటి గొప్ప నటుడు తెలుగువారు కావడం మన అదృష్టమని, ఆయన నటనే తనకు ప్రేరణ అని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఎస్వీఆర్‌ను చూసే నటుడిని కావాలని మద్రాస్ వెళ్లినట్టు వెల్లడించారు. ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం హౌసింగ్ బోర్డు సెంటర్లో నెలకొల్పిన ఎస్వీ రంగారావు 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని చిరంజీవి ఆదివారం ఆవిష్కరించారు.

# ప్రకాశ్ అంబేద్కర్ అరెస్ట్, విడుదల

- ఆరే కాలనీలో చెట్ల నరికివేతను అడ్డుకునే వారి గొంతు నొక్కేస్తున్నారు
- మహారాష్ట్ర ప్రభుత్వంపై అంబేద్కర్ మండిపాటు
- అన్ని రూపాల్లో ఆందోళన కొనసాగుతుందని వెల్లడి
- 29 మంది ఆందోళనకారులకు బెయిల్ మంజూరు



ప్రకాశ్ అంబేద్కర్‌ను అరెస్ట్ చేసి తీసుకెళ్తున్న పోలీసులు

**ముంబై, అక్టోబర్ 6:** దళిత నాయకుడు, వంచిత్ బహుజన్ అఘాదీ (వీబీఏ) అధినేత ప్రకాశ్ అంబేద్కర్‌ను ముంబై పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. మెట్రో రైలు కార్ షెడ్ నిర్మాణం కోసం ముంబైలోని గోరేగావ్ సబర్బన్ ప్రాంతం ఆరేకాలనీలోని చెట్లను నరికివేయడాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న వారికి మద్దతుగా ఆ కాలనీకి వెళ్లిన ప్రకాశ్ అంబేద్కర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆరే కాలనీ పరిధిలో ఆందోళన చేయకుండా నిరోధించేందుకు శనివారం నుంచి 144 సెక్షన్‌ను అమలులోకి తెచ్చారు. ఈ నేపథ్యంలో కాలనీ వద్దకు వెళ్లిన ప్రకాశ్ అంబేద్కర్‌ను అరెస్ట్ చేసి కొద్ది సేపటి తర్వాత విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చెట్లు నరికి వేయడాన్ని నిరసిస్తూ ఆందోళన తెలుపుతున్న వారి గొంతు నొక్కివేసేందుకు ప్రభుత్వం తనకు గల అర్థబలాన్ని వినియోగిస్తున్నదని మండిపడ్డారు. 'గాలిని శుద్ధి చేసేందుకు, అరేబియా సముద్రం నుంచి వచ్చే చల్లని గాలులను అడ్డుకుని ముంబై నగరంలో గాలిని శుద్ధి చేసేందుకు ఆరే కాలనీ పరిధిలోని అడవి సహకరిస్తుంది' అని వ్యాఖ్యానించారు. ఆరే కాలనీ ప్రాంత అడవిని రక్షించేందుకు జరిగే ఆందోళనకు తన మద్దతు కొనసాగుతుందన్నారు. ఇప్పటికే 700 చెట్లను నరికివేశారని, అన్ని రూపాల్లోనూ తాము చెట్ల నరికివేతను అడ్డుకుంటామని ప్రకాశ్ అంబేద్కర్ స్పష్టం చేశారు. మరోవైపు పోలీసులు శనివారం అరెస్ట్ చేసిన 29 మంది నిరసన కారులకు ముంబై కోర్టు ఆదివారం బెయిల్ మంజూరు చేసింది. ఆందోళనకారుల్లో విద్యార్థులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మీడియాతో మాట్లాడుతూ పోలీసుల అత్యుత్సాహంపై మండిపడ్డారు. నెల్సన్ లోపేజ్ అనే కార్యకర్త మాట్లాడుతూ నిరసన కారులను పోలీసులు ఎందుకు నేరస్థుల్లా చూస్తున్నారని ప్రశ్నించారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై పోలీసులు లాఠీచార్జీ చేయాల్సిన అవసరమేమిటని నిలదీశారు. మహిళలు, విద్యార్థినుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారని ఆందోళనకారులు ఆరోపిస్తున్నారు.



ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం కొమ్మినేపల్లిలో గ్యాస్ సిలిండర్ పేలిన ప్రమాదంలో ధ్వంసమైన డాబా

## గ్యాస్ వాసనొస్తుందని లైట్‌వేస్తే..

- పేలిన గది.. ఐదుగురికి తీవ్రగాయాలు
- ఖమ్మం జిల్లా కొమ్మినేపల్లిలో ఘటన

**కామేపల్లి:** కుటుంబసభ్యులు నిద్రిస్తున్న గదిలో గ్యాస్ వాసన వస్తున్నదని విద్యుత్‌లైట్ వేయగా ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలోని కొమ్మినేపల్లిలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఈ దుర్ఘటనలో ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బోయినపల్లి ఉపేంద్రమ్మ.. తన చిన్న కుమార్తె వంగా నాగమణితోపాటు మనువళ్లు నగేశ్, వినయ్, శ్రీనాథ్‌తో కలిసి శనివారం రాత్రి ఒకేగదిలో నిద్రించారు. గదిలో గ్యాస్ వాసన వస్తుందని ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో నగేశ్ నిద్రలేచి విద్యుత్ లైట్ వేశాడు. అప్పటికే గ్యాస్‌లీకై గది నిండా వ్యాపించగా లైట్‌వేయడం వల్ల ఒక్కసారిగా భారీ శబ్దంతో మంటలు వ్యాపించాయి. పడక గది, వంట గది ఒక్కటే కావడంతో నిద్రిస్తున్న ఐదుగురికి తీవ్రకాలిన గాయాలయ్యాయి. పేలుడు ధాటికి డాబా ఇల్లు పూర్తిగా ధ్వసమైంది. స్థానికులు వెంటనే క్షతగాత్రులను ఖమ్మం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. నగేశ్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం హైదారాబాద్‌కు తీసుకెళ్లారు.

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అరెస్ట్, విడుదల

**ఏపీలో మహిళా ఎంపీడీవోపై దౌర్జన్యం చేశారని కేసు**



**నెల్లూరు:** ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, వైసీపీ నాయకుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అరెస్టయ్యారు. శ్రీధర్‌రెడ్డి అనుచరులతో కలిసి తన ఇంటికొచ్చి దౌర్జన్యం చేశారంటూ వెంకటాచలం ఎంపీడీవో సరళ చేసిన ఫిర్యాదు మేరకు ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ దవాఖానలో వైద్య పరీక్షల అనంతరం స్పెషల్ జుడిషియల్ కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం బెయిల్ మంజూరుచేసింది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని గొలగముడిలో ఏర్పాటు చేసి లేఅవుట్‌లో నల్లా కనెక్షన్ కోసం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అనుచరుడు బిడదవోలు శ్రీకాంత్‌రెడ్డి దరఖాస్తు చేసుకున్నారని, కానీ లేఅవుట్ సరిగాలేకపోవడంతో మిగతా పత్రాలు సమర్పించాలని సూచించినట్టు ఎంపీడీవో సరళ ఫిర్యాదులో పేర్కొన్నారు. 24 గంటల్లో కనెక్షన్ ఇవ్వకపోతే ఊరుకొనేది లేదని ఎమ్మెల్యే కోటంరెడ్డి ఫోన్‌లో బెదిరింపులకు పాల్పడినట్టు చెప్పారు. ఇతర పనుల్లో బిజీగా ఉండటంతో కనెక్షన్ పని పూర్తికాలేదని, దీంతో శుక్రవారం రాత్రి కోటంరెడ్డి తన అనుచరులతో ఇంటికొచ్చి దౌర్జన్యం చేశారని, ఇంటి నల్లా కనెక్షన్‌ను ధ్వంసం చేశారని ఫిర్యాదులో తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదుచేశారు. ఈ ఘటనపై ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సీరియస్ అయ్యారు. అధికారులతో అనుచితంగా ప్రవర్తిస్తే ఎవరినైనా ఉపేక్షించొద్దని డీజీపీ గౌతం సవాంగ్‌ను ఆదేశించారు. బెయిల్ వచ్చాక కోటంరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీకి తనకు వ్యక్తిగత విభేదాలు ఉన్నాయని, ఎస్పీ తనపై వ్యక్తిగత కక్ష తీర్చుకొనే ప్రయత్నం చేశారని ఆరోపించారు. నాలుగు రోజుల కిందట ఎస్పీపై కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశానని తెలిపారు. ఎంపీడీవోను బెదిరించినట్టు విచారణలో తేలితే ఎంపీడీవోకు బహిరంగ క్షమాపణ చెప్తానని స్పష్టంచేశారు. ఎంపీడీవోను ఉసిగొల్పింది వైసీపీకి చెందిన ఇద్దరు నేతలేనని కోటంరెడ్డి ఆరోపించారు.

# బుర్కినా ఫాసో బంగారుగనిపై దాడి

**20 మంది దుర్మరణం, జిహదీ తిరుగుబాటుదారుల చర్యగా అనుమానం**



**వాగడూగు:** ప్రపంచంలో అత్యంత పేదరిక దేశమైన బుర్కినా ఫాసోలోని ఉత్తర ప్రాంతంలో ఉన్న బంగారుగని వద్ద గుర్తుతెలియని కొందరు వ్యక్తులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో దాదాపు 20 మంది దుర్మరణం పాలవగా, ఎక్కువ సంఖ్యలో కార్మికులు తీవ్రంగా గాయపడినట్టు తెలుస్తున్నది. పశ్చిమ ఆఫ్రికా దేశమైన బుర్కినా ఫాసోలోని సోమ్ ప్రావిన్స్‌లో ఉన్న బంగారుగనిపై ఆధిపత్యం కోసం ఇప్పటికే చాలా సార్లు దాడులు జరిగాయి. తాజాగా శుక్రవారం ఆయుధాలు ధరించి వచ్చిన కొందరు వ్యక్తులు.. డోల్‌మేన్ ప్రాంతంలోని గనిపైకి కాల్పులు జరిపారని, కాల్పుల్లో 20 మంది వరకు చనిపోయి ఉంటారని భద్రతా అధికారి ఒకరు ఆదివారం చెప్పారు. దాడికి పాల్పడింది తామే అని ఇంతవరకు ఎవరూ ప్రకటించనప్పటికీ.. జిహదీ తిరుగుబాటుదారుల చర్యగా అనుమానిస్తున్నారు. బుర్కినా ఫాసో 2015 నుంచి జిహదీ తిరుగుబాటును ఎదుర్కొంటుండగా.. ఈ కాలంలో దాదాపు 585 మంది మృత్యువాత పడ్డారు. దేశంలోని ఉత్తర భాగంలో వారం క్రితం జరిగిన దాడిలో ఓ జవాను సహా 17 మంది చనిపోయారు. అలాగే గత నెల 29న బాం ప్రావిన్స్‌లోని ఒక గ్రామంపై 20 మంది బృందం విరుచుకుపడి చేసిన దాడిలో తొమ్మిది మంది హత్యకు గురవగా, పలు ఆస్తులు అగ్నికి ఆహుతయ్యాయి.

నమస్తే తెలంగాణ

# చిత్రం


[ కరీంనగర్ ]

సోమవారం 7 అక్టోబర్ 2019

# రామ రౌద్ర రుషితం



ఎన్టీఆర్



రామ్‌చరణ్

**రా**జమౌళి దర్శకత్వంలో రామ్‌చరణ్, ఎన్టీఆర్ కథానాయకులుగా నటిస్తున్న తాజా చిత్రం 'ఆర్.ఆర్.ఆర్'. ఇందులో తొలితరం స్వాతంత్ర్య సమరయోధులు కొమరం భీం, అల్లూరి సీతారామరాజు పాత్రల్లో ఎన్టీఆర్, రామ్‌చరణ్ నటిస్తున్నారు. ఆ పోరాట యోధుల చారిత్రక ఇతివృత్తానికి కాల్పనిక అంశాల్ని జోడించి రాజమౌళి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. దానయ్య నిర్మాత. ఇటీవలే బల్గేరియాలో ఓ షెడ్యూల్ పూర్తయింది. తర్వాతి షెడ్యూల్ హైదరాబాద్‌లో జరగనున్నట్లు తెలిసింది. ఈ సినిమాకు ఏ టైటిల్‌ను ఖరారు చేయబోతున్నారనే విషయం అందరిలో ఉత్సుకతను రేకెత్తిస్తున్నది. 'ఆర్.ఆర్.ఆర్' సంక్షిప్త నామాన్ని విస్తరిస్తూ అనేక టైటిల్స్ ప్రచారంలోకి వస్తున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ చిత్రానికి 'రామ రౌద్ర రుషితం' అనే టైటిల్‌ను ఖరారు చేశారని సమాచారం. టైటిల్‌ను సూచించవొచ్చని కొన్ని నెలల క్రితం చిత్ర బృందం అభిమానుల్ని కోరిన విషయం తెలిసిందే. వందలాది టైటిల్స్‌ను పరిశీలించిన అనంతరం చివరకు 'రామ రౌద్ర రుషితం' వైపు మొగ్గుచూపినట్లు తెలిసింది.



నయనతార

# అందుకే మీడియాకు దూరం!

**సి**నిమా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడం తమ విధిగా భావిస్తారు మెజారిటీ తారలు. అతికొద్ది మంది మాత్రమే వాటికి దూరంగా ఉంటారు. దక్షిణాది అగ్రనాయిక నయనతార సినిమా ప్రమోషన్లకు హాజరుకాదు. పదేళ్ల నుంచి ఈ అమ్మడు సినిమాలకు సంబంధించిన ఏ ప్రచార కార్యక్రమంలోనూ పాల్గొనలేదు. తాజాగా నయనతార ఓ మాస పత్రిక ముఖచిత్రంపై దర్శనమివ్వడమే కాకుండా ఇంటర్వ్యూ ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరచింది. పదేళ్ల తర్వాత తాను మీడియాతో ముచ్చటించానని పేర్కొంది నయనతార. ఆమె మాట్లాడుతూ 'నేను వ్యక్తిగతంగా గోప్యత పాటిస్తాను. నేనేం ఆలోచిస్తున్నానో ప్రపంచానికి తెలియాల్సిన అవసరం లేదనుకుంటాను. జన సమూహాల్లోకి వెళ్లడం నాకు ఇబ్బందిగా ఉంటుంది. గతంలో నా వ్యక్తిగత జీవితం గురించి అనేక పుకార్లను ప్రచారం చేశారు. అలాంటి ఒత్తిళ్లను నేను తట్టుకోలేను. అందుకే మీడియాకు దూరంగా ఉంటున్నా. నటించడం నా వృత్తి. నా సినిమాలే నేనేమిటో తెలిచెబుతాయి' అని తెలిపింది. ఇటీవల విడుదలైన 'సైరా' చిత్రంలో చిరంజీవి సతీమణి పాత్రలో నయనతార కనిపించిన విషయం తెలిసిందే.

# విలన్‌గా నటించాలనుంది



తేజస్

**'మ**హిళా ప్రధాన ఇతివృత్తంతో రూపొందిన ఈ సినిమాను చేయాలా? వొద్దా? అని తొలుత సంశయించాను. కానీ కథతో పాటు నా పాత్రకున్న ప్రాముఖ్యత నచ్చి అంగీకరించాను. నటుడిగా ఈ సినిమా నన్ను మరో మెట్టు ఎక్కిస్తుందనే నమ్మకం ఉంది' అని అన్నారు తేజస్ కంచెర్ల. ఆయన హీరోగా నటిస్తున్న చిత్రం 'ఆర్‌డీఎక్స్ లవ్'. హ్యాపీ మూవీస్ పతాకంపై సి.కల్యాణ్ నిర్మించారు. శంకర్‌భాను దర్శకుడు. పాయల్ రాజ్‌పుత్ కథానాయిక. ఈ నెల 11న విడుదలకానుంది. ఆదివారం హైదరాబాద్‌లో తేజస్ కంచెర్ల మాట్లాడుతూ 'సిద్ధు అనే లవర్‌బాయ్‌గా సినిమాలో కనిపిస్తాను. నా నిజజీవితానికి పూర్తి భిన్నంగా పాత్ర ఉంటుంది. హీరోలా కాకుండా కథను నడిపించే కీలకమైన పాత్రనాది. బాధ్యతలు లేకుండా సరదాగా సాగిపోతున్న అతడి జీవితంలోకి ఓ అమ్మాయి ఎలా ప్రవేశించింది? ఆమె లక్ష్యసాధనలో ఆ యువకుడు ఎలాంటి తోడ్పాటునందించాడన్నది ఆకట్టుకుంటుంది. పూర్తిస్థాయి కుటుంబ కథా చిత్రమిది. పాయల్‌తో నా కెమిస్ట్రీ బాగుంటుంది. అశ్లీలత లేకుండా దర్శకుడు పాటల్ని, ప్రేమ సన్నివేశాల్ని అందంగా తెరకెక్కించారు. నేను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి తొమ్మిదేళ్లు అవుతోంది. తొలుత 'నీకు నాకు డాష్‌డాష్' చిత్రానికి తేజ వద్ద సహాయదర్శకుడిగా పనిచేశాను. 'హుషారు' హీరోగా మంచి విజయాన్ని అందించింది. సినిమాలు తప్ప నాకు మరో వ్యాపకం లేదు. సంపాదించినదంతా సినిమాల్లో పెట్టాలని నిర్ణయించుకున్నాను. నిర్మాతగా మారే ఆలోచన ఉంది. అవకాశం వస్తే విలన్‌గా నటించాలనుంది. వెంకీ కుడుముల దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నాను' అని చెప్పారు.

# సవాళ్లకు సిద్ధంగా ఉన్నా!



కేథరిన్

**'ఇ**ద్దరమ్మాయిలతో' 'సరైనోడు' 'గౌతమ్‌నందా' చిత్రాలతో తెలుగులో మంచి గుర్తింపును సంపాదించుకుంది కేథరిన్. ఆమె కథానాయికగా నటిస్తున్న తమిళ చిత్రం 'అరువమ్' తెలుగులో 'వదలడు' పేరుతో విడుదలవుతున్నది. ఈ సందర్భంగా కేథరిన్ మాట్లాడుతూ 'ఈ సినిమాలో నేను జ్యోతి అనే పాత్రలో కనిపిస్తాను. పుట్టుక నుంచే ఎలాంటి వాసనను గుర్తించలేని ఇంద్రియలోపంతో బాధపడుతుంటాను. ఈ పాయింట్ నచ్చే సినిమా అంగీకరించాను. వాసనను పసిగట్టలేకపోవడం వల్ల జ్యోతి ఎన్నో సమస్యల్ని ఎదుర్కొంటుంది. ఆ కారణంతోనే వివాహానికి విముఖత చూపుతుంది. అయితే జ్యోతికి సాంఘిక స్పృహ ఎక్కువ. వృద్ధాశ్రమాలకు, అనాథాశ్రమాలకు వెళుతూ సేవ చేస్తుంటుంది. ఆహారం కల్తీ వల్ల ఏర్పడే దుష్ప్రభావాలను చర్చించే కథాంశంతో ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో హీరో సిద్ధార్థ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా కనిపిస్తాడు. యాక్షన్, థ్రిల్లింగ్ అంశాలతో ఆద్యంతం ఉత్కంఠభరితంగా కథ సాగుతుంది. ఆహారం విషయంలో సరైన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నది. జనాలు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారు. ఇలాంటి అంశాల్ని చర్చిస్తూ ప్రజల్లో అవగాహన కలిగించే సినిమా ఇది.

**సొంతంగా డబ్బింగ్ చెబుతా..**

• అందరూ అనుకుంటున్నట్లుగా ఇందులో హారర్ ఎలిమెంట్స్ ఎక్కువగా ఉండవు. కొంతభాగం సూపర్‌నేచురల్ అంశాలతో నడుస్తుంది. అదేమిటన్నదే సస్పెన్స్. నా పాత్ర చిత్రణ గత చిత్రాలకు పూర్తి భిన్నంగా సాగుతుంది. నేను తెలుగులో ఎక్కువగా గ్లామర్ రోల్స్ చేశాను. తమిళంలో అభినయానికి ప్రాధాన్యం ఉన్న పాత్రల్లో కనిపించాను. తెలుగులో సవాలుతో కూడిన పాత్రలు చేయాలని ఉంది. ప్రస్తుతం తెలుగులో 'వరల్డ్ ఫేమస్ లవర్' చిత్రంలో నటిస్తున్నాను. ఇందులో నా పాత్ర కొత్తపంథాలో ఉంటుంది. తెలుగు భాషపై మంచి పట్టు సాధించాను. దర్శకులు అంగీకరిస్తే సొంతంగా డబ్బింగ్ చెప్పడానికి సిద్ధమే. కథ నచ్చితే ఏ భాషా చిత్రంలో నటించడానికైనా అభ్యంతరం లేదు.

## ఆహార మాఫియాపై పోరాటం

**'ఆ**హారకల్తీ మాఫియాపై పోరాడే ఓ ధైర్యవంతుడైన యువకుడి కథ ఇది. ఈ క్రమంలో అతడికి ఎదురైన పరిణామాలు ఉత్కంఠను పంచుతాయి' అని అన్నారు టి. అంజయ్య. ఆయన సమర్పకుడిగా వ్యవహరిస్తున్న చిత్రం 'వదలడు'. సిద్ధార్థ్, కేథరిన్ జంటగా నటించారు. సాయిశేఖర్ దర్శకుడు. టి.నరేష్‌కుమార్, టి. శ్రీధర్ నిర్మాతలు. ఈ నెల 11న విడుదలకానుంది. ఈ చిత్ర ప్రీరిలీజ్ వేడుక శనివారం హైదరాబాద్‌లో జరిగింది. అంజయ్య మాట్లాడుతూ 'వాసన గ్రహించలేని రుగ్మతతో బాధపడే యువతిగా కేథరిన్ పాత్ర కొత్త పంథాలో సాగుతుంది. కథాబలమున్న మంచి చిత్రాల్ని ప్రేక్షకులకు అందించాలనే సదుద్దేశ్యంతో పారిజాత సంస్థను స్థాపించాం. వచ్చే ఏడాది మా సంస్థ ద్వారా ఆరు స్ట్రెయిట్ సినిమాల్ని విడుదలచేయబోతున్నాం' అన్నారు. 'వాణిజ్య విలువలతో రూపొందుతున్న సందేశాత్మక చిత్రమిది. 450 థియేటర్లలో సినిమాను విడుదలచేయనున్నాం. కొత్తదనాన్ని కోరుకునే ప్రతి ఒక్కరిని ఈ సినిమా ఆకట్టుకుంటుందనే నమ్మకముంది' అని నిర్మాతలు పేర్కొన్నారు. హారర్ కథతో రూపొందుతున్న వైవిధ్యమైన చిత్రమిదని నట్టికుమార్ పేర్కొన్నారు.



శ్రీధర్, నట్టికుమార్, నరేష్

# హాకీ ఆట నేపథ్యంలో



సందీప్‌కిషన్

**'ని**ను వీడని నీడను నేనే' చిత్రంతో తిరిగి విజయాల బాట పట్టారు సందీప్‌కిషన్. ఈ సక్సెస్ అనంతరం కథల ఎంపికలో వైవిధ్యతకు ప్రాముఖ్యతనిస్తున్న ఆయన తాజాగా హాకీ క్రీడాకారుడిగా అవతారమెత్తనున్నారు. సందీప్‌కిషన్ కథానాయకుడిగా నటించనున్న తాజా చిత్రం 'ఏ1 ఎక్స్‌ప్రెస్'. డెన్నిస్ జీవన్ కనుకొలను దర్శకుడు. టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్, సందీప్‌కిషన్, దయాపన్నెం ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఆదివారం ఈ చిత్ర ప్రీలుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదలచేసింది. ఇందులో హాకీ స్టిక్ పట్టుకొని స్టేడియం ముందు ధీమాగా నిల్చొని కనిపిస్తున్నారు సందీప్‌కిషన్. 'హాకీ నేపథ్యంలో రానున్న తొలి తెలుగు చిత్రమిది. న్యూఏజ్ స్పోర్ట్స్ ఎంటర్‌టైనర్‌గా తెలుగు ప్రేక్షకులకు నవ్యమైన అనుభూతిని పంచుతుంది. హాకీ ప్లేయర్‌గా సందీప్‌కిషన్ పాత్ర నవ్యపంథాలో ఉంటుంది. నవంబర్ మొదటివారంలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం. 2020లో ఈ చిత్రాన్ని విడుదలచేస్తాం' అని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రానికి సంగీతం: హిప్ హాప్ తమిళ, సహనిర్మాత: వివేక్ కూచిభొట్ల.



పీఎల్ఎన్ రెడ్డి, రమ్య, శ్రీహరి, నవీన్‌విజయ్‌కృష్ణ, బాలాజీ

# అసలైన పండగ సినిమా!

**'మం**చి సినిమాల్ని సినీ పెద్దలు ప్రోత్సహించాలి. సరైన సంఖ్యలో థియేటర్లు కేటాయించాలి' అని అన్నారు నిర్మాత శ్రీహరి మంగళంపల్లి. రమ్యగోగుల, పి.ఎల్.ఎన్. రెడ్డిలతో కలిసి ఆయన నిర్మించిన చిత్రం 'ఊరంతా అనుకుంటున్నారు'. నవీన్‌విజయ్ కృష్ణ, అవసరాల శ్రీనివాస్, సోఫియాసింగ్, మేఘాచౌదరి ప్రధాన పాత్రల్లో నటించారు. బాలాజీ సానల దర్శకుడు. ఇటీవలే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఆదివారం హైదరాబాద్‌లో చిత్రబృందం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించింది. నిర్మాతలు మాట్లాడుతూ 'పండగ సమయంలో పెద్ద సినిమాల పోటీ మధ్య విడుదల చేయొద్దని చాలా మంది భయపెట్టారు. అంతిమంగా సినిమాకు పాజిటివ్‌టాక్ రావడం ఆనందంగా ఉంది. అసలైన పండుగ సినిమా ఇదని, కుటుంబమంతా కలిసి చూసేలా ఉందంటున్నారు. విలువలతో కూడిన మరిన్ని మంచి చిత్రాల్ని నిర్మించడానికి ఈ విజయం స్ఫూర్తినిచ్చింది. థియేటర్ల కొరత వల్ల మల్టీప్లెక్స్‌లలో ఎక్కువగా విడుదలచేయలేకపోయాం. త్వరలో థియేటర్ల సంఖ్య పెరగనుంది' అని తెలిపారు. నవీన్‌విజయ్‌కృష్ణ మాట్లాడుతూ 'నిజాయితీతో కూడిన మంచి ప్రయత్నమిది. కథ బాగుంటే లాజిక్‌లతో సంబంధం ఉండదని నిరూపించింది.ద్వితీయార్థంతో పాటు పతాక ఘట్టాలు అలరిస్తున్నాయని చెబుతున్నారు' అని పేర్కొన్నారు. పల్లెటూరి సంస్కృతి సంప్రదాయాల్ని అర్థవంతంగా చూపించిన చిత్రమిదని అందరూ అంటున్నారని దర్శకుడు పేర్కొన్నారు.


# ఉద్వేగభరిత ప్రయాణం



రాకేష్, గార్గేయి

**స్వీ**య నిర్మాణంలో రాకేశ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'ఎవ్వరికీ చెప్పొద్దు'. బసవశంకర్ దర్శకుడు. గార్గేయి ఎల్లాప్రగడ కథానాయిక. ఈ నెల 8న ప్రముఖ నిర్మాత దిల్‌రాజు విడుదల చేస్తున్నారు. శుక్రవారం ప్రీరిలీజ్ వేడుక జరిగింది. ఈ సందర్భంగా దిల్‌రాజు మాట్లాడుతూ 'సినిమా చూశాను. చాలా బాగుంది. వినూత్నమైన కాన్సెప్ట్‌తో రూపొందించారు. మంచి రిలీజ్ డేట్‌కోసం తొమ్మిది నెలలు నిరీక్షించారు. సినిమాలో వినోదం, భావోద్వేగాలు చక్కగా పండాయి' అన్నారు. 'ఈ సినిమా ఓ ఉద్వేగభరిత ప్రయాణం. విడుదలకు సహకరిస్తున్న దిల్‌రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు. ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా అందరిని ఆకట్టుకుంటుంది' అని రాకేష్ తెలిపారు. 'వినూత్నమైన కాన్సెప్ట్‌తో సినిమాను తెరకెక్కించాం. ప్రేమికులకు మనోభావాలకు దర్పణంలా ఉంటుంది. ప్రతి ఒక్కరికి నచ్చుతుందనే విశ్వాసం ఉంది' అని దర్శకుడు తెలిపారు. ఈ సినిమాలో హారతి అనే అమ్మాయిగా అభినయానికి ఆస్కారం ఉన్న పాత్ర లభించడం అదృష్టంగా భావిస్తున్నానని కథానాయిక గార్గేయి చెప్పింది. ఈ కార్యక్రమంలో వి.వి.వినాయక్, తరుణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్మ బ్యూటిఫుల్



సూరి, నైనా

**టై**గర్ కంపెనీ ప్రొడక్షన్స్ పతాకంపై రామ్‌గోపాల్‌వర్మ రూపొందిస్తున్న చిత్రం 'బ్యూటిఫుల్'. 'ట్రిబ్యూట్ టు రంగీలా' ఉపశీర్షిక. సూరి, నైనా జంటగా నటిస్తున్నారు. అగస్త్యమంజు దర్శకుడు. టి. అంజయ్య సమర్పణలో టి.నరేష్‌కుమార్, టి. శ్రీధర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాతలు మాట్లాడుతూ 'వైవిధ్యభరిత కథ, కథనాలతో రూపొందుతున్న చిత్రమిది. 'రంగీలా' చిత్రానికి నివాళిగా ఉంటుంది. రొమాన్స్, ప్రేమ, భావోద్వేగాల సమాహారంగా అలరిస్తుంది. ఈ నెల 9న ట్రైలర్ విడుదల చేయనున్నాం' అని తెలిపారు. ఈ చిత్రానికి పాటలు: సిరాశ్రీ, సంగీతం: రవిశంకర్, రచన ఫొటోగ్రఫీ, దర్శకత్వం: అగస్త్యమంజు.

